




ESTD: 1999

www.voodayam.com

# వుదయం

వరంగల్ 03-08-2026 సోమవారం సంపుటి : 11 | సంచిక : 239 SINCE 25 YEARS CIRCULATED TELUGU DAILY రూ. 3.00 | పేజీలు : 12 VOODAYAM Telugu DAily

Simultaneously Published from Warangal , Hyderabad, Adilabad, Karimnagar, Khammam & Guntur Follow us on











## సికింద్రాబాద్‌లో కంటికి రెప్పలా బోనాల పండుగ

**సికింద్రాబాద్, ఆగస్టు 2 (వుదయం) :**

సికింద్రాబాద్‌లోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఉజ్జయిని మహాకాళి బోనాల జాతర ఆదివారం ఆధ్యాత్మిక కోలాహలం నడుమ అత్యంత వైభవంగా ప్రారంభమైంది. తెల్లవారు జామునే ఆలయ అర్చకులు అమ్మవారికి నిర్వహించిన 'మహా మంగళ హారతి'తో ఉత్సవ శోభ మొదలైంది. ఈ వేడుకల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణానికి విచ్చేసిన సీఎంకు ఆలయ అధికారులు, నిర్వాహకులు మేళతాళాలు, పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు.

రాష్ట్ర ప్రభుత్వం తరఫున బంగారు బోనం: రాష్ట్ర ప్రభుత్వం తరఫున మంత్రి పొన్నం ప్రభాకర్ అమ్మవారికి పట్టు వస్త్రాలు, బంగారు బోనాన్ని భక్తిశ్రద్ధలతో సమర్పించారు. అలాగే మంత్రులు సీతక్క, కొండా సురేఖలతో పాటు పలువురు ప్రముఖులు అమ్మవారిని దర్శించుకుని, బోనం సమర్పించి తమ మొక్కుబడులు చెల్లించుకున్నారు.

**సందడిగా ఆలయ ప్రాంగణం:**

బోనాలు ఎత్తుకున్న మహిళలు, పూనకాలతో ఊగిపోయిన శివసత్తులు, శివసత్తుల భక్తి నృత్యాలతో ఆలయ ప్రాంగణమంతా ఆధ్యాత్మిక వాతావరణం సంతరించుకుంది. నలుమూలల నుంచి వేలాదిగా తరలివచ్చిన భక్తులతో సికింద్రాబాద్ పరిసరాలు కోలాహలంగా మారాయి.

### 'కొత్త జీవితాన్నిచ్చారు'

## ప్రధానికి తల్లి కృతజ్ఞతలు

**న్యూఢిల్లీ, ఆగస్టు 2 (ఎఎంఎస్) :**

పేపర్ లీకేజీకి వ్యతిరేకంగా జరిగిన విద్యార్థుల నిరసన కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేసిన ఒక మైనర్ బాలిక ఘటనపై ఆమె కుటుంబం స్పందించింది. నిరసనల సమయంలో కొందరి ప్రభావానికి లోనై ప్రధానిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన సదరు బాలిక, అనంతరం తన పొరపాటును గ్రహించి బహిరంగంగా క్షమాపణలు చెప్పిన విషయం విధితమే. ఈ క్రమంలో బాలికను క్షమించినందుకుగానూ ఆమె తల్లి ప్రధాని మోదీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. 'నా కుమార్తెకు పునర్జన్మ లభించింది': ప్రధాని మోదీ చూపిన ఉదారత తన కుమార్తెకు కొత్త జీవితాన్ని ప్రసాదించిందని బాలిక తల్లి ఆనందం వ్యక్తం చేశారు. "అనుచిత పదాలు ఉపయోగించినప్పటికీ పెద్ద మనసు చేసుకుని క్షమించడం ప్రధాని గొప్పతనానికి నిదర్శనం. ఈరోజే నా కుమార్తె పుట్టినరోజు.. ఈ శుభదినాన ప్రధాని మోదీ ఆమెకు అత్యంత విలువైన 'కొత్త జీవితాన్ని' కానుకగా ఇచ్చారు. ఇది నా కూతురికి పునర్జన్మ లాంటిదే" అని ఆమె భావోద్వేగానికి గురయ్యారు. మైనర్లకు సోషల్ మీడియా నిషేధించాలి: చిన్నపిల్లలు సోషల్ మీడియాను ఉపయోగించకుండా, రాజకీయ నిరసనల్లో పాల్గొనకుండా కేంద్ర ప్రభుత్వం తక్షణమే నిషేధం విధించాలని బాలిక తల్లి విజ్ఞప్తి చేశారు. తప్పు తెలుసుకొని క్షమాపణలు కోరినప్పటికీ, సోషల్ మీడియాలో తన కుమార్తెకు బెదిరింపులు వస్తున్నాయని, ఈ విషయంలో అధికారులు జోక్యం చేసుకుని రక్షణ కల్పించాలని కోరారు. ఎఫ్ఐఆర్‌లో వయసు తప్పుగా నమోదు - కేసు కొట్టివేయాలని విన్నపం: తన కుమార్తె వయసు ప్రస్తుతం 15 సంవత్సరాలు మాత్రమేనని, అయితే పోలీసులు నమోదు చేసిన ఎఫ్ఐఆర్ (FIR) లో



వయసు 25 ఏళ్లుగా పొరపాటుగా పేర్కొన్నారని తల్లి వెల్లడించారు. బాలిక భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఈ కేసును కొట్టివేయాల్సిందిగా ప్రధానిని అభ్యర్థించారు. కాగా, నిరసనకారుల మాటలకు లోబడే తాను ప్రధానిపై అసభ్యకరంగా మాట్లాడానని, తనను పూర్తిగా క్షమించాలని ఆ బాలిక మరోసారి ప్రధాని మోదీకి విజ్ఞప్తి చేసింది.



## యువత శక్తితో పెట్టుకుంటే మెడలు వంచడం ఖాయం

**హైదరాబాద్, ఆగస్టు 2 (వుదయం) :**

ఇంజనీరింగ్ విద్యార్థులు, ఇంజనీర్లను ఉద్దేశించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వివాదాస్పద వ్యాఖ్యలపై కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ వెంటనే స్పందించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ఇంజనీర్లను "క్రిమినల్ వేస్ట్" అని సంబోధించడాన్ని తీవ్రంగా తప్పుబడుతూ, ఆదివారం రాహుల్ గాంధీకి ఆయన ఒక బహిరంగ లేఖ రాశారు. 'క్రిమినల్ వేస్ట్' అనడం తీవ్ర అవమానం: దేశ ప్రగతికి వెన్నెముకగా నిలుస్తూ, ప్రపంచ ప్రసిద్ధ దిగ్గజ కంపెనీలను నడిపిస్తున్న ఇంజనీర్లను సీఎం రేవంత్ రెడ్డి అవమానించారని కేటీఆర్ మండిపడ్డారు. అంతరిక్షంలోకి రాకెట్లను పంపుతూ, లక్షలాది మందికి ఉపాధి కల్పిస్తున్న ఇంజనీరింగ్ సమాజాన్ని 'క్రిమినల్ వేస్ట్' అనడం వారి శ్రమను, మేధస్సును దిగజార్చడమేనని ధ్వజమెత్తారు. ఈ వ్యాఖ్యలపై రాహుల్ గాంధీ మౌనంగా ఉండటం అంటే రేవంత్ రెడ్డి మాటలను సమర్థించడమేనని, వెంటనే ఆయన మౌనం వీడి క్షమాపణ చెప్పాలని స్పష్టం చేశారు. యువత తిరగబడితే కాంగ్రెస్ మెడలు వంచడం ఖాయం: 'నేటి యువతే రేపటి భారత నిర్మాతలు' అనే విషయాన్ని రాహుల్ గాంధీ గుర్తుంచుకోవాలని కేటీఆర్ హితవు పలికారు. యువశక్తితో పెట్టుకుంటే ఎలాంటి పరిణామాలు ఉంటాయో చరిత్ర నిరూపించిందని గుర్తుచేశారు. ఎమర్జెన్సీ కాలంలో ఇందిరా గాంధీకి, తెలంగాణ ఉద్యమ సమయంలో యూపీఏ ప్రభుత్వానికి యువత తమ ప్రతాపం చూపించారని పేర్కొన్నారు. తెలంగాణ యువత ఓట్లను అడిగి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్‌కు వారి నైతిక, రాజకీయ బాధ్యతను గుర్తుచేయడానికే ఈ లేఖ రాస్తున్నట్లు చెప్పారు. ఇంజనీర్లను, యువతను అవమానించిన సీఎం రేవంత్ రెడ్డితో పాటు ఆయనకు మద్దతుగా నిలుస్తున్న రాహుల్ గాంధీ కూడా ఈ అంశంపై బాధ్యత వహించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

## 4.5 లక్షల ఎకరాలు బూడిద.. 2.3 లక్షల మంది సురక్షిత ప్రాంతాలకు

**వాషింగ్టన్:**

వాతావరణ మార్పుల తీవ్రత కారణంగా అమెరికా, కెనడాలలో కార్చిచ్చులు తీవ్ర రూపం దాల్చి బీభత్సం సృష్టిస్తున్నాయి. ముఖ్యంగా అమెరికాలోని వాషింగ్టన్ రాష్ట్ర పరిధిలోని అటవీ ప్రాంతాల్లో ఎగిసిపడుతున్న దావానలం తీవ్ర విధ్వంసం రేపుతోంది. ఇప్పటివరకు దాదాపు 4,50,000 ఎకరాల అటవీ భూమి మంటలకు ఆహుతై బూడిదగా మారింది. అడవుల్లో ప్రారంభమైన అగ్నికీలలు సమీప నగరాలకు వేగంగా విస్తరిస్తుండడంతో, వాటిని అదుపు చేయడానికి సుమారు 4,000 మంది అగ్నిమాపక సిబ్బంది రాత్రింబవళ్లు శ్రమిస్తున్నారు.








### జంటనగరాల బోనాలకు

## నిధులు కేటాయించాలి




**సికింద్రాబాద్, ఆగస్టు 2 (వుదయం) :**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన సికింద్రాబాద్ ఉజ్జయిని మహాకాళి అమ్మవారిని కేంద్ర మంత్రి బండి సంజయ్ దర్శించుకున్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు సమర్పించిన అనంతరం, బోనాల ఉత్సవాల నిర్వహణపై ప్రభుత్వం చేపట్టిన ఏర్పాట్ల పట్ల ఆయన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. 'రూ.20 కోట్లు కేటాయిస్తే ఏమూలకి?': బోనాల పండుగ నిర్వహణ తీరుపై మండిపడ్డ బండి సంజయ్.. "హిందూ పండుగలు, ఉత్సవాల నిర్వహణ కోసం ప్రతిసారీ నిధుల కోసం బిచ్చమెత్తుకోవాలా?" అని ప్రభుత్వాన్ని ఘాటుగా ప్రశ్నించారు. హైదరాబాద్, సికింద్రాబాద్ జంటనగరాల వ్యాప్తంగా దాదాపు 3 వేలకు పైగా ఆలయాల్లో బోనాలు అత్యంత వైభవంగా జరుగుతాయని, అలాంటి పెద్ద ఉత్సవానికి కేవలం రూ.20 కోట్లు కేటాయించడం ఏమాత్రం సరిపోదని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండూ ఒకటే: గతంలో పరిపాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వం కూడా బోనాల పండుగకు నిధులు కేటాయించడంలో తీవ్ర నిర్లక్ష్యం వహించిందని, ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే బాటలో పయనిస్తోందని విమర్శించారు. ఇకనైనా ప్రభుత్వం తన ధోరణిని మార్చుకొని, రాష్ట్రంలోని జనాభా ప్రాతిపదికన పండుగలకు, సంస్కృతీ సాంప్రదాయ ఉత్సవాలకు తగిన రీతిలో బడ్జెట్ నిధులు కేటాయించాలని బండి సంజయ్ డిమాండ్ చేశారు.

## క్షేత్రస్థాయికి ఉద్యమం

**ఛత్రపతి సంభాజీనగర్, ఆగస్టు 2 (వుదయం) :**

కాక్రోచ్ జనతా పార్టీ తమ భవిష్యత్ ఉద్యమ, రాజకీయ కార్యాచరణను మరింత వేగవంతం చేసే దిశగా అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా పార్టీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే నివాసంలో (మహారాష్ట్రలోని ఛత్రపతి సంభాజీనగర్) ఈ నెల 5వ తేదీన ముఖ్య నాయకులతో కోర్ కమిటీ సమావేశం నిర్వహించనున్నారు. అజెండా మరియు క్షేత్రస్థాయి వ్యూహాలు: ఈ భేటీకి హాజరయ్యే ముందే వాలంటీర్లు, విద్యార్థుల అభిప్రాయాలను సమగ్రంగా సేకరించి తీసుకురావాలని కమిటీ సభ్యులు నిర్ణయించుకున్నారు. ఉద్యమాన్ని కేవలం పట్టణాలకే పరిమితం చేయకుండా క్షేత్రస్థాయికి ఎలా తీసుకెళ్లాలి? వివిధ నిరసనల్లో పాల్గొన్న విద్యార్థులపై నమోదైన కేసులను ఉపసంహరించుకునేలా కేంద్ర ప్రభుత్వంపై ఎలాంటి ఒత్తిడి తీసుకురావాలి?



# పసిపిల్లల 'సెగ' చూసి మనసు కరిగింది!

- అంగన్వాడీ కేంద్రాల్లో ఉక్కపోతపై సర్పంచ్ నరసింహులు శరవేగ స్పందన
- సొంత నిధులతో ఫ్యాన్ల వితరణ.. బాధ్యతను చాటుకున్న ఆలూరు పంచాయతీ
- మాట్లాడే నాయకులు కాదు.. పనిచేసే నేత కావాలి'
- ఉపాధ్యాయులు, గ్రామస్థుల జేజేలు!

**గట్టు ఆగస్టు 02 (వుదయం బ్యూరో)**

మాటల మూటలు విప్పడం వేరు.. ప్రజా సమస్యను కళ్లారా చూసి క్షణాల్లో పరిష్కరించడం వేరు! జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండలం ఆలూరు గ్రామంలో సర్పంచ్ ఉలిగేపల్లి నరసింహులు సరిగ్గా ఇదే నిరూపించారు. ప్రభుత్వ వ్యవస్థల జాప్యం, మౌలిక వసతుల లేమితో అంగన్వాడీ కేంద్రాల్లో పసిపిల్లలు ఎండ తీవ్రతకు, ఉక్కపోతకు నరకయాతన అనుభవిస్తున్న వైనంపై ఆయన శరవేగంగా స్పందించారు. శనివారం గ్రామంలోని నాలుగు అంగన్వాడీ కేంద్రాలకు సొంత నిధులతో కొనుగోలు చేసిన ఫ్యాన్లను అందజేసి, తన పాలనా దక్షతను, ప్రజా సంక్షేమ కట్టుబాటును చాటుకున్నారు.

**అధికార యంత్రాంగానికి కనువిప్పు!**

నాల్గు గడపల మధ్య అక్షరాలు దిద్దుకునే పసిపాపలు ఉక్కపోతతో అల్లాడిపోతుంటే చూస్తూ ఊరుకోలేకపోయానని సర్పంచ్ పేర్కొన్నారు. చిన్నారులు ఇబ్బంది పడే వాతావరణంలో విద్య అబ్బదని, వారికి కనీస వసతులు కల్పించడం ప్రజాప్రతినిధిగా తన నైతిక బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ నరసింహులు ఘాటుగా స్పందిస్తూ... గ్రామ పంచాయతీకి చిన్నారుల ఆరోగ్యము, విద్యాభివృద్ధే తొలి ప్రాధాన్యం! మాటలు చెప్పడం కాదు, చేతల్లో చూపిస్తాం. బాలల సంక్షేమం విషయంలో రాజీపడే ప్రసక్తే లేదు.— ఉలిగేపల్లి నరసింహులు, ఆలూరు సర్పంచ్ ప్రజాప్రతినిధి అంటే ఇదీ.. ప్రశంసల వర్షం! సమస్య చిన్నదా, పెద్దదా అని చూడకుండా చిన్నారుల అవసరాన్ని గుర్తించి తక్షణమే పరిష్కరించిన సర్పంచ్ నరసింహులు తీరుపై సర్వత్రా ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. "పసిపిల్లల కష్టాన్ని తన కష్టంగా భావించిన ఇటువంటి నాయకుడే గ్రామానికి శ్రీరామరక్ష" అని అంగన్వాడీ టీచర్లు, గ్రామస్థులు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు.కార్యక్ర మంలో పంచాయతీ పాలకవర్గం, అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు, గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నేరగాళ్ల గుండెల్లో రైళ్లు.. అర్ధరాత్రి ఎస్పీ 'మిడ్‌నైట్ ఆపరేషన్'!

- నడిరేయి రోడ్డెక్కిన జిల్లా పోలీసు బాస్.. అర్ధరాత్రి గద్వాల జల్లెడ!
- జమ్మిచేడు, పిల్లిగుండ్ల చౌరస్తాల్లో 'స్పెషల్ రైడ్'.. నిబంధనలు దాటితే తాట తీస్తాం!

**గద్వాల, ఆగస్టు 0 2 (వుదయం బ్యూరో)**

తప్పు చేస్తే ఉపేక్షించేది లేదు.. నిబంధనలు అతిక్రమిస్తే కటకటాలు తొక్కించడమే! జిల్లాలో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తూ, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే ముఠాల పాలిట పోలీసు శాఖ యమపాశంలా మారబోతోంది. అక్రమ రవాణా, రౌడీయిజం, నేరాల మూలాలను కత్తిరించడమే లక్ష్యంగా గద్వాల పోలీసు యంత్రాంగం ఉక్కు పాదం మోపడం ప్రారంభించింది. ఇందులో భాగంగా జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు శనివారం అర్ధరాత్రి చేపట్టిన 'మిడ్‌నైట్ ఆపరేషన్' నేరగాళ్లు, అక్రమార్కుల గుండెల్లో దడ పుట్టించింది.గద్వాల పట్టణ సరిహద్దులైన జమ్మిచేడు, పిల్లిగుండ్ల చౌరస్తాల్లో ఎస్పీ స్వయంగా రంగంలోకి దిగి నడిరోడ్డుపై ప్రతి వాహనాన్నీ అంగుళం అంగుళం జల్లెడ పట్టారు.

నడిరేయి స్పెషల్ డ్రైవ్.. అనుమానితుల గుండెల్లో వణుకు! అనుమానాస్పద సంచారాలకు చెక్ పెడుతూ, నేరాల సంస్కృతిని తుదముట్టించేందుకు ఎస్పీ ఆధ్వర్యంలో ఆర్ఐ, ఆర్ఎస్ఐలతో కూడిన ప్రత్యేక బలగాలు విరుచుకుపడ్డాయి. అర్ధరాత్రి ప్రయాణిస్తున్న ప్రతీ వాహనాన్ని ఆపి డ్రైవింగ్ లైసెన్స్, ఆర్సీ ఇన్సూరెన్స్ పత్రాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. కనీసం నెంబర్ ప్లేట్ కూడా లేకుండా, అనుమానా స్పదంగా తిరుగుతున్న ఒక కారును పోలీసులు అక్కడికక్కడే సీజ్ చేసి గద్వాల టౌన్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు.



చట్టాన్ని బొటనవేలి కింద తొక్కితే తోలు తీస్తాం: ఎస్పీ టి. శ్రీనివాసరావు తీవ్ర హెచ్చరిక "జిల్లా ప్రజల రక్షణ విషయంలో ఎవరినీ వదిలిపెట్టే ప్రసక్తే లేదు. నేరస్తులు, అక్రమార్కులకు గద్వాల జిల్లాలో చోటు లేదు. రాత్రి గస్తీ, ఆకస్మిక దాడులు, 'స్పెషల్ ఐ' నిఘా నిరంతరం కొనసాగుతాయి. సరైన పత్రాలు లేకుండా, నెంబర్ ప్లేట్లు లేకుండా తిరిగితే వాహనాలు సీజ్ చేయడమే కాదు.. కఠినమైన క్రిమినల్ కేసులు పెడతాం. చట్టాన్ని అతిక్రమిస్తే పరిణామాలు చాలా తీవ్రంగా ఉంటాయి."— టి. శ్రీనివాసరావు, జిల్లా ఎస్పీ, గద్వాల హెచ్చరికలు చేశారు.

# పేకాట స్థావరంపై మెరుపు దాడి



- 22 మంది అదుపులోకి.. రూ.3.52 లక్షల నగదు స్వాధీనం

**నారాయణఖేడ్, ఆగస్టు 02 (వుదయం):**

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ పట్టణంలో నిర్వహిస్తున్న పేకాట స్థావరంపై పోలీసులు మెరుపు దాడి నిర్వహించారు. నారాయణఖేడ్ ఎస్ఐ ఆధ్వర్యంలో జరిగిన ఈ దాడిలో పేకాట ఆడుతున్న 22 మందిని అదుపులోకి తీసుకున్నారు. గత రాత్రి అందిన విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు పేకాట స్థావరంపై ఆకస్మికంగా దాడి చేశారు. ఈ సందర్భంగా నిందితుల వద్ద నుంచి రూ.3,52,000 నగదును స్వాధీనం చేసుకున్నారు. దాడుల లో కానిస్టేబుళ్లు హరి, రాహుల్, సంకీర్తన్‌రెడ్డి, శ్రీకాంత్, పరమానందం, ప్రవీణ్ పాల్గొని పేకాట రాయులు అదుపులోకి తీసుకున్న 22 మందిపై కేసు నమోదు చేసి, తదుపరి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.జూదం, పేకాట వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు ఎవరూ పాల్పడవద్దని పోలీసులు హెచ్చరించారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

# సంకటహర చతుర్దశి పురస్కరించుకొని గురు పీఠములో ప్రత్యేక పూజలు

- శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శివకుమార్ గౌడ్

**వుదయం న్యూస్ శివ్వంపేట ఆగస్ట్ 2**

మెదక్ జిల్లా శివ్వంపేట మండల పరిధిలోని గూడూరు గ్రామ వాస్తవ్యులు ప్రముఖ సంఘ సేవకులు శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఫౌండర్ పెద్దగోని జిన్నారం శివకుమార్ గౌడ్ ఆధ్వర్యంలో . శాస్త్రుల నటరాజ్ శర్మ చే నేడు శ్రీ గురు పీఠంలో కొలువుదీరిన శ్రీ గణేశుడికి నేడు చవితి సంకటహర చతుర్దశి పురస్కరించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శివకుమార్ గౌడ్ సంకటహర చతుర్దశి రోజున వినాయకుడికి చేయవలసిన పూజా విధానం గురించి చక్కగా ఇలా వివరిస్తూ .ఈ రోజున, భక్తులు కఠినమైన ఉపవాసాన్ని పాటిస్తారు. వినాయకుని ప్రార్థనలతో ముందుగా చంద్రుని దర్శనం/ మంగళకరమైన దర్శనం తర్వాత రాత్రి ఉపవాసం విరమిస్తారు. ఈ రోజున పూజిస్తే కోరిన కోరికలు నెరవేరుతాయని భక్తుల నమ్మకం. వినాయకుడు అన్ని అడ్డంకులను తొలగించేవాడు, తెలివితేటలకు అధిపతి వినాయకుడు. చంద్రకాంతి ముందు, గణపతి ఆశీర్వాదం కోసం గణపతి అథర్వశీర్షాన్ని పఠిస్తారు.ప్రతి నెలలో, వినాయకుడిని వేర్వేరు పేర్లతో, పీట (సీటు) తో పూజిస్తారు. ప్రతి నెలా ఈ చతుర్థి రోజున 'సంకటహర గణపతి పూజ' ప్రార్థన చేస్తారు.




ఈ పూజలో ప్రతి నెలకు ఒకటి, 13వ కథ అధికమాసం కలిపి మొత్తం 13 వ్రత కథలు ఉన్నాయి. ఈ వ్రతం ప్రత్యేకత ఏమిటంటే, ఆ మాసానికి సంబంధించిన కథను మాత్రమే పారాయణం చేయాలి అని వారు వివరించగా. భక్తులు నేటి సంకటహర చతుర్దశి గురించి విని మంత్రముగ్ధులయ్యారు. ఈ ప్రాంతంలో ఈ మహత్తరమైన ఆలయం నిర్మించడం. ఒక ఎత్తు అయితే ఆధ్యాత్మికంగా ప్రతినిత్యం ఇక్కడ పూజలు దేవతామూర్తుల గురించి ఆధ్యాత్మిక విషయాలు చెప్పడం మహా అద్భుతం అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# స్నేహం జీవితానికి అందమైన వరం

- మంత్రి

**సంగారెడ్డి వుదయం**

స్నేహం అనేది జీవితానికి లభించే అందమైన వరం లాంటిదని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ అన్నారు. స్నేహితుల దినోత్సవాన్ని పురస్కరించుకుని సంగారెడ్డిలోని మంత్రి క్యాంపు కార్యాలయం ఆదివారం ఒక ప్రకటన విడుదల చేసింది.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. స్నేహబంధం ఆనందం, ఆప్యాయత, విశ్వాసంతో



ఎల్లప్పుడూ చిరకాలం కొనసాగాలని ఆకాంక్షించారు. స్నేహితులందరికీ స్నేహితుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

# ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

**సంగారెడ్డి వుదయం:**

గ్రూప్స్, రైల్వే, బ్యాంకింగ్ ఉద్యోగాలకు సన్నద్ధమయ్యే అభ్యర్థులకు బీసీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ అందించేందుకు నోటిఫికేషన్ విడుదల చేసినట్లు జిల్లా స్టడీ సర్కిల్ డైరెక్టర్ ప్రవీణ్ తెలిపారు. మెదక్, సంగారెడ్డి జిల్లాలకు చెందిన బీసీ, ఎస్సీ, ఎస్టీ, ఈబీసీ అభ్యర్థులు ఈ నెల 14వ తేదీలోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ ఉచిత



శిక్షణ అవకాశాన్ని అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# ఆపదలో ఆదుకున్న వికలాంగుల సంఘం

- మృతుని కుటుంబానికి 5 వేల ఆర్థిక సాయం

**బిజినాపల్లి, ఆగస్టు 02 (వుదయం ప్రతినిధి) :**

బిజినాపల్లి మండల కేంద్రానికి చెందిన దివ్యాంగుడు బుక్కరాజు ఇటీవల మృతిచెందారు. ఈ నేపథ్యంలో ఆయన కుటుంబాన్ని జిల్లా వికలాంగుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు నారందాసు శ్రీశైలం,ప్రధాన కార్యదర్శి ముల్గర పరుశరాములు ఆదివారం నాడు పరామర్శించారు.సంఘం తరపున 5 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని



ఆయన కుటుంబ సభ్యులకు ఇంటి వద్ద అందజేశారు. వికలాంగుల పరిరక్షణ సమితిలో సభ్యత్వం ఉన్న వికలాంగులు ఎవరైనా ఆపదలో ఉంటే సంఘం ఆర్థికంగా అండగా ఉంటుందని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజినాపల్లి మండల అధ్యక్షుడు ఎద్దుల వెంకటస్వామి, బింగి నరేష్, శ్రీదేవి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక దోపిడీలో 'ఖాకీ' దందా రట్టు!

- నెలవారీ మామూళ్ల దందా లీక్.. గద్వాలలో కలకలం!
- లంచాల రేట్ల పట్టిక వైరల్.. అధికారుల భాగోతంపై ప్రజల ఆగ్రహం!

**గద్వాల ఆగస్టు 02 (వుదయం బ్యూరో)**



జోగులాంబ గద్వాల జిల్లాలో ఇసుక మాఫియా కాసుల వర్షంలో తడుస్తుంటే, వారికి కొందరు అధికారుల అభయహస్తం అండగా నిలుస్తోందనే ఆరోపణలు నిజమేనని తేలిపోయింది. ఇసుక లారీల నుంచి వసూలు చేసే లంచాల భాగోతం, పోలీసు అధికారుల రేట్ల పట్టికతో కూడిన ఓ సంచలన ఆడియో టేప్ సోషల్ మీడియాను ఊపేస్తోంది. లంచం ఇవ్వకపోతే లారీ సీజ్! వైరల్ ఆడియో ప్రకారం.. అక్రమ ఇసుక రవాణాకు అడ్డుచెప్పకుండా ఉండేందుకు ప్రతినెలా పక్కాగా మామూళ్లు వసూలు చేస్తున్నారు. డబ్బులు చెల్లించిన వాహనాలు హాయిగా సరిహద్దులు దాటుతుండగా, మామూళ్లు ఇవ్వని వారిపైనే కేసులు నమోదు చేస్తూ సీజ్ చేస్తున్నారనే దారుణం బయటపడింది. ఏ అధికారి పేరిట ఎంతెంత వసూలు చేస్తున్నారో స్పష్టమైన ఆధారాలతో కూడిన సంభాషణలు జిల్లాలో పెను సంచలనంగా మారాయి. అసలు తిమింగలాలను వేటాడేదెప్పుడు? జిల్లా పరిధిలో రాత్రికి రాత్రే కోట్లు దాటుతున్న ఈ దోపిడీ వెనుక ఉన్న అసలు సూత్రధారులు ఎవరు? రక్షణగా నిలవాల్సిన పోలీసులే ఇసుక దందాకు బ్రోకర్లుగా మారారా? అని ప్రజలు మండిపడుతున్నారు. వైరల్ ఆడియోపై ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి ఉన్నత స్థాయి విచారణ జరపకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరిస్తున్నారు.



# మహంకాళి అమ్మవారికి బోనాలు

- పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్

**ఆందోల్ జోగిపేట్ వుదయం**

ఆదివారం తొమ్మిదో వార్డ్ కౌన్సిలర్ శోభ నారాయణ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా బోనాలు నిర్వహించారు భక్తిశ్రద్ధలతో మహిళలు సంప్రదాయ దుస్తులు ధరించి మహంకాళి అమ్మవారిని దర్శించుకున్నారు తొమ్మిదో వార్డ్ కాలనీవాసులు అమ్మవారికి మొక్కులు సమర్పించుకున్నారు ప్రత్యేక పూజలు చేసి హారతులు పోతురాజుల విన్యాసాలు బ్యాండ్ చెప్పులతో ఘనంగా బోనాలు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి సుఖ సంతోషాలతో ప్రజలు చల్లగా ఉండాలని అన్నారు 9వ వార్డులో వెలిసిన శ్రీ గడి మైసమ్మ తల్లికి మొక్కులు సమర్పించుకున్నారు 13వ వార్డు కౌన్సిలర్ పట్లూరి శేఖర్ ఆధ్వర్యంలో బోనాల పండుగ పోతురాజుల విన్యాసాల ఆకట్టుకున్నారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ డిబి నాగభూషణం ముదిరాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నారాయణ మాజీ ఎంపీపీ రామగుడ్ బిఆర్ఎస్ నాయకులు లింగా గౌడ్ చపల వెంకటేశం బిర్లా శంకర్ ప్రదీప్ గౌడ్ సాకేత్ గౌడ్ ఆకుల శంకర్ రాజశేఖర్ కు లకర్ణి రాజశేఖర్ గాజుల అనిల్ కుమార్ అయ్యప్ప నర్సింలు భక్తులు పాల్గొన్నారు

# విశ్వ శాంతి మహాయాగానికి 25 వేల విరాళం

**వెల్దండ ఆగస్టు 2 (వు దయం)**

కల్వకుర్తి పట్టణ కేంద్రంలో అంగ రంగ వైభవంగా నిర్వహిస్తున్న 91వ విశ్వ శాంతి కాలచక్ర మహాయజ్ఞానికి వెల్దండ బీఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు కానుగుల జోగయ్య ఆదివారం తన నివాసంలో విశ్వశాంతి మహా యజ్ఞ కమిటీ సభ్యులకు రూ. 25 వేల రూపాయలు విరాళం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ప్రపంచ సుఖశాంతుల కోసం శ్రీకృష్ణ జ్యోతి స్వరూపానంద స్వామి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 91వ విశ్వశాంతి కోసం



విరాళం అందించడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. అభివృద్ధి కార్యక్రమాలతో పాటు ఆధ్యాత్మిక కార్యక్రమాలు కూడా తన సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# రోడ్డుపై అక్రమ ఆక్రమణలు – ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం

- పోలీస్ స్టేషన్ పక్కనే నడిరోడ్డుపై వ్యాపారాలు.. చర్యలు తీసుకోవాలని ప్రజల డిమాండ్

**పటాన్‌చెరు (వుదయం):**

పటాన్‌చెరులోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం నుంచి గౌతమ్‌నగర్‌కు వెళ్లే ప్రధాన రహదారిపై పెరుగుతున్న అక్రమ ఆక్రమణలు ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నాయి. రహదారికి ఇరువైపులా చిరు వ్యాపారులు తమ దుకాణాలను నడిరోడ్డువరకు విస్తరించడంతో వాహనదారులు, పాదచారులు నిత్యం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.చిరు వ్యాపారులు రహదారిని ఆక్రమించి వ్యాపారాలు నిర్వహిస్తున్నారని స్థానికులు చెబుతున్నారు. ఇరువైపులా ఆక్రమణలు పెరగడంతో రహదారి వెడల్పు గణనీయంగా తగ్గిపోయి ట్రాఫిక్ సమస్యలు తీవ్రరూపం దాల్చుతున్నాయి.ప్రతిరోజూ ఈ మార్గంలో



పాఠశాలలు, కార్యాలయాలు, మార్కెట్ ప్రాంతాలకు వెళ్లే ప్రజలు భారీ ఇబ్బందులు పడుతున్నారని, ముఖ్యంగా అత్యవసర సేవల వాహనాల రాకపోకలకు కూడా ఆటంకం ఏర్పడుతోందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. స్థానికుల ఆరోపణల ప్రకారం, రహదారిపై వ్యాపారం చేస్తున్న కొందరు చిరు వ్యాపారుల నుంచి దళారులు అద్దెల పేరుతో డబ్బులు వసూలు చేస్తున్నట్లు ప్రచారం జరుగుతోందని పేర్కొంటున్నారు. ఈ అంశంపై సంబంధిత అధికారులు విచారణ చేపట్టాలని వారు కోరుతున్నారు.అత్యంత గమనించాల్సిన విషయం ఏమిటంటే, ఈ పరిస్థితి పోలీస్ స్టేషన్‌కు ఆనుకుని ఉన్న ప్రధాన రహదారిపైనే కొనసాగుతున్నప్పటికీ ఇప్పటి వరకు సమస్యకు శాశ్వత పరిష్కారం లభించలేదని ప్రజలు వాపోతున్నారు. రహదారిపై ఉన్న ఆక్రమణలను తొలగించి, చిరు వ్యాపారులకు ప్రత్యామ్నాయ స్థలాలు కేటాయించడం ద్వారా ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలని, ప్రజలు సురక్షితంగా ప్రయాణించేలా సంబంధిత శాఖలు తక్షణ చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# ఆగస్టు 8న తిమ్మాజిపేటకు సిపిఐ పాదయాత్ర

**తిమ్మాజిపేట, ఆగస్టు 02 (వుదయం ప్రతినిధి) :**

కేంద్రంలోని బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ బద్లావ్ జరూరి హై మార్పు కావాలి నినాదంతో ఆగస్టు 6 నుండి 14 వరకు రాష్ట్ర వ్యాప్తంగా పాదయాత్రలు నిర్వహిస్తున్నట్లు సిపిఐ ప్రకటించింది. తిమ్మాజిపేట మండలానికి ఆగస్టు 8న పాదయాత్ర రానుందని, మండల ప్రజానీకం దీనిని జయప్రదం చేయాలని పిలుపునిచ్చింది.

శనివారం మండల బస్టాండ్ వద్ద కరపత్రాలను సిపిఐ మండల కార్యదర్శి ఎస్కే కాజమెనుద్దీన్, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివశంకర్



విడుదల చేశారు. ధరల పెరుగుదల, నిరుద్యోగం, రైతు, కార్మిక, మహిళా సమస్యల పరిష్కారం, ప్రజాస్వామ్య పరిరక్షణ తదితర డిమాండ్లతో ఈ పాదయాత్రలు నిర్వహిస్తున్నామని వారు తెలిపారు. ఈ పాదయాత్రలు 2026 సెప్టెంబర్ 1న ఢిల్లీ రామ్ లీలా మైదానంలో మార్పు కోసం చలో ఢిల్లీ` ర్యాలీతో ముగుస్తాయని చెప్పారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఆర్ యాదయ్య, తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు చిన్నపాగా శ్రీనివాసులు, నాయకులు పి కృష్ణయ్య, మాసయ్య, దేవేందర్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా మహంకాళమ్మకు బోనాలు

**మెదక్ జిల్లా వుదయం**

నిజాంపేట మండల కేంద్రంలో ఆదివారం మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో మహంకాళమ్మ తల్లి ఆలయంలో బోనాల వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అభిషేకాలు, పూజా కార్యక్రమాలు నిర్వహించి భక్తిశ్రద్ధలతో అమ్మవారికి బోనాలు సమర్పించారు.

ప్రతి ఏడాది గ్రామంలో మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ధూప, దీప, నైవేద్యాలతో అమ్మవారిని ప్రత్యేకంగా పూజించడం ఆనవాయితీగా కొనసాగుతోందన్నారు. బైండ్ల వారి నృత్య ప్రదర్శనలు, డప్పు చప్పుళ్ల నడుమ ఊరేగింపుగా బోనాలు తీసుకెళ్లి మహంకాళమ్మకు సమర్పించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచిందన్నారు.ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# 108 అంబులెన్స్ లలో సాధారణ ప్రసవాలు

- తల్లి బిడ్డ క్షేమం

**నారాయణపేట ఆగస్టు 02 (వుదయం ప్రతినిధి)**

నారాయణపేట జిల్లా దామరగిద్ద మండలం108 అంబులెన్స్‌లో ఓ మహిళ మగ శిశువుకు జన్మించిన ఘటన దామరగిద్ద మండల కేంద్రంలో చోటుచేసుకుంది. దామరగిద్ద తాండకు చెందిన అనురాధ తన మూడవ కాన్పు నిమిత్తం పురిటి నొప్పులతో బాధపడుతుండగా కుటుంబసభ్యులు తక్షణమే దామరగిద్ద 108 అంబులెన్స్ కు సమాచారం అందించారు.సంఘటన స్థలానికి చేరుకొని, గర్భిణీ స్త్రీని దామరగిద్ద ఆస్పత్రికి చేరుకునే క్రమంలోనే మార్గ మధ్యలో టెక్నీషియన్ ఎల్లమ్మ ఈ ఆర్ సి పి డాక్టర్ శివ సూచనలతో అంబులెన్స్ లోనే ప్రసవం చేసినట్లు వారు తెలిపారు. గర్భిణీ స్త్రీ కి ఆడ శిశువు జన్మించినట్లు వారు తెలిపారు. అనంతరం నవజాత శిశువుకు తగు పరిచర్యలు చేస్తూ , ఆక్సిజన్ అందిస్తూ తర్వాత వారిని దగ్గర్లో ఉన్న దామరగిద్ద ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించామని 108 అంబులెన్స్ సిబ్బంది తెలిపారు. నర్వ మండల కేంద్రానికి చెందిన రేఖ మొదటి ప్రసవం కోసం ఉదయం దగ్గరలో ఉన్న నర్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికిచేరుకున్నారు. అక్కడ వైద్యులు పరిశీలించిన తర్వాత తల్లికి నెలలు నిండలేదని, వెంటనే 108 అంబులెన్స్ సమాచారం ఇచ్చి నారాయణపేట జిల్లా ఆసుపత్రికి రిఫర్ చేశారు.గర్భిణీ స్త్రీ కి పురిటి నొప్పులు ఎక్కువ కావడంతో గర్భిణీ స్త్రీని నారాయణపేట జిల్లా ఆసుపత్రికి తరలిస్తున్న మార్గమధ్యమంలో మందిపల్లి గ్రామ స్టేజి దగ్గర 108అంబులెన్స్ సిబ్బంది గర్భిణీ పరిస్థితి బాగా లేకపోవడంతో అక్కడే కాన్పు చేశారు. మొదటి కాన్పులో మగ శిశువుకు జన్మనిచ్చారు. తల్లి, మగ బిడ్డను నారాయణపేట జిల్లా ఆస్పత్రికి తరలించగా అక్కడ వైద్యులు పరీక్షించి, తల్లి క్షేమమని బిడ్డ పుట్టగానే బరువు తక్కువగా ఉండడం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, నెలలు నిండా కన్నా ముందే జన్మించడం వల్ల, అత్యవసర వైద్యం కోసం జిల్లా 108 నియోనేటల్, అంబులెన్సులో ఆ మగ శిశువును మహబూబ్ నగర్ జిల్లా ఆస్పత్రికి తరలించినట్లు 108 సిబ్బంది తెలిపారు. అక్కడ వైద్యుల పరీక్షించి ప్రాథమికంగా శిశువు క్షేమమని తెలిపారు. అత్యవసర సమయంలో ఆపద్బాంధవులు చాకచాక్యంగా, సమయస్ఫూర్తితో వ్యవహరించి తల్లిబిడ్డల ప్రాణాలను కాపాడిన దామరగిద్ద108 అంబులెన్స్ సిబ్బంది, పైలెట్ రాజు, టెక్నీషియన్ ఎల్లమ్మ ,ధన్వాడ అంబులెన్స్ సిబ్బంది టెక్నీషియన్ లక్ష్మీనారాయణ, పైలెట్ వెంకటేష్ లను ఉమ్మడి జిల్లా ప్రోగ్రాం మేనేజర్ రవికుమార్ బాధిత కుటుంబసభ్యులు, ఆస్పత్రి వైద్యులు అభినందించారు.

# పసిడి 'దోపిడీ'... బడా బాబుల బాగోతం!

- ఇద్దరు సూత్రధారులు... మూడు వాటాలు... చీకట్లో 'పసిడి పంపకాలు'!
- 'నీకింత... నాకింత' అంటూ రాత్రికి రాత్రే బేరాలు!
- ఆధారాలు మాయం చేసేందుకు కుట్ర... దర్యాప్తును తొక్కిపెడుతున్నది ఎవరు?

**గద్వాల ఆగస్టు 02 (వుదయం బ్యూరో)**

అది అపారమైన పసిడి నిధి... కానీ దక్కింది ప్రజలకు కాదు, పంచుకున్నది ప్రజాప్రతినిధులు, అధికారులే! సుమారు 25 కేజీల మేలిమి బంగారాన్ని




నొక్కేసిన ఘోర ఉదంతం ఇప్పుడు రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర కలకలం రేపుతోంది. గుప్తనిధుల నెపంతో బయటపడిన ఈ పసిడిపై ఇద్దరు కీలక సూత్రధారులు కన్ను వేసి, బడా నేతలతో కలిసి పక్కా స్కెచ్ వేశారు.మొత్తం బంగారాన్ని మూడు భాగాలుగా చేసి... "నీకింత... నాకింత..." అంటూ రహస్యంగా పంచుకున్నారనే వార్తలు సంచలనం సృష్టిస్తున్నాయి. అధికార బలం, వ్యవస్థల అండ చూసుకుని సాగించిన ఈ 'పసిడి దందా'పై ఆధారాలు లేవంటూ దర్యాప్తును నత్తనడకన సాగించడం వెనుక పెద్దల హస్తం స్పష్టమవుతోంది. కింది స్థాయి సిబ్బందిని బలిపశువులను చేసి, అసలు తిమింగలాలను కాపాడేందుకు జరుగుతున్న కుట్రలను ఛేదిస్తూ...

# కోహీర్ మండలంలో ఘనంగా స్నేహితుల దినోత్సవ వేడుకలు

**కోహీర్ ఆగస్టు2 (వుదయం ప్రతినిధి)**

కోహీర్ మండలంలోని పలు గ్రామాల్లో మిత్రులందరూ ఒకచోటకు చేరి ఒకరికొకరు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలుపుకున్నారు. రక్తం పంచుకోకపోయినా సొంత తోబుట్టువుల కంటే ఎక్కువగా అర్థం చేసుకుంటూ, కష్టసమయాల్లో ధైర్యాన్నిచ్చే ఏకైక పవిత్రమైన బంధం స్నేహమేనని కొనియాడారు. చిన్ననాటి తీపి జ్ఞాపకాలను, పాఠశాల రోజుల్లో పంచుకున్న అనుభవాలను ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. జీవితంలో ఎంత బిజీగా మారినా, ఏళ్ళు గడిచినా మన మధ్య ఉన్న ఈ అనుబంధం ఎల్లప్పుడూ ఇలాగే నిలిచిపోవాలని ఆకాంక్షించారు. సమయాభావం మరియు దూరాలు పెరిగినప్పటికీ స్నేహం ఎప్పటికీ చెరిగిపోదని పేర్కొంటూ, రాబోయే రోజుల్లో మిత్రులందరూ ఆయురారోగ్యాలతో, సంతోషంతో ఎన్నో విజయాలు సాధించాలని ఆశించారు. ఈ వేడుకల్లో భాగంగా యువకులు కేకులు కట్ చేసి, ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకుంటూ తమ ఆనందాన్ని పంచుకున్నారు. ఎంతో కాలంగా కలవని పాత స్నేహితులు కూడా ఈ సందర్భంగా ఒకే చోట చేరడంతో ఆయా గ్రామాల్లో కోలాహల వాతావరణం నెలకొంది.



గ్రామీణ ప్రాంతాల్లో చిన్ననాటి మిత్రులందరూ కలిసి స్పెషల్ విందులు ఏర్పాటు చేసుకుని పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు.సామాజిక మాధ్యమాల ద్వారా దూర ప్రాంతాల్లో ఉన్న స్నేహితులకు శుభాకాంక్షలు తెలుపుతూ పాత ఫోటోలను షేర్ చేసుకున్నారు.స్నేహం అనేది కేవలం సరదాలకే పరిమితం కాకుండా, ఒకరికొకరు ఆపదలో అండగా నిలవడమే నిజమైన స్నేహమని పలువురు సీనియర్లు గుర్తు చేశారు.ఈ వేడుకలు మండల వ్యాప్తంగా స్నేహబంధం యొక్క ప్రాముఖ్యతను చాటిచెబుతూ స్నేహితుల రోజును ఘనంగా జరుపుకున్నారు.



# గ్రేటర్ హైదరాబాద్



## చెత్త కుప్పలుగా మారుతున్న శంకర్‌పల్లి పరిసర ప్రాంతాలు



**శంకర్‌పల్లి ఆగస్టు 02(వుదయం)**

శంకర్‌పల్లి పట్టణంలోని పలు కాలనీలు, ప్రధాన రహదారులు, ఖాళీ స్థలాలు రోజురోజుకు చెత్త కుప్పలుగా మారుతున్నాయి. మున్సిపల్ సిబ్బంది ప్రతిరోజూ ఇంటింటికీ వెళ్లి చెత్త సేకరిస్తున్నప్పటికీ, కొందరు ప్రజలు చెత్త బండి వచ్చిన సమయంలో చెత్త ఇవ్వకుండా ప్లాస్టిక్ సంచుల్లో కట్టి రాత్రి వేళల్లో రోడ్ల పక్కన, వీధుల చివరల్లో, ఖాళీ స్థలాల్లో పడేయడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. సాయంత్రం ఏడు గంటలు దాటితే చాలు పట్టణంలోని అనేక ప్రాంతాలు చెత్తతో నిండిపోయి అసహ్యకర దృశ్యాలు కనిపిస్తున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పరిశుభ్రత కోసం మున్సిపాలిటీ చేస్తున్న ప్రయత్నాలకు కొందరి నిర్లక్ష్య వైఖరి అడ్డంకిగా మారుతోందని ప్రజలు పేర్కొంటున్నారు. చెత్తను రాత్రివేళల్లో విచ్చలవిడిగా పడేయడం వల్ల ఉదయం అయ్యేలోపే వీధి కుక్కలు ప్లాస్టిక్ సంచులను చింపివేసి చెత్తను రోడ్లపై చెల్లాచెదురుగా విసిరేస్తున్నాయి. దీంతో రహదారులు మురికిగా మారడమే కాకుండా ప్రజలు నడవడానికి కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చిన్నారులు, వృద్ధులు, మహిళలు ఈ పరిస్థితుల్లో తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. పలు కాలనీల్లో చెత్త కుప్పలు రోజురోజుకు పెరుగుతుండటంతో స్థానికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. పరిశుభ్రమైన పట్టణంగా పేరుగాంచిన శంకర్‌పల్లి ప్రతిష్ఠకు ఇది మచ్చగా మారుతోందని అభిప్రాయపడుతున్నారు. ప్రస్తుతం వర్షాకాలం కొనసాగుతుండటంతో రోడ్లపై పడేసిన చెత్తలోని ప్లాస్టిక్ సంచులు డ్రైనేజీల్లో చేరి మురుగునీటి ప్రవాహానికి ఆటంకం కలిగిస్తున్నాయి. ఫలితంగా డ్రైనేజీలు పొంగిపొర్లి మురుగునీరు రోడ్లపైకి వస్తోంది. దుర్వాసనతో పాటు దోమలు, ఈగలు విపరీతంగా పెరిగి ప్రజల ఆరోగ్యానికి ముప్పుగా మారుతున్నాయి. డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు వ్యాపించే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రజారోగ్య పరిరక్షణ కోసం పరిశుభ్రత అత్యంత అవసరమని వైద్య నిపుణులు కూడా సూచిస్తున్నారు.చెత్త కుప్పల సమీపంలో ఉన్న వ్యాపారులు ఈ సమస్యతో తీవ్రంగా నష్టపోతున్నారు. దుర్వాసన కారణంగా కస్టమర్లు దుకాణాల వద్ద ఎక్కువసేపు ఉండకుండా వెళ్లిపోతుండటంతో వ్యాపారంపై ప్రతికూల ప్రభావం పడుతోందని వారు వాపోతున్నారు. హోటళ్లు, కిరాణా దుకాణాలు, టీ స్టాళ్లు వంటి చిన్న వ్యాపారాలు కూడా ఈ సమస్యతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. పట్టణానికి వచ్చే సందర్శకులు కూడా ఈ పరిస్థితిని చూసి అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారని స్థానిక వ్యాపారులు చెబుతున్నారు. వెంటనే చెత్త సమస్యను పూర్తిస్థాయిలో పరిష్కరించాలని వారు మున్సిపల్ అధికారులను కోరుతున్నారు. ఒకవైపు మున్సిపల్ అధికారులు చెత్త తొలగించడం లేదని విమర్శించే కొందరు వ్యక్తులే మరోవైపు తమ ఇంటి చెత్తను రోడ్లపై పడేయడం పరిస్థితిని మరింత దిగజారుస్తోందని స్థానికులు పేర్కొంటున్నారు. పరిశుభ్రత అనేది కేవలం అధికారుల బాధ్యత మాత్రమే కాకుండా ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత కూడా అని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఇంటి ముందుకు వచ్చే చెత్త బండిలోనే చెత్త వేయడం ద్వారా ఈ సమస్యను చాలా వరకు నివారించవచ్చని సూచిస్తున్నారు. ప్రజలు బాధ్యతాయుతంగా వ్యవహరిస్తే శంకర్‌పల్లి పరిశుభ్రత మరింత మెరుగుపడుతుందని చెబుతున్నారు."క్లీన్ శంకర్‌పల్లి - గ్రీన్ శంకర్‌పల్లి" లక్ష్యాన్ని సాధించాలంటే ప్రజలు, మున్సిపల్ అధికారులు పరస్పర సహకారంతో ముందుకు సాగాల్సిన అవసరం ఉంది. చెత్తను ఎట్టి పరిస్థితుల్లోనూ రోడ్లపై లేదా ఖాళీ స్థలాల్లో పడేయకుండా మున్సిపల్ చెత్త బండికే అందజేయాలని అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు. సమస్యాత్మక ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి నిబంధనలు ఉల్లంఘించే వారిపై జరిమానాలు, కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. ప్రతి పౌరుడు తన బాధ్యతను గుర్తించి పరిశుభ్రతకు సహకరిస్తేనే "పరిశుభ్రమైన శంకర్‌పల్లి - అందమైన శంకర్‌పల్లి" అనే లక్ష్యం సాకారమవుతుందని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## గులాబి గూటికి...40 మంది యువకులు..!

- జావిద్ ఖాన్ ఆధ్వర్యంలో చేరికలు
- పార్టీ కండువా కప్పి పార్టీలోకి... ఆహ్వానించిన మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి

**మేడిపల్లి వుదయం ప్రతినిధి ఆగస్టు 02.**

మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మేడిపల్లి, పీర్జాదిగూడ డివిజన్లకు చెందిన సుమారు 40 మంది యువకులు ఆదివారం భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీలో చేరారు. మాజీ కోఆప్షన్ సభ్యులు నాజియా జావిద్ ఖాన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ చేరికల కార్యక్రమం పీర్జాదిగూడ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి యువతకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి మాట్లాడుతూ... దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే శక్తి యువతలోనే ఉందని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందని పేర్కొన్నారు. అలాగే పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ యువతకు ఉపాధి, ఆవిష్కరణలు, స్టార్టప్‌లకు ప్రాధాన్యత కల్పిస్తూ టీహబ్ వంటి అంతర్జాతీయ స్థాయి వేదికలను ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. యువత తమ ప్రతిభను ప్రపంచానికి చాటుకునే అవకాశాలను బీఆర్ఎస్ ప్రభుత్వం కల్పించిందని తెలిపారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఆరోపించిన ఆయన... రైతులు, యువత, నిరుద్యోగులు, విద్యార్థులు తీవ్ర నిరాశలో ఉన్నారని అన్నారు.



ఈ పరిస్థితుల్లో రాష్ట్రవ్యాప్తంగా యువత మళ్లీ బీఆర్ఎస్ వైపు ఆకర్షితులవుతోందని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేస్తున్న పోరాటానికి యువత మద్దతు తెలుపుతోందని, అందుకే పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్‌లో చేరుతున్నారని జక్క వెంకట్ రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా పార్టీలో చేరిన యువకులు మాట్లాడుతూ... తెలంగాణ అభివృద్ధి, యువత భవిష్యత్తు కోసం బీఆర్ఎస్‌తో కలిసి పనిచేస్తామని, పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి, సీనియర్ నాయకులు లేతాకుల రఘుపతి రెడ్డి,మాజీ కార్పొరేటర్లు కొల్తూరిమహేష్, మధుసూదన్ రెడ్డి,కౌడేపోచయ్య, మహిళా అధ్యక్షురాలు నిర్మల, మైనారిటి అధ్యక్షులు జిలాని పాషా, ఆకుల మధుకర్, శ్యామల శ్రీనివాస్, యాసారం శ్రీనివాస్, మునికుంట్ల కిరణ్ గౌడ్, పింగళి జోగిరెడ్డి, బుల్లెట్ శంకర్, ప్రవీణ్ రెడ్డి, వెంకట్,చిత్ర సంతోష్, సుభాన్, గోపాల్ రెడ్డి, పన్నాభాయ్, అమర్ పటేల్, అజ్గర్ అహ్మద్, సయ్యద్ అబ్రార్, సమీఉద్దీన్, అజ్గర్ ఖాన్, సయ్యద్ అర్బాజ్, సయ్యద్ ఇల్యాస్, మహ్మద్ పర్వేజ్ ఆలం, సొహైల్ హుస్సేన్, రహీమ్ ఖాన్, మహ్మద్ పాషా, సమీర్ ఖాన్, రేహాన్, షేక్షమీర్ హుస్సేన్, రియ్యాన్ హుస్సేన్, షఫీ హుస్సేన్, ఒగ్గు మధు, ఖలీక్ హుస్సేన్, షాకిర్ ఖాన్, సుఫియాన్ హుస్సేన్, తయ్యబ్ అన్సారీ, ఎం.డి. మూసా, జీషాన్, షహ్నవాజ్, సల్మాన్, ఫైజాన్, గణేష్ స్థానిక పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## హృదయాలను హత్తుకున్న ఐబీఎస్ సేవ

**శంకర్‌పల్లి ఆగస్టు 02(వుదయం)**

ఐసీఎఫ్ఏఐ ఫౌండేషన్ ఫర్ హయ్యర్ ఎడ్యుకేషన్ (ఐఎఫ్‌హెచ్‌ఈ) పరిధిలోని ఐబీఎస్ హైదరాబాద్‌కు చెందిన సీడ్ (కమ్యూనిటీ వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్) మరియు క్లబ్ ఐనా సంయుక్త ఆధ్వర్యంలో మోకిల గ్రామంలోని జాయ్ ఫౌండేషన్ సొసైటీ వృద్ధాశ్రమంలో ఆదివారం హృదయాలను హత్తుకునే సేవా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సమాజంలో వృద్ధుల పట్ల ప్రేమ, గౌరవం, ఆప్యాయతను పెంపొందించాలనే లక్ష్యంతో చేపట్టిన ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు, విద్యార్థి వాలంటీర్లు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. వృద్ధులతో కలిసి సమయం గడుపుతూ వారికి ఆత్మీయతను పంచి, వారి ముఖాల్లో చిరునవ్వులు విరబూయించేలా కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థుల సేవా భావం వృద్ధులను భావోద్వేగానికి గురిచేయగా, ఈ కార్యక్రమం అక్కడున్న ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంది. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు వృద్ధులతో సుదీర్ఘంగా ముచ్చటిస్తూ వారి జీవిత అనుభవాలు, విజయాలు, కష్టసుఖాలు, మధుర జ్ఞాపకాలను ఎంతో ఆసక్తిగా ఆలకించారు. పెద్దలు చెప్పిన అనుభవాలు యువతకు జీవిత పాఠాలుగా నిలిచాయి.వృద్ధులు కూడా తమ మనసులోని భావాలను విద్యార్థులతో పంచుకుంటూ ఆనందాన్ని వ్యక్తం చేశారు. తరం తేడా లేకుండా పరస్పరం మమేకమైన ఈ కార్యక్రమం మానవీయ విలువలకు నిదర్శనంగా నిలిచింది. ఒంటరితనంతో బాధపడుతున్న వృద్ధులకు విద్యార్థుల ఆప్యాయత కొత్త ఉత్సాహాన్ని అందించింది.అనంతరం విద్యార్థులు వృద్ధులతో కలిసి పలు వినోదాత్మక ఆటలు నిర్వహించారు. పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ అందరినీ అలరించారు. వృద్ధులు



కూడా ఉత్సాహంగా పాల్గొని తమ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆనందంగా గడిపారు. నవ్వులు, చప్పట్లు, సందడి మధ్య సాగిన ఈ కార్యక్రమం వృద్ధాశ్రమం మొత్తం పండుగ వాతావరణాన్ని తలపించింది. విద్యార్థులు, వృద్ధులు కలిసి గడిపిన ప్రతి క్షణం మానవత్వానికి ప్రతీకగా నిలిచింది.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ సమాజంలో వృద్ధులను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. వారికి కొంత సమయం కేటాయించడం, ప్రేమతో సేవా దృక్పథం, సామాజిక బాధ్యత, మానవీయ పెద్దల పట్ల గౌరవం, సానుభూతి, కరుణ వంటి విలువలను మరింతగా అలవర్చుకున్నారు. విద్య మాత్రమే కాకుండా సామాజిక సేవ కూడా ప్రతి విద్యార్థి జీవితంలో ఒక ముఖ్యమైన బాధ్యత అనే సందేశాన్ని ఈ కార్యక్రమం బలంగా చాటిచెప్పింది. సేవ, స్నేహం, మానవత్వం, సామాజిక బాధ్యతలను ఒకే వేదికపై ప్రతిబింబించిన ఈ కార్యక్రమం అందరికీ ఆదర్శంగా నిలిచింది.ఈ కార్యక్రమాన్ని శరణ్య (ఎక్స్‌టర్నల్ స్పాక్ - క్లబ్ ఐనా), కీర్తి (సీడ్ & డిజిటల్ పోసి) సమర్థవంతంగా సమన్వయం చేశారు. క్లబ్‌కు చెందిన జూనియర్, సీనియర్ సభ్యులు అందరూ చురుకుగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమంలోని మధుర క్షణాలను అందంగా చిత్రీకరించిన నజారియా (కవరేజ్ పార్ట్నర్) బృందానికి, అలాగే అంకుష్ మరియు ఆయన బృందానికి సీడ్ & క్లబ్ ఐనా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశాయి. భవిష్యత్తులో కూడా విద్యార్థుల్లో సేవా దృక్పథం, మానవీయ విలువలు, సామాజిక బాధ్యతను పెంపొందించే ఇటువంటి కార్యక్రమాలను నిరంతరం నిర్వహించనున్నట్లు క్లబ్ ప్రతినిధులు వెల్లడించారు.

## ఎస్‌జీటీ యూనియన్ రంగారెడ్డి జిల్లా సమ్మేళనం ఘన విజయం




**చేవెళ్ల,ఆగస్టు2(వుదయం)**

చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ సాయి చైతన్య హైస్కూల్‌లో ఆదివారం నిర్వహించిన (ఎస్‌జీటీ) యూనియన్ రంగారెడ్డి జిల్లా సమ్మేళనం జరిగింది.సమ్మేళనానికి ఎస్‌జీటీ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కరివేద మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ముఖ్యమంత్రి ప్రకటించిన విధంగా ప్రతి ప్రాథమిక పాఠశాలలో ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండేలా ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.అదేవిధంగా G.O.Ms.No.25 సవరణ, డీఏ బకాయిల తక్షణ చెల్లింపు, నూతన పీఆర్సీ అమలు, ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీలు, ఖాళీల భర్తీ, ప్రభుత్వ పాఠశాలల బలోపేతం తదితర అంశాలపై సమ్మేళనంలో విస్తృతంగా చర్చించారు. ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం సంఘం చేపట్టనున్న కార్యాచరణను రాష్ట్ర అధ్యక్షులు వివరించారు.సిద్దిపేట జిల్లా అధ్యక్షులు శ్రీరామ్ శ్రీనివాస్, సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఆకుల ప్రభాకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి కిష్టయ్య, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు దుగ్గి గణేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి మంచంపల్లి శ్రీనివాస్‌తో పాటు వివిధ జిల్లాలు, మండలాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, పెద్ద సంఖ్యలో ఎస్‌జీటీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర యువజన ఉపాధ్యక్షుడిగా 'సిద్ధి నవీన్' ఏకగ్రీవ ఎన్నిక



**గజ్వేల్, ఆగస్టు 02 (వుదయం ప్రతినిధి)**

తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా సిద్దిపేట జిల్లా గజ్వేల్‌కు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త, కిరాణా అసోసియేషన్ అధ్యక్షుడు సిద్ది భిక్షపతి కుమారుడు సిద్ది నవీన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం హైదరాబాద్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన నూతనంగా ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, ఆర్యవైశ్య మహాసభ రాజకీయ కమిటీ వైస్ చైర్మన్, నాచారం దేవస్థానం సిద్ది నవీన్ మాట్లాడుతూ... తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించి, మద్దతు తెలిపిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఆర్యవైశ్య మహాసభ యువజన విభాగం ఆధ్వర్యంలో ఆర్య వైశ్యులకు ఎల్లవేళలా అండగా నిలుస్తూ, సమాజ సేవే లక్ష్యంగా ముందుకెళ్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ఆర్యవైశ్య సంఘాల నాయకులు, సభ్యులు పాల్గొని సిద్ది నవీన్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

## సంగారెడ్డిలో న్యాయవాది కార్యాలయం ప్రారంభం

- పేదలు, దళితులకు ఉచిత న్యాయసేవలు అందించాలని చంటి ప్రభు సూచన
- రిటైర్డ్ క్లాస్–1 అధికారి చిత్తారి అనంతయ్య అడ్వకేట్ కార్యాలయ ప్రారంభోత్సవం ఘనంగా నిర్వహణ



సంగారెడ్డి ఆగస్టు 02(వుదయం)

సంగారెడ్డి పట్టణంలోని 11వ వార్డులో రిటైర్డ్ క్లాస్-1 అధికారి, ప్రస్తుతం న్యాయవాదిగా సేవలందిస్తున్న చిత్తారి అనంతయ్య నూతన న్యాయ కార్యాలయాన్ని ఘనంగా ప్రారంభించారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీనియర్ న్యాయవాది, సంగారెడ్డి జిల్లా బీజేపీ ఎస్సీ మోర్చా అధ్యక్షులు శ్రీ చంటి ప్రభు చేతుల మీదుగా కార్యాలయాన్ని ప్రారంభించడం జరిగింది. న్యాయవాద వృత్తి ప్రజలకు న్యాయం అందించే గొప్ప బాధ్యత అని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమం స్థానిక న్యాయవాదులు, ప్రజాప్రతినిధులు, ప్రముఖుల సమక్షంలో ఆత్మీయ వాతావరణంలో జరిగింది. కార్యాలయ ప్రారంభోత్సవం అనంతరం చిత్తారి అనంతయ్య ఏర్పాటు చేసిన తేనేటి విందులో అతిథులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకుంటూ నూతన కార్యాలయం ద్వారా ప్రజలకు మరింత మెరుగైన న్యాయసేవలు అందించాలని ఆకాంక్షించారు. న్యాయవాద వృత్తిలో నిబద్ధత, నిజాయితీ, సేవాభావం అత్యంత ముఖ్యమని పలువురు అభిప్రాయపడ్డారు.ఈ కార్యాలయం ప్రజలకు అందుబాటులో ఉండేలా సేవలు అందించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో చిత్తారి గురుపాదం, జిల్లాకోర్టు మునిషి బాబా, శ్రీనివాసులు, పోలీస్ శాఖకు చెందిన మోహన్, శ్రీనివాస్, చిత్తారి సంగమేశ్వర్, గీతం యూనివర్సిటీ ప్రొఫెసర్ శరీగిరి చంద్రశేఖర్, చిత్తారి సత్యనారాయణమూర్తి, లెక్చరర్ తురుపాటి శివ కోటయ్య, కపిరి లక్ష్మయ్యతో పాటు పలువురు న్యాయవాదులు, ప్రముఖులు, స్నేహితులు పాల్గొని నూతన కార్యాలయ ప్రారంభోత్సవాన్ని విజయవంతం చేశారు. అనంతయ్యకు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆయన సేవలు మరింత విస్తరించాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా మాట్లాడిన చంటి ప్రభు, న్యాయవాదులు సమాజానికి మార్గదర్శకులుగా ఉండాలని అన్నారు. ముఖ్యంగా దళితులు, పేదలు, అణగారిన వర్గాలకు ఉచిత న్యాయ సలహాలు అందిస్తూ వారికి అండగా నిలవాలని సూచించారు. న్యాయం అందరికీ సమానంగా చేరాలంటే సేవాభావంతో పనిచేయడం అవసరమని ఆయన పేర్కొన్నారు. సామాజిక బాధ్యతతో ముందుకు సాగితే న్యాయవాద వృత్తికి మరింత గౌరవం పెరుగుతుందని చెప్పారు. చంటి ప్రభు సూచనలకు స్పందించిన అడ్వకేట్ చిత్తారి అనంతయ్య మాట్లాడుతూ, సమాజంలోని పేదలు, దళితులు, న్యాయం కోసం ఎదురుచూస్తున్న ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉంటూ ఉచిత హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. నూతన కార్యాలయం ద్వారా ప్రజలకు నిష్పక్షపాత, పారదర్శక, నాణ్యమైన న్యాయసేవలు అందించడమే తన ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.

## పద్మశాలి సంఘం బోనాల ఉత్సవాల్లో ఎమ్మెల్యే చింత ప్రభాకర్

**సంగారెడ్డి వుదయం.**

ఆషాఢ మాసం సందర్భంగా సంగారెడ్డి పట్టణంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన బోనాల ఉత్సవాల్లో సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవ నిర్వాహకులు ఎమ్మెల్యే చింత ప్రభాకర్‌కు ఘన స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే స్థానిక ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ బోనాల ఉత్సవాల విశిష్టతను కొనియాడారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో గుండు సత్యనారాయణ, బాబురావు, రాజు, జీవీ శ్రీనివాస్, విఠల్, చింత గోపాల్, చింత సాయినాథ్, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## మైసమ్మ ఆలయం వద్ద వేపచెట్టు నాటిన ప్రజా ప్రతినిధులు

**చేవెళ్ల,ఆగస్టు2(వుదయం)**

చేవెళ్ల మండల పరిధిలోని అంతారం గ్రామంలో నూతనంగా నిర్మించిన మైసమ్మ ఆలయం వద్ద వేపచెట్టును నాటారు. అల్లి రవి కిషోర్, అల్లి దయాకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జుట్టు రామస్వామి చేతుల మీదుగా వేపచెట్టును ఆలయ ప్రాంగణంలో నాటారు.ఈ సందర్భంగా సర్పంచ్ జుట్టు రామస్వామి మాట్లాడుతూ... ఆలయ పరిసరాలను పచ్చదనంతో, పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని వారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ కావాలి వెంకటేష్ బాబు,



వార్డు సభ్యులు నాగారం ప్రవీణ్ కుమార్, నాగారం బాలకృష్ణ, జుట్టు సుధాకర్, మైసమ్మ కమిటీ అధ్యక్షులు దొడ్ల వెంకటస్వామి, అల్లి శ్రీశైలం, పాత్రికేయులు అల్లి ప్రవీణ్ కుమార్, చాకలి సుధాకర్, నడికుడే మహేందర్, చాకలి రాము, దుంస మహేందర్, గణపురం శేఖర్, పోస్టి నవీన్, కురుమ సంఘం గ్రామ అధ్యక్షులు పోష్టి కృష్ణ, ఉపాధ్యక్షులు గణపురం తరుణ్, మాదారం విష్ణు, మంగళారం నాగేష్, బేగరి రంజిత్, తెలుగు మాణిక్యం, గణపురం ఆంజనేయులు తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

## సుప్రీంకోర్టు తీర్పు మార్గదర్శకాలను అమలు చేయాలి: మాల సంఘాల జేఏసీ



**గజ్వేల్, ఆగస్టు 02 (వుదయం ప్రతినిధి)**

సుప్రీంకోర్టు మార్గదర్శకాలను తుంగలో తొక్కి, ఎస్సీ వర్గీకరణ చట్టం మరియు అశాస్త్రీయ రోస్టర్ విధానం ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మాల మరియు దాని అనుబంధ కులాలకు తీవ్ర అన్యాయం చేస్తున్నాయని నిరసిస్తూ తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల జేఏసీ (సిద్దిపేట జిల్లా) ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి. తుమ్మ శ్రీనివాస్ అధ్యక్షతన గజ్వేల్‌ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కార్యాలయం ఎదుట ఈ దీక్షలను నిర్వహించారు. ఈ సందర్భంగా దీక్షా శిబిరాన్ని సందర్శించిన ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి జేఏసీ నాయకులకు తన పూర్తి సంఘీభావాన్ని ప్రకటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాజ్యాంగబద్ధమైన హక్కుల పరిరక్షణకు, సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు లోబడి పాలన సాగాలి. మాల మరియు దాని అనుబంధ కులాల హక్కులకు తక్షణమే పరిగణనలోకి తీసుకొని సమస్యను పరిష్కరించాలి అన్నారు. జేఏసీ నాయకులు మాట్లాడుతూ... సుప్రీంకోర్టు తీర్పునకు విరుద్ధంగా డిమాండ్ చేశారు. మాల, అనుబంధ కులాల అవకాశాలను దెబ్బతీస్తున్న ప్రస్తుత రోస్టర్ విధానాన్ని ఉపకులాల ప్రయోజనాలను కాపాడే వరకు తమ ఆందోళనలను కొనసాగిస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల జేఏసీ జిల్లా, మండల, మున్సిపల్ స్థాయి నాయకులు, వివిధ అనుబంధ సంఘాల ప్రతినిధులు మరియు మాల సామాజిక వర్గ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**IN THE COURT OF THE HON'BLE XI JUNIOR CIVIL JUDGECITY CIVIL COURT AT: SECUNDERABAD**
**O.S No. 481 of 2026**

***Between:***
**1 Smt.Paka Rajani**
W/o Late. Paka Satyanarayana
**2 Paka Pranav**
S/o Late. Paka Satyanarayana
**3 Paka Pranathi**
D/o Late. Paka Satyanarayana
**... Plaintiffs**

**AND**

**1 Tahsildhar, M.R.O.,**
Musheerabad Mandal, Hyderabad District.
**2 All Concerned.**
**... Defendants**

To
ALL CONCERNED
**(DefendantNo.2)**

Please take notice that the above named Plaintiffs has filed the above Legal Heir Suit seeking for Declaration of Legal Heirs of deceased **Sri. Paka Satyanarayana** who died on 31-03-2026. The Hon'ble Court ordered to issue summons to **"All Concerned"** (Defendant No.2) for appearance in the mater for objections if any. It is therefore informed to **"All Concerned"** to appear before the Hon'ble XI Junior Civil Judge, City Civil Court, Secunderabad on **17-08-2026 at 10:30 AM** either in person or through your counsel along with required documents, if any objections for declaring Legal Heir Status, otherwise the matter will be decided in your absence.

***[By order of the court ]***

*sd/-*
***Sri.DEVARA SRINIVAS***
***Smt. B. Tarani Kumari***
***Advocates,***
***R/o H.No. 10-2-274/5, 1 Floor,L.B Estate, Court Road, S.P. Road, Marredpally, Secunderabad -500026.***
***Mobile No. 9849957191***
***Counsel for Plaintiffs***


ఉష
వృదయం సాహిత్యం

# హృదయాన్ని తాకే కథా పుష్పం -రంగుపూల వాగు

కె. శివారెడ్డి అన్నట్టు
భాష ఒక మట్టి.
పిల్లలాడుకునే ఒక క్లే.
దాన్నుంచి ఎన్ని బొమ్మలైనా నిర్మించవచ్చు.చిద్రం చేసి మళ్ళా కొత్త బొమ్మలు నిర్మించవచ్చు"భాష సజీవంగా ఉంటుంది. దానిని వినిర్మాణం చేసి నిర్మాణం తిరిగి చేయవచ్చు...

భాషకు సజీవత్వం సాహిత్యం ద్వారానే వస్తుంది. ఆధునిక కల్పనా సాహిత్యం లన్నిటిలో కథ ప్రముఖ స్థానాన్ని అలంకరించుకుంది. సహజం అనిపించే అసహజం కథ. కథ అనేది ఒక అల లాంటిది, అది క్షణికమైనా దానికుండే శక్తి సామర్థ్యాలు విలువైనవి. హఠాత్తుగా ప్రారంభమై, హఠాత్తుగా అంతమవుతుంది. "A short story clears with a single character or a single event on a single emotion " అంటారు BRANDE MATTEWS.. పిల్లలతో మాట్లాడకపోవటం పెద్ద తప్పు కాదు గాని, అంతకంటే దురదృష్టకరమైన విషయం మరొకటి లేదు. బాల సాహిత్యంలో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని ఏర్పరచుకున్న బాల కథా రచయితలలో పుప్పాల కృష్ణమూర్తి ఒకరు. వారిది నిత్య నూతన నిర్మాణం. ప్రతిక్షణం పనిచేయటమే ఒక సృజన, అలాంటి సృజనావేశం ఉన్న రచయితలలో పుప్పాల కృష్ణమూర్తి ఒకరు. వారిది చిటికెన వేలా? చూపుడువేలా? అనేది ముఖ్యం కాదు.. భవిష్యత్ తరాలకు దారిచూపించే వేలు. తరాలు తయారు చేయడం అంటే తమాషా కాదంటారు గుంటూరు శేషేంద్ర శర్మ. పుప్పాల కృష్ణమూర్తి తన బాల సాహిత్యం తోనే భవిష్యత్ తరాలపై ప్రగాఢ ముద్ర వేస్తారు. వారి కలం నుంచి జాలువారిన కథా జల్లు రంగు పూల వాగు."తుంటరి కోతికి వచ్చినతంట" అనే కథలో పరిసరాలు వర్ణించిన విధానం అమితంగా ఆ కట్టుకుంటుంది.

వారు వర్ణించిన విధానం చూస్తుంటే పిల్లల సృజన స్థాయిని పెంచినట్టు, ఇమేజినేషన్ పవర్ పెంచుతున్నట్టుగా ఉంటుంది. పాత్రల విస్తృతి లేకుండా ప్రతి అంశము ప్రధానంగాను ప్రయోజనాత్మకంగానూ ఉంటుంది. ఈ కథలో సంక్షిప్తత ప్రధాన భూమికను పోషిస్తుంది.ఒకే అంశం లక్ష్యంగా ఉండి మొదటి నుంచి చివరి దాకా ఒకే ప్రదానాంశంగా కొనసాగుతుంది. ఈ కథలో పాత్రల మధ్య సంవాద చాతుర్యం ఈ కథకు మరింత బలం చేకూర్చింది. పాఠకుడి పై ప్రగాఢ ముద్ర వేసి వికాసానికి వివరణకి తోడ్పడినట్టుగా ఉంటుంది. ఇటు పాఠకుడిలో, అటు రచయితలో ఒకే భావం కదలాడుతుంది. స్వయం సమగ్రత ఈ కథలో మరింత బలాన్ని చేకూర్చింది. ఈ కథ విద్యార్థులలో కుసంస్కారాలు తొలగించి, వివేకవంతుని చేస్తుంది, సంస్కరిస్తుంది. విద్యార్థుల్లో ఓర్పు నేర్పించి ఉదాత్తమైన తీర్పునిస్తుంది. నేడు నాలుగు గోడల మధ్య రెండు అట్టముక్కల మధ్య నలుగుతున్న బాల్యాన్ని తొలగించి వారి మనోఫలకాలపై సద్బుద్ధిని లిఖిస్తుంది. మీడియా మోజులో పడి ఇంగ్లీష్ మీడియం క్రేజీ పెరిగి విద్యార్థులు స్వచ్ఛమైన ఆనందాన్ని కోల్పోతున్నారు. వారందరిని ఆకట్టుకునే కథలు ఈ పుస్తకం నిండా ఉంటాయి. పాత్రల మధ్య భావావేశం ప్రదర్శిస్తూనే సృజనావేశం తగ్గకుండా ఉంటుంది. కోతి, కుక్కల మధ్య వైరాన్ని అక్షరబద్ధం చేసిన తీరు చూస్తుంటే ఈ కధారచయిత అసామాన్య రచయితలా కనపడతాడు."పరుల కోసం..." అనే కథలో మానవత్వ ఆనవాళ్లు వెతికి పట్టమంటాడు ఈ కథా రచయిత. ఈ కథ అసాంతం కనుమరుగవుతున్న మనిషి జాడను వెతుకుతున్నట్టుగా ఉంటుంది. పల్లెటూరులో కుల పట్టింపు లేని అను





బంధాలను అక్షర బంధంతో మన ముందు ఉంచుతాడు. పరుల కోసం బతకడమే అసలైన మానవత్వం అని రాఘవయ్య పాత్ర ద్వారా ఈ ప్రపంచానికి తెలియజేస్తాడు. ఈ కథ చక్కని సంక్షిప్తత కలిగి ఉంటుంది. కొద్దిపాటి సంవాద చాతుర్యం ఉన్న అది కూడా మనసుకు హత్తుకునేలా ఉంటుంది. ఈ కథకు మరో లక్షణం ప్రభావాన్విత. ఈ కథ పాఠకుల హృదయాలపై బలమైన ముద్రనే వేస్తుంది అని ఖచ్చితంగా చెప్పవచ్చు. ప్రతి పాత్ర చక్కని కొలమానం కలిగి ఉంటుంది... నిండైన నిర్భరత కలిగి పాఠకుడిని ఇట్టే ఆకట్టుకుంటుంది.. డాడీ లకు దూరమై డాలర్లకు దగ్గరవుతున్న పరిస్థితిని గురించి హెచ్చరిస్తుంది. భారతీయ ధర్మబద్ధమైన జీవన విధానాన్ని అణువణువునా అక్షరబద్ధం చేస్తున్న ఈ కథా రచయిత తక్కువ నిడివితో నిండైన పరిపక్వతతో రచించడం ఈ కథా రచయితను బలమైన కథారచయితగా మన ముందు నిలబెడుతుంది. "సంతలో చంటోడు" 'అనే కథలో అంబపాలెం అనే గ్రామీణ నేపథ్యం తో సాగుతుంది

ఈ కథ కూడా పిల్లల్లో ఉన్న సృజన, సందర్భోచిత వాక్చాతుర్యం, ఈ రెండిటికి మించి సమాజంలో ఉండే మోసగాళ్ల నుండి తనను తాను కాపాడుకునే విధానం చక్కగా ఉంటుంది.ఈ కథలో ప్రతి పాత్ర చక్కని నిడివి ని కలిగి ఉండటం ఈ కథకు నిజమైన బలం.


ఈ కథలో సంవాద చాతుర్యం బలంగా పండుతుంది. ఈ కథ పాఠకుడిని రచయితకు మరింత దగ్గర చేస్తుంది.

> **పిల్లలతో మాట్లాడకపోవటం పెద్ద తప్పు కాదు గాని, అంతకంటే దురదృష్టకరమైన విషయం మరొకటి లేదు. బాల సాహిత్యంలో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని ఏర్పరచుకున్న బాల కథా రచయితలలో పుప్పాల కృష్ణమూర్తి ఒకరు. వారిది నిత్య నూతన నిర్మాణం. ప్రతిక్షణం పనిచేయటమే ఒక సృజన, అలాంటి సృజనావేశం ఉన్న రచయితలలో పుప్పాల కృష్ణమూర్తి ఒకరు. వారిది చిటికెన వేలా? చూపుడువేలా? అనేది ముఖ్యం కాదు.. భవిష్యత్ తరాలకు దారిచూపించే వేలు. తరాలు తయారు చేయడం అంటే తమాషా కాదంటారు గుంటూరు శేషేంద్ర శర్మ. పుప్పాల కృష్ణమూర్తి తన బాల సాహిత్యం తోనే భవిష్యత్ తరాలపై ప్రగాఢ ముద్ర వేస్తారు. వారి కలం నుంచి జాలువారిన కథా జల్లు రంగు పూల వాగు."తుంటరి కోతికి వచ్చినతంట" అనే కథలో పరిసరాలు వర్ణించిన విధానం అమితంగా ఆ కట్టుకుంటుంది.**

చక్కని నిర్భరత కలిగి ఒకే అంశ లక్ష్యంగా కొనసాగుతుంది. పాఠకుల మూర్తిమత్వంపై బలమైన ముద్రనే వేస్తుంది. ఈ కథలో పదాలు చిత్రాలుగా కళ్ళ ముందే కదలాడుతుంది. చక్కని పోషణ కలిగి బుద్ధి బలాన్ని పెంచుతుంది. ప్రతి కథ నిండైన విలువలతో సమాజాన్ని సంస్కరిస్తున్నట్టుగానే ఉంటుంది. సెల్ ఫోన్ యుగంలో సెల్ఫ్ రీడింగ్ పెంచే ఇలాంటి కథలు పాఠ్యపుస్తకాల్లో బోధిస్తే విలువలతో కూడిన విద్యను ప్రత్యేకంగా బోధించాల్సిన అవసరం ఉండదు. "వ్యాపార సూత్రం" అనే కథ ఆద్యంతం ఆకట్టుకుంటుంది. ఈ కథలో విలువల ఆవశ్యకతను వ్యాపార సూత్రమును, మాట్లాడే ప్రతి మాట యొక్క గొప్పదనాన్ని తెలియజెప్పే కథ. ఈ కథలో మూడు పాత్రలతో చెప్పదలుచుకున్న విషయాన్ని కథాత్మకంగా చెబుతాడు ఈ కథ రచయిత. అమ్మటానికి వస్తువులు ఉంటే సరిపోదు విలువలు ఉండాలని, వినయం ఉండాలని వాటిని వ్యాపారత్మకంగా మలుచుకొని మానవీయ కోణాన్ని ఆవిష్కరించాలంటారు.ప్రతి మాటపై పొదుపు, బుద్ధిపై అదుపు ఉండాలని తెలియజెప్పే కథ. మార్కెట్ పరిస్థితులను కనిపెట్టి వ్యాపారం చేస్తున్నావ్ సరే, మనుషుల తత్వం కనిపెట్టి కూడా వ్యాపారం చేయాలి అని చెప్పే వాక్యాలు వింటుంటే హృదయానందంగా ఉండి, విశాల తత్వాన్ని పెంచి, వ్యాపారాత్మకత సూత్రాన్ని గుట్టు విప్పినట్టుగా అనిపిస్తుంది. కిరాణ షాపులు నేడు విస్తరించి సూపర్ మార్కెట్లుగా, సూపర్ మార్కెట్లు విస్తరించి డి మార్ట్ గా, ఆన్లైన్ బిజినెస్లుగా నేటి రోజులలో విస్తరించిన మూల సూత్రాన్ని గుట్టు విప్పే కథ. గతంలో బాలల కోసం 15 పుస్తకాలను వెలువరించిన ఈ రచయిత, బాలసాహిత్యాన్నే శ్వాసగా కలాన్ని కదం తొక్కిస్తున్నాడు. "రంగు పూల వాగు" కథా పుస్తకంలో ఉన్న 19 కథలు అత్యంత ఆసక్తిగా కొన సాగుతాయి. ఈ కథా పుస్తకానికి పరిపక్వత నిండిన పదాలతో, పదునుగా ఉన్న వాక్యాలతో ముందుమాట రాసిన శిరంశెట్టి కాంతారావు మరింత ఆకర్షణ తీసుకొచ్చారు. ఈ రచయిత కథా ప్రపంచం గురించి తెలకపల్లి రవి, పి చంద్రశేఖర్ ఆజాద్, వి ఆర్ రాసాని, బాలోత్సవ్ రమేష్ బాబు చెప్పిన మాటలు ఈ పుస్తకానికి మరింత శోభను ఇచ్చాయి. ఆకర్షణీయమైన ముఖచిత్రాన్ని చిత్రించిన వారు కంచర్ల రామాచారి. ఈ పుస్తకానికి ఇన్నర్ ఆర్ట్ భాస్కరన్ కిషోర్, ఇన్నర్ హార్ట్ కు హత్తుకునేలా చిత్రించినారు. ప్రతి అక్షరంలో అమృతానందాన్ని, ప్రతి మాటలో మమకారాన్ని, ప్రతి వాక్యంలో వాయిద్య స్వరాలని పలికించిన "రంగు పూల వాగు " ప్రతి ఒక్కరికి హృదయాంతరాళాలలో ఉండవలసిన కథాగుచ్ఛం

భారతీయ కవిత

## రామా.. కనవేమిరా...



బతకంతా రెక్కలు ముక్కలు చేసుకుంటే పది మిగలవు
అసుంటిది నిన్ను దర్శించుకునుడే మహా భాగ్యమని
నీ కరుణకు పాత్రులమవుదామని
ఉన్నదాంట్లో జోరుగా సమర్పించుకుంటిమి
హుండీలో వేస్తే దేవుడు తీసుకుంటాడా?
దేవుడిని చేసింది మనుషులే కదా!
మా మట్టి బుర్రలకు తట్టలేదు
తప్పంతా మాదే...
ఇంటింటి నుండి ఇటుక,
ఊరూరు నుండి మట్టితో
నాణ్యత రాముడెరుగు
మందిరమైతే కన్నుల పండుగగా నిర్మాణం
చేస్తిరి
ఏమైంది?
మీ ఉత్తుత్తి భక్తికి
నకార పొల్లు రామ్ అయోధ్యను ఇడిసిండు
నీతిగా బతికే ప్రజలకు రాముడు పురాణ పురుషుడే...
గుండెలనే కొలువై ఉంటడు
మధ్యల నినాదమైనోల్లకు
జాతులను విడగొట్టే తురుపు ముక్కవుతడు
మర్యాదా పురుషోత్తముడిని అమర్యాదపర్చారుగదరా...
తన ఆస్తిని తాను రక్షించు కోలేని అశక్తుడిని చేశారు
సంతర్పణల లెక్కలు దేవుడు దిగివచ్చినా తేలవు
భక్తులకు జవాబుదారిగా లేని దైవత్వం
అగ్నిహోత్రంలో బూడిదైంది
మీ పాపం పండా...
గుడి కోసం ఎన్ని కథలు
ఓడెక్కదాకనే ఓడ మల్లప్ప
దిగినంక గుడిలో లింగాన్నే కాదు గుడినే మింగుతరు
రామ్ రామ్ అంటూనే హరామ్ పనులు
రాముడి పాలనల గిట్ల జరుగలేదురా...
అసలు ఇది రాముడు పుట్టిన దేశమేనారా..!

## నాలోకి నేనే....




నాలోకి నేనే వెళ్లి
వస్తుంటాను
నాకెలాంటి సమస్య
లేదు!
నా నుండి విడివడి నా
వైపు నేనే
చూసుకుంటాను
అంతా బాగానే
ఉంటుంది
నెరిసిన జుట్టు, కళ్లద్దాలు
ఆకర్షణీయంగానే
ఉంటాయి
వేసుకున్నదుస్తులు
మడతలు లేకుండా ఇస్త్రీ
చేయబడ్డాయి
దేహాన్నికప్పివుంచిన
చర్మంపై మడతలు
అనుభవాలకు సంకేతమై
నా అస్తిత్వపు జెండాను
ఎగురవేస్తున్నాయి...
ఐనా –
కనబడని సంకెళ్లు ఇంకా
నా చేతులను కట్టి
పడేసేవున్నాయి
పెదవుల పైన మౌనం,
కంటి నిండా విషాదం,
దూరమైన నిద్ర ..
నాకెలాంటి సమస్య
లేదు!
జైలు లాంటి గదిలో
బంధువులను కలిసే
స్వేఛ్ఛ వుంది
కొందరి సమాధులను
దర్శించే స్వాతంత్ర్యం
వుంది
మిత్రుల తల పైన
మొలిచిన కొమ్ములు
నన్నేమి బాధించవు
నాలుగు గోడల మధ్య
వదిలివేయబడిన
స్వేచ్ఛాపక్షిని
కనబడని గాయాలకు
చికిత్స లుంటాయా?
అనేక సందిగ్ధతలను
దాటుకొని నా అస్తిత్వం
రూపుదిద్దుకుంది
నాలోనే ప్రక తి,
పరిమళం, నాలోనే
నీడల చిత్రికలు
అవహేళనలు చేసిన
దుఃఖాల నుండి
ప్రవహించిన
విషాద నదులు
ముంచేసినా
త్యాగ గంగలో మునిగి
తేలిన ఆనందం నా
స్వంతం
మనిషిగా జన్మనిచ్చిన
స్త్రీతత్త్వంలోని
ఉదారత్వం

# సొంతగడ్డపైన్నే పరాయివాణ్ని

ఫరీద్ ఖాన్ హిందీలో రాసిన 'అపోంకే బీచ్ అజ్నబీ' అనే స్వీయాత్మక కథనంను జెర్రీ పింటో "Stranger in My Own Land: A Muslim in India after 2014" అని ఇంగ్లీషులోకి అనువదించగా, దానిని ప్రముఖ పాత్రికేయుడు ఎస్ వినయ్ కుమార్ "నా

> **దేశ ప్రయాణం ఏ వైపుగా సాగుతుందో తెలుసుకోవాలనే తపన ఉన్న ప్రతి ఒక్కరు చదువతగినది పుస్తకం. పుస్తకంలోని ప్రధాన బలం సామాన్య ముస్లింల జీవితంలోని రోజువారీ కష్టాల చిత్రణ. ఇది "మైక్రోకాస్మ్" అంటే సూక్ష్మ ప్రతిరూపం. ఒక వ్యక్తి జీవితం ద్వారా మొత్తం సమాజంలోని ఒక మత సమూహం అనుభవించే దుస్థితిని చూపడం. వ్యక్తిగత అనుభవాలు వ్యవస్థాగత సమస్యలకు ప్రతిబింబాలు. రచయిత ఎదుర్కొన్న ప్రతి అవమానం, ప్రతి నిరాకరణ, అవన్నీ వ్యవస్థ యొక్క లక్షణాలే తప్ప యాదృచ్ఛిక సంఘటనలు కావు. సాహిత్యం సమాజాన్ని విశ్లేషించడం ద్వారా కాకుండా సమాజాన్ని ప్రతిబింబించడం ద్వారా అర్థం చేసుకుంటుంది. ఇది కేవలం వ్యక్తిగత ఆత్మకథ కాదు; ముగిసిన కథ అంతకంటే కాదు. ఇది జరుగుతున్న కథ. ఇది ఫరీద్ ఖాన్ ఒక్కడి కథ కాదు, భారతదేశంలోని ముస్లిం మైనారిటీలు అనుభవించే వ్యవస్థాగత బహిష్కరణకు సజీవ సాక్ష్యం.2014 తర్వాతికాలంలో భారతదేశపు రాజకీయ వాతావరణంలో రచయిత తన స్వంత భూమిలోనే తనను తాను ఎలా "అపరిచితుడు"గా భావిస్తాడో వివరిస్తాడు.**


సొంత గడ్డపైనే నేనొక పరాయివాణ్ణి" అనే పేరుతో తెలుగులోకి అనువదించారు. దేశ ప్రయాణం ఏ వైపుగా సాగుతుందో తెలుసుకోవాలనే తపన ఉన్న ప్రతి ఒక్కరు చదువతగినది పుస్తకం. పుస్తకంలోని ప్రధాన బలం సామాన్య ముస్లింల జీవితంలోని రోజువారీ కష్టాల చిత్రణ. ఇది "మైక్రోకాస్మ్" అంటే సూక్ష్మ ప్రతిరూపం. ఒక వ్యక్తి జీవితం ద్వారా మొత్తం సమాజంలోని ఒక మత సమూహం అనుభవించే దుస్థితిని చూపడం. వ్యక్తిగత అనుభవాలు వ్యవస్థాగత సమస్యలకు ప్రతిబింబాలు. రచయిత ఎదుర్కొన్న ప్రతి అవమానం, ప్రతి నిరాకరణ, అవన్నీ వ్యవస్థ యొక్క లక్షణాలే తప్ప యాదృచ్ఛిక సంఘటనలు కావు. సాహిత్యం సమాజాన్ని విశ్లేషించడం ద్వారా కాకుండా సమాజాన్ని ప్రతిబింబించడం ద్వారా అర్థం చేసుకుంటుంది. ఇది కేవలం వ్యక్తిగత ఆత్మకథ కాదు; ముగిసిన కథ అంతకంటే కాదు. ఇది జరుగుతున్న కథ.ఇది ఫరీద్ ఖాన్ ఒక్కడి కథ కాదు, భారతదేశంలోని ముస్లిం మైనారిటీలు అనుభవించే వ్యవస్థాగత బహిష్కరణకు సజీవ సాక్ష్యం.2014 తర్వాతికాలంలో భారతదేశపు రాజకీయ వాతావరణంలో రచయిత తన స్వంత భూమిలోనే తనను తాను ఎలా "అపరిచితుడు"గా భావిస్తాడో వివరిస్తాడు. ఇది కేవలం మతపరమైన అసహనం గురించి వివరణ మాత్రమే కాదు, తమ ఆధిపత్యాన్ని నిలబెట్టుకోవడానికి, అణచివేతను సమర్థించే ఒక భావజాల వ్యవస్థ గురించి అవగాహనను కూడా తెలియజేస్తుంది. "ఎవరు భారతీయులో", ఏది భారతీయతో" నిర్వచించే అధికారం ఒక సమూహానికి మాత్రమే ఉంది, ఆ నిర్వచనానికి సరిపోని వారందరూ "బహిష్కృతులు" అవుతారు. ఫరీద్ ఖాన్ తనను తాను బిహారీ అని పిలుచుకోవడానికి ప్రయత్నించినప్పుడు, అతని స్నేహితుడు అసంకల్పితంగా "హిందువులు మాత్రమే బిహారీలు" అని చెప్పడం ద్వారా ఇది వ్యక్తమైంది. ఇది కేవలం వ్యక్తిగతంగా రచయితకు జరిగిన అవమానం కాదు, అతని స్నేహితుడి వ్యక్తిగత అభిప్రాయం కాదు, ఒక భావజాలపరమైన చర్య. ఇక్కడ "బిహారీ" అనే గుర్తింపు కూడా హిందూ మతంతో ముడిపెట్టబడింది, ముస్లింలకు ఆ గుర్తింపు నిరాకరించబడింది. అంటే ముస్లింలకు మత గుర్తింపు మినహా మరే గుర్తింపు ఉండటానికి వీల్లేదనేది వారి భావన.ఈ విధమైన ఆలోచనలను సమాజంలోని అన్ని స్థాయిలలో "ఇంగిత జ్ఞానం" (common sense) గా మార్చింది ఆధిపత్య వర్గం. పుస్తకం 2014ను ఒక కీలకమైన మలుపుగా పేర్కొంటుంది. 2014లో






రాజ్యాధికారాన్ని స్వాధీనం చేసుకున్న వారి హిందూత్వ భావజాల రాజకీయ ప్రాజెక్ట్ గా జరుగుతున్న పరిణామాలను అర్థం చేసుకోవాలి. ఈ ప్రాజెక్ట్ యొక్క ఉద్దేశ్యం ఆర్థిక సంబంధాలను పునర్నిర్వచించడం, అంటే సరళీకరణ, ప్రైవేటీకరణ ప్రక్రియ వేగంగా అమలు చేయడం. సామాజిక సంబంధాలను పునర్నిర్మించడం, అంటే కులం, మతం ఆధారిత గుర్తింపులను బలోపేతం చేయడం. ప్రతిఘటనను అణచివేయడం, అసమ్మతిని "దేశద్రోహం"గా ముద్రవేయడం. ఎనిమిది దశాబ్దాల క్రితం పాకిస్థాన్ అవలంబించిన విధానాలకు భిన్నంగా, ఉన్నతమైన ఆశయాలతో బయలుదేరిన మనం చివరికి హిందూత్వ ప్రాజెక్ట్ ఫలితంగా మరో పాకిస్తాన్ గా ఎలా మారుతున్నామో ఈ పుస్తకం చదివితే తెలుస్తుంది. ముస్లింలు నిరంతరం తమ దేశభక్తిని నిరూపించుకోవాల్సిన పరిస్థితి, లేదంటే "పాకిస్తాన్ వెళ్ళండి" అనే బెదిరింపు, ఇది సామ్రాజ్యవాద భావజాలం యొక్క పునరుత్పత్తి. ఇక్కడ ముస్లిం అనేది "ఇతరులు" (the Others) గా మాత్రమే కాదు అంతర్గత శత్రువుగా నిర్మించబడుతున్నారు, అందుకే వారి ఉనికే ప్రశ్నార్థకం! "పరాయీకరణ" (alienation) అనే భావనను కార్మికులు తమ శ్రమ ఫలితం నుండి విడిపోవడంగా మాత్రమే కాకుండా, మనిషి తన సారాంశం నుండి, తన సమాజం నుండి, తన స్వంత గుర్తింపు నుండి విడిపోవడంగా చూస్తాము.అయితే మనిషి తనను తానే గుర్తించ లేకపోవడం అనేది పరాయీకరణకు పరాకాష్ట. రచయిత హిందీలో ఉపయోగించిన "అపోంకే బీచ్ అజ్నబీ" అనే పద బంధం అందుకు అద్భుతమైన వ్యక్తీకరణ. పుస్తకంలో "మౌనాలు, మాటలు"లో రైలు ప్రయాణాల గురించి చేసిన వర్ణన ఒళ్ళు జలదరించేలా చేస్తుంది. రైలులో మొబైల్ ఫోన్ మోగినప్పుడు "సలాం" అని చెప్పలేని పరిస్థితి. ఇది చాలా చిన్న విషయంగా కనిపించ వచ్చు, కానీ రోజువారీ జీవితంలోని ప్రతి క్షణంలో తనను తాను బలవంతంగా సెన్సార్ చేసుకోవడం ఎంత బాధాకరమైనదో ఆలోచించండి. రచయిత భార్య ట్రైన్ లో ప్రయాణిస్తున్న సందర్భంగా తన చుట్టూ ఉన్న వాళ్ళ సంభాషణలు విని తన సహజమైన ఉనికిని, తన భాషను, తన ఆచారాలను కూడా దాచుకొని బిక్కు బిక్కు మంటూ రాత్రంతా రైలులో గడిపిన అవస్థ ఎంత వ్యధాభరితమో కదా! ఆమె లోలోన ఎంత దుఃఖించి ఉంటుంది. అయితే రోదించడానికైనా స్వేచ్ఛ ఉంది. అందుకు అభినందనలు. ఇంతకన్నా దౌర్భాగ్యం ఇంకేమైనా ఉంటుందా? తన స్నేహితుల నుండి "నీ పూర్వీకులంతా హిందువులే" అనే మాటలు వినడం అనేది ఏదో యదాలపంగా చేసిన సాధారణ సూత్రీకరణ కాదు, ఇది చరిత్రను తిరగరాసి, గుర్తింపును తుడిచివేసే వక్రీకరణ.తరతరాల కింద మీ తాత, ముత్తాతలు దళితులుగా, శూద్రులుగా మా కాళ్ళ కింద బతికిన వారే, మతం మారినంత మాత్రానా మాతో సమానంగా ఎలా అవుతారని? అలా కానివ్వమనే ఒక హెచ్చరిక ఇందులో నిగూఢంగా ఉంది. ఒక నిర్దిష్ట వర్గం యొక్క ప్రయోజనాలకు అనుగుణంగా చరిత్రను మార్చడంగా దీనిని అర్థం చేసుకోవచ్చు. ఈ పుస్తకంలో మతం యొక్క మరో కోణం గురించి కూడా వివరణ ఉంది.సాధారణంగా మతం ఆ మతాన్ని అవలంబించే వారిని అణిచి వేయడానికి సాధనంగా ఉపయోగపడుతుంది. కానీ ఈ పుస్తకంలో మతం అనేది అణచివేతకే పరిమితం కాదు, అణచివేతను సమర్థించే సాధనంగా కూడా మారిందనే అంశాన్ని ఎత్తి చూపింది. హిందూత్వ ప్రాజెక్ట్ విస్తృతంగా అమలులోకి వచ్చిన తర్వాత దేశంలో దళితులు, ఆదివాసీలు, మహిళలు, అణగారిన తరగతుల ప్రజలపై దాడులు, దౌర్జన్యాలు అనేక రెట్లు పెరిగిన విషయం మనం చూస్తూనే ఉన్నాము. ఇది సొంత అనుయాయులపై మత అణిచివేతకు నిదర్శనం అయితే, ముస్లింల "టోపీ, గడ్డం, రోజా ఐదు సార్లు నమాజ్, గోమాంసం, హిందువును పెళ్లి చేసుకోవడం" వంటి ప్రతి పనికీ కఠినమైన పర్యవేక్షణ. ఇక్కడ మతం అనేది వ్యక్తిగత విశ్వాసం కాకుండా ప్రజా పర్యవేక్షణలో ఉండే ఒక గుర్తింపుగా మారింది. ఇది "జీవన విధానం" (mode of life) పై ఆధిపత్య వర్గం విధించిన నియంత్రణగా, దాడులకు లభిస్తున్న సమర్థనగా ఉంది. మతం అణిచివేతను సమర్థించే సాధనంగా మారిందనేందుకు నిరూపణ.నసీరుద్దీన్ షా తన ముందుమాటలో అడిగిన ప్రశ్న "ఈ విషం ఎక్కడి నుండి వచ్చింది? విభజన సమయంలో నాటిన విద్వేషపు విత్తనాలు నెమ్మదిగా మొలకెత్తుతున్నాయా?" అనేది. మొలకెత్తడం కాదు వృక్షాలుగా మారి ఫలాలను అందిస్తున్నాయి. అదే ఈ విశ్లేషణకు సరైన ప్రారంభ బిందువు. విభజన అనేది కేవలం మతపరమైన విభజన కాదు, ఇది బూర్జువా వర్గాల మధ్య ప్రాంతాల విభజన, సామ్రాజ్యవాదం కుట్రపూరితంగా చేసిన ఒక రాజకీయ ఒప్పందం. దాని ఫలితంగా మైనారిటీలు నిరంతరం అనుమానం కింద జీవించాల్సి వస్తోంది. ఈ పుస్తకం "భారతీయ ముస్లిం అనుభవం"ను డాక్యుమెంట్ చేయడమే కాకుండా, "ఏమి జరుగుతుందో" చూసేందుకు మన కళ్లను తెరిపిస్తుంది. పుస్తకంలో పరిస్థితి వివరణ మాత్రమే కాదు, పరిస్థితిని మార్చడానికి, మౌనాన్ని ఛేదించడానికి, "పరాయి" అనే ముద్రను ధిక్కరించడానికి ఒక ఆహ్వానం కూడా ఉంది. సమస్య ఎంత చిన్నదైనా, పెద్దదైనా ఎదురునిలిచి పరిష్కరించుకోవడమే సరైన మార్గం తప్ప, పారిపోవడం పరిష్కారం కాదు.ఏ అణచివేత వ్యవస్థ అయినా దాని స్వంత వ్యతిరేకతను తానే సృష్టించుకుంటుంది.ఈ పుస్తకం కూడా ఆశను చిగురింపచేసే అలాంటి విషయాలను అందిస్తుంది. అవి ఎలాంటి వంటే "నిశ్శబ్దం మధ్యలో మాటను కనుగొనడం", "ఒంటరితనం మధ్యలో సమాజాన్ని కనుగొనడం". రెండు సంవత్సరాల తర్వాత పుస్తకం చివరలో చేర్చిన భాగములో 'వేకువ పొద్దు' కోసం ఎదురుచూసే ప్రతీకను ఎంచుకోవడం ద్వారా రచయిత ఈ ఆశావాహ దృక్పథాన్ని మరింత బలంగా ప్రదర్శించారు. నసీరుద్దీన్ షా చెప్పినట్లు "రాజ్యంలో ఏదో ఖచ్చితంగా కుళ్ళిపోతోంది..." ఈ కుళ్ళిపోవడాన్ని గుర్తించడమే మొదటి అడుగు, దాన్ని సరిచేయడానికి పోరాడటం తదుపరి అడుగు. ఆ పోరాటంలో ఫరీద్ ఖాన్ పుస్తకం ఒక ఆయుధం, అయితే అది మృదువైనది, కానీ పదునైనది.

## సనాతన ధర్మంలోని అధర్మం





గత కొంతకాలంగా చర్చలో ఉన్న విషయం ఇది. అనేకమంది, అనేక రకాలుగా సనాతన ధర్మాన్ని గూర్చి చెబుతూ ఉద్వేగపడుతున్నారు. వాస్తవంగా ఇలాంటి అంశాలు పూర్వం ధర్మప్రచారకులు, పీఠాధిపతులు చర్చించేవారు. బోధించేవారు. కానీ ఇప్పుడు అధికార రాజకీయ నాయకులు తెగ మాట్లాడేస్తున్నారు. ఆఖరికి ఈ సనాతన ధర్మ ఆచరణను చట్టబద్ధం కూడా చేస్తారేమోననే అనుమానం రోజురోజుకు పెరుగుతోంది. సనాతన ధర్మమంటే ఎంతో పవిత్రమైనదని, దీనిని ఎవరూ నిరాకరించవలదన్నీన్నూ నొక్కి వక్కాణిస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో సనాతన వాద చర్చలు ' శాస్త్రీయ దృక్పథం' పేరుతో ఒక 56 పేజీల వ్యాసాన్ని పుస్తకంగా తెచ్చారు రాజ్యసభ మాజీ సభ్యులు పెనుమల్లి మధుగారు. దీన్ని మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రం వారు ప్రచురించారు.పుస్తకం చాలా చిన్నది. కానీ అందులోని విషయం చాలాపెద్దది. సనాతన ధర్మాన్ని చెప్పుకుంటూ పోవటం చాలా తేలిక. కానీ ఆ ధర్మాన్నీ విప్పుకుంటూ పోవటం కష్టతరమైనదే. అనేకానేక ఉదాహరణలతో, ఊటంకింపులతో వాస్తవిక విషయాలతో చరిత్రలోకి వెళ్ళి, వర్తమానంలోకి వచ్చి, భవిష్యత్తును ఎరుకపరచటం చాలా సమర్థవంతంగా చేశారు. తాత్విక విషయాలను కూడా చాలా సులువుగా విడమరచి చెప్పారు. ధర్మం పేర ఎంత అధర్మం దాగి ఉందో వివరించారు. సనాతన ధర్మం అంటే మార్పుకు అతీతమైనదని, శాశ్వతమైనదని భావిస్తారు మత విశ్వాసకులు. ఆధునిక విజ్ఞానం ప్రకారం మార్పే శాశ్వతమైనది. శాశ్వితమైనదంటూ ఏదీ ఉండదు.సనాతన ధర్మం ప్రకారం నేర్చుకోవాల్సింది జ్ఞానం, ఆచరించాల్సింది . అందుకే సనాత ధర్మం అనేది వర్ణవ్యవస్థ మీద ఆధారపడి అసమానతలతో కూడుకున్నదిగా నిర్ధారణ చేశారు. వర్ణవ్యవస్థకు ఏం చెబుతారు వాళ్లు? బ్రహ్మ ముఖం నుండి బ్రాహ్మణులు, భుజాల నుండి క్షత్రియులు, తొడల నుండి వైశ్యులు, పాదాల నుండి శూద్రులు జన్మించారని. ఇక దళితులను గుర్తించనే లేదు. ఈ విధమైన విభజన బ్రహ్మయే సృష్టించాడు. కావున తిరుగులేదు. కర్మ సిద్ధాంతం కూడా సనాతన ధర్మఫలమే. ఈ రోజు నువ్వు అనుభవించే కష్టాలకు, వివక్షతలకు, దుఃఖానికి కారణం నీ పూర్వ జన్మలో నువ్వు చేసుకున్న పాపమని వివరించారు. ఇది ఎంత దారుణం. ఈ విషయం తేలికయినది కాదు. మంత్రాలకు పరిమితమైనదీ కాదు. సమాజంలోని మెజారిటీ ప్రజలను ఈ భావాలతో అణచివేసే దోపిడి కొనసాగించడం వారి లక్ష్యం. ఈ సిద్ధాంతం ప్రకారం మనిషి తాను న్యాయం కోసం, బాధలకు వ్యతిరేకంగా పోరాడటాన్ని నిషేధిస్తుంది. తన భవిత తన చేతిలో లేదని తేల్చి చెబుతుంది. ఈ ధర్మమే ప్రపంచంలో మన దేశాన్ని వెనకపడేట్లు చేసింది. ప్రజలను చీకట్లలో ముంచింది. వీటికి తోడు అనేక మూఢ విశ్వాసాలను పెంపొందించింది.

ముఖ్యంగా సమాజంలో సగభాగంగా ఉన్న స్త్రీలను తరతరాలుగా వివక్షతకు గురిచేస్తూనే ఉన్నది. సంప్రదాయాల పేరుతో స్త్రీని బలహీనురాలుగా చిత్రించింది. సతీసహగమనం, బాల్యవివాహాలు, కట్టుబాట్లను ఏర్పరిచింది. పురుషుడు యజమాని, స్త్రీ బానిసగా సమాజ అంతరాలకూ ధర్మం అని పేరు పెట్టింది. అంతే కాదు, స్త్రీల వేదాధ్యయనాన్ని నిషేధించారు. విద్యనూ దూరం చేసి ఏడేండ్లకే పెండ్లి చేసి పంపారు. ఇప్పుడే మోస్త్రీలను సరుకును చేసి నిలబెట్టారు. ఇలాంటి వాటికి వ్యతిరేకంగా ఆనాటి భక్తి ఉద్యమకారులు సంస్కరణలు చేపట్టారు. మనుషుల్ని విభజించిన సనాతన ధర్మంపై తిరుగుబాట్లు చేశారు. దేవుడు ఒక్కడే అని అన్నమాచార్యుడు, కబీర్‌దాస్, రవిదాస్ ఎంతో మంది చేసిన బోధనను సందర్భానుసారం గుర్తు చేస్తారు. ప్రపంచ ఆధ్యాత్మిక సదస్సులో హిందూ మత ప్రత్యేకతపై ప్రసంగించిన స్వామీ వివేకానంద కూడా సనాతన ధర్మంలోని మూఢ విశ్వాసాలను, స్త్రీ అణచివేతను అనాగరిక ధర్మమని తిరస్కరించిన ఘటనలను పొందుపరిచారు. భారతదేశంలో జ్యోతిబాపూలే, సావిత్రాబాయి పూలేలు ఆరంభించిన పునరుజ్జీవన వికాసాన్ని, పెరియార్ రామస్వామి, కందుకూరి వీరేశలింగం శాస్త్రీయ దక్పథం కలిగివున్న వారసత్వాన్ని గుర్తుచేస్తూ లోకాయుతులు, చార్వాకులు, బౌద్ధం, జైనం ఈ నేలన ఉందని, దాని కొనసాగింపులో విజ్ఞానం పెంపొందిందని చాలా సూక్ష్మంగా వివరించారు. , నేడు రాజకీయ ఆధిపత్యానికి ప్రయత్నిస్తున్నారని, కొన్ని వందల, వేల యేండ్ల నుండి కలసిమెలసి ఉన్న ప్రజల మధ్య మత విధ్వంసాలు సృష్టిస్తున్నారన్న విషయాన్ని మధు చెబుతూ వర్తమానంలోకి తీసుకొస్తారు. అనేక విషయాలను అధ్యయనం చేయటానికి ఈ పుస్తకం ప్రేరణ కలిగిస్తుంది. ముఖ్యంగా నేటి యువత ఈ చర్చను చదవాలి. కళా, సంగీత, సాహిత్య రూపాలలో మన మెదళ్లపై ఎంతటి అశాస్త్రీయతలను ధర్మం పేరిట నింపుతున్నారో వివరిస్తుంది ఈ పుస్తకం. అనేక వాదాలతో, తిరోగమన నినాదాలు ముందుకు వస్తున్న తరుణంలో వాళ్లు చెబుతున్న సనాతన ధర్మంలోని అధర్మం ఎంతో తెలుసుకోవాలి.



# జాతీయం-అంతర్జాతీయం





## డ్రగ్స్ రహిత భారతే మా లక్ష్యం

- ప్రధాని మోడీ ఉద్ఘాటన

**న్యూఢిల్లీ, ఆగస్టు 02 (ఎ.ఎం.ఎస్):** దేశాన్ని మాదకద్రవ్యాల రహితంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రధాని నరేంద్ర మోడీ 'నశా ముక్త్ యువ ఫర్ వికసిత్ భారత్ సంకల్ప్ అభియాన్'ను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రారంభించారు.
డ్రగ్స్ రహిత యువతే వికసిత్ భారత్‌కు నిజమైన శక్తి అని ఆయన పేర్కొన్నారు. రాబోయే 100 వారాల పాటు ప్రతి ఆదివారం దేశవ్యాప్తంగా ప్రజల భాగస్వామ్యంతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

ఈ కార్యక్రమంలో భాగంగా దేశవ్యాప్తంగా 10 వేలకుపైగా కేంద్రాల్లో కోటి మందికి పైగా యువత డ్రగ్స్‌కు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేశారు. మత్తు పదార్థాల నిర్మూలనలో యువత కీలక పాత్ర పోషించాలని ప్రధాని పిలుపునిచ్చారు.

## అమెరికాలో మరోసారి కాల్పుల కలకలం

- రెస్టారెంట్ లోపల ఘటన
- కాల్పులకు తెగబడిన దుండగుడు కూడా మృతి



**వాషింగ్టన్, ఆగస్టు 02 :** అమెరికాలో మరోసారి తుపాకి గర్జించింది. వాయవ్య రాష్ట్రమైన ఇదాహోలో శనివారం జరిగిన కాల్పుల ఘటనలో ముగ్గురు ప్రాణాలు కోల్పోగా, మరో ఇద్దరు గాయపడ్డారు. ట్విన్ ఫాల్స్ నగరంలోని ప్రముఖ 'ఇన్‌ఎన్‌అవుట్' రెస్టారెంట్ ప్రాంతంలో ఈ దారుణం చోటుచేసుకుంది. స్థానిక కాలమానం ప్రకారం, శనివారం మధ్యాహ్నం 2:30 గంటల సమయంలో రెస్టారెంట్ లోపల కాల్పులు ప్రారంభమైనట్లు అధికారులు తెలిపారు.ఈ ఘటనపై ట్విన్ ఫాల్స్ పోలీస్ చీఫ్ మాథ్యూ హిక్స్ శనివారం రాత్రి మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఈ కాల్పుల్లో మరణాలు సంభవించాయని ధ్రువీకరించిన ఆయన, గాయపడిన పలువురిని స్థానిక ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. కాల్పులకు తెగబడిన అనుమానిత దుండగుడు కూడా మరణించినట్లు హిక్స్ ప్రకటించారు. అయితే, నిందితుడు ఎలా చనిపోయాడనే వివరాలు వెల్లడించలేదు. "మేము నిందితుడి గుర్తింపు, దాడి వెనుక ఉన్న ఉద్దేశాన్ని తెలుసుకునేందుకు ప్రయత్నిస్తున్నాం" అని ఆయన వివరించారు. కాల్పుల సమాచారం అందిన వెంటనే పోలీసులు, సహాయక బృందాలు ఘటనా స్థలానికి చేరుకున్నాయి.

ముందుజాగ్రత్త చర్యగా, సమీపంలోని వంతెన సహా పలు రోడ్లను మూసివేసి, ప్రజలు ఆ ప్రాంతానికి దూరంగా ఉండాలని సూచించారు. గత నెలలో కూడా ఇలాంటి ఘటనే సియాటిల్‌లో జరిగింది. ఓ ఫుడ్ ఫెస్టివల్‌లో జరిగిన కాల్పుల్లో ఇద్దరు మరణించగా, ఐదుగురు గాయపడ్డారు.

## రష్యాలో బాంబు పేలుడు

- ముగ్గురు మరణం
- 21 మందికి గాయాలు
- పేలుడుకు ఒక మహిళే కారణం



**మాస్కో, ఆగస్టు 02:** రష్యా రాజధాని మాస్కోలో శనివారం సాయంత్రం జరిగిన బాంబు పేలుడులో ముగ్గురు మరణించగా, కనీసం 21 మంది గాయపడ్డారు. స్వయంగా తయారు చేసిన బాంబును తీసుకువచ్చిన గుర్తుతెలియని మహిళతో పాటు మరో ఇద్దరు ఈ ఘటనలో ప్రాణాలు కోల్పోయారు. మాస్కో నగరంలోని అత్యంత రద్దీ ప్రాంతమైన కుద్రిన్‌స్కయా స్క్వేర్‌లోని ఓ చారిత్రక భవనంలో ఉన్న బాల్జి రోస్సీ అనే ఇటాలియన్ రెస్టారెంట్ వెలుపల స్థానిక కాలమానం ప్రకారం రాత్రి 8 గంటల సమయంలో ఈ పేలుడు సంభవించింది. రష్యా ఉగ్రవాద నిరోధక కమిటీ వెల్లడించిన వివరాల ప్రకారం.. బాంబుతో వచ్చిన ఓ మహిళ రెస్టారెంట్‌లోకి ప్రవేశించేందుకు ప్రయత్నించింది. అయితే, అక్కడున్న సెక్యూరిటీ గార్డు ఆమెను అడ్డుకున్నారు. కొద్ది క్షణాల్లోనే ఆమె వద్ద ఉన్న బాంబు పేలింది. ఈ ఘటనలో ఆ మహిళ, సెక్యూరిటీ గార్డు, రెస్టారెంట్‌లోని ఒక కస్టమర్ అక్కడికక్కడే మరణించారు. పేలుడు ధాటికి 21 మందికి పైగా తీవ్ర గాయాలపాలయ్యారని పోలీసులు తెలిపారు. సమాచారం అందుకున్న వెంటనే అత్యవసర సేవా బృందాలు, సాయుధ బలగాలు సంఘటనా స్థలానికి చేరుకుని ఆ ప్రాంతాన్ని తమ ఆధీనంలోకి తీసుకున్నాయి. క్షతగాత్రులను సమీప ఆసుపత్రులకు తరలించారు. అయితే, ఈ దాడి వెనుక ఎవరున్నారనే విషయాన్ని అధికారులు ఇంకా ప్రకటించలేదు. మృతుల వివరాలను కూడా గోప్యంగా ఉంచారు.

## భోజనం పెట్టటమే తప్పా?

- పోలీసులకు మహ్మద్ జునైద్ సూటి ప్రశ్న



**న్యూఢిల్లీ, ఆగస్టు 02 (ఎ.ఎం.ఎస్):** జంతర్ మంతర్ లో ఆందోళన చేసిన విద్యార్థులకు భోజనం అందించడమే తప్పా? అంటూ పోలీసుల వేధింపులు ఎదుర్కొన్న మహమ్మద్ జునైద్ అన్నారు. ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద జరిగిన విద్యార్థి ఆందోళనలో పాల్గొన్న విద్యార్థులకు ఫుడ్ పంపిణీ చేసినందుకు పోలీసుల వేధింపులకు గురైన మహమ్మద్ జునైద్ శనివారం హెచ్‌కెఎస్ సుర్జిత్ భవన్‌కు చేరుకున్నారు. ఆయనకు సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు ఆర్. అరుణ్‌కుమార్, రాజ్యసభ ఎంపీ వి. శివదాసన్, ఎస్ఎఫ్ఐ అఖిల భారత సహాయ కార్యదర్శి, ఢిల్లీ రాష్ట్ర కార్యదర్శి ఐషి ఘోష్, రాష్ట్ర అధ్యక్షుడు సూరజ్ ఎలామన్, సహాయ కార్యదర్శి మెహినా ఫాతిమా, రాష్ట్ర కమిటీ సభ్యులు అనిల్ సేతుమాధవన్, సఖి జునైద్‌కు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సఫ్దర్ హష్మీపై సుధాన్‌షా దేశ్‌పాండే రచించిన 'హల్లా బోల్' అనే పుస్తకాన్ని జునైద్‌కు శివదాసన్, ఐషిలు అందజేశారు. ఈ సందర్భంగా మహ్మద్ జునైద్ మాట్లాడుతూ " ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిరవధిక ఆందోళన ప్రారంభమైనప్పటి నుంచి విద్యార్థులకు ఆహారం అందిస్తున్నా. దీన్ని దృష్టిలో పెట్టుకుని పోలీసులు ఎటువంటి కారణం లేకుండా నన్ను, నా కుటుంబాన్ని అదుపులోకి తీసుకున్నారు. రోజంతా జైలులో ఉంచారు. విద్యార్థులకు భోజనం అందించడానికి డబ్బులు ఎక్కడి నుంచి వచ్చాయని పోలీసులు ప్రశ్నించారు. ఆ తర్వాత నా కళ్లకు గంతలు కట్టి ఉత్తరాఖండ్‌కు తీసుకెళ్లి విడుదల చేశారు. సుమారు ఆరు గంటల పాటు కళ్లకు గంతలతోనే నేను ప్రయాణించాల్సి వచ్చింది. పోలీసులు నన్ను అరెస్టు చేసిన సమయంలో కుక్క కాటుకు ఢిల్లీలోని ఆర్ఎంఎల్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నా" అని జునైద్ తెలిపారు.

## అణుశక్తిని భారీగా పెంచటమే కేంద్రం లక్ష్యం

- అయితే రేడియో ధార్మికతపై సర్వత్రా ఆందోళనలు
- పరిమిత సమాచారమే!
- శాశ్వత వ్యర్థాల నిర్వహణపై స్పష్టత కరువు
- సవాలుగా రేడియోధార్మిక వ్యర్థాల నిల్వ



**న్యూఢిల్లీ, ఆగస్టు 02 (ఎ.ఎం.ఎస్) :** దేశంలో అణుశక్తి ఉత్పత్తిని భారీగా పెంచాలని మోడీ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నది. అయితే ఈ ప్రక్రియలో ఏర్పడే రేడియోధార్మిక వ్యర్థాల సురక్షిత నిర్వహణపై ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. అణు విద్యుత్‌ను పరిశుభ్రమైన ఇంధనంగా ప్రచారం చేస్తున్న కేంద్రం.. దాని వల్ల ఉత్పత్తయ్యే ప్రమాదకర వ్యర్థాల దీర్ఘకాల నిర్వహణ, భద్రత, పారదర్శకతపై ప్రజలకు తగిన స్థాయిలో సమాచారం అందించడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో పార్లమెంట్‌లో అణుశక్తి శాఖ వెల్లడించిన వివరాలు దేశంలో అణు వ్యర్థాల పరిమాణం, వాటి నిర్వహణపై మరోసారి చర్చకు దారితీశాయి.కేంద్ర అణుశక్తి శాఖ (డీఏఈ) పార్లమెంట్‌లో తెలిపిన వివరాల ప్రకారం... దేశంలోని అణు విద్యుత్ కేంద్రాలు ప్రతి మెగావాట్ విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యానికి సంవత్సరానికి సగటున 0.15 క్యూబిక్ మీటర్ల (దాదాపు 150 లీటర్లు) రేడియోధార్మిక ఘన వ్యర్థాన్ని ఉత్పత్తి చేస్తున్నాయి. ఇందులో ప్లాంట్లు పనిచేసే సమయంలోనూ, వాటి సేవా కాలం పూర్తయిన తర్వాత వాటిని తొలగించే డీకమీషనింగ్ ప్రక్రియలోనూ ఏర్పడే వ్యర్థాలు ఉంటాయి. ఈ వ్యర్థాల వివరాలను అటామిక్ ఎనర్జీ రెగ్యులేటరీ బోర్డు (ఏఈఆర్‌బీ) వద్ద నమోదు చేస్తున్నామని ప్రభుత్వం తెలిపినప్పటికీ... వాటి భద్రత, పర్యావరణ ప్రభావంపై ప్రజలకు అందుబాటులో ఉండే సమాచారం పరిమితంగానే ఉందని నిపుణులు సూచిస్తున్నారు.ఫిన్లాండ్ ఇప్పటికే భూమికి 430 మీటర్ల లోతులో 'ఒంకాలో' పేరుతో ప్రపంచంలోనే తొలి శాశ్వత అణు వ్యర్థాల నిల్వ కేంద్రాన్ని ఏర్పాటు చేసింది. అమెరికా కూడా వినియోగించిన ఇంధనాన్ని ప్రత్యేక కూలింగ్ పూల్స్, డ్రై క్యాస్క్‌లలో భద్రపరుస్తోంది. భారత్ మాత్రం అణుశక్తి విస్తరణను వేగవంతం చేస్తున్నప్పటికీ.. శాశ్వత వ్యర్థాల నిర్వహణపై భవిష్యత్ కార్యాచరణను మరింత స్పష్టంగా ప్రజల ముందుంచాల్సిన అవసరం ఉందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. విద్యుత్ ఉత్పత్తి పెంపుపై మాత్రమే కాకుండా.. రేడియోధార్మిక వ్యర్థాల భద్రత, పర్యావరణ పరిరక్షణ, ప్రజారోగ్యంపై దీర్ఘకాల ప్రభావాలను కూడా సమాన ప్రాధాన్యంతో పరిగణించాల్సిన బాధ్యత కేంద్రంపై ఉందని పర్యావరణవేత్తలు అంటున్నారు. అణుశక్తి విస్తరణ విజయవంతం కావాలంటే విద్యుత్ ఉత్పత్తి మాత్రమే కాదనీ, వ్యర్థాల నిర్వహణలోనూ పూర్తి పారదర్శకత, శాస్త్రీయ ప్రమాణాలు, ప్రజల విశ్వాసం అత్యంత కీలకమని వారు సూచిస్తున్నారు.అణు విద్యుత్ కేంద్రాల్లో వాయు, ద్రవ, ఘన రూపాల్లో రేడియోధార్మిక వ్యర్థాలు ఉత్పత్తి అవుతాయి. వాయు, ద్రవ వ్యర్థాలను ప్రత్యేక శుద్ధి అనంతరం నియంత్రణ ప్రమాణాల మేరకు విడుదల చేస్తామనీ,

ఘన వ్యర్థాలను రాతి గోడల కందకాలు, బలమైన కాంక్రీట్ నిర్మాణాలు వంటి ప్రత్యేక సౌకర్యాల్లో నిల్వ చేస్తామని ప్రభుత్వం తెలిపింది. అయితే దేశంలో అణుశక్తి సామర్థ్యాన్ని వేగంగా విస్తరిస్తున్న నేపథ్యంలో... ఈ వ్యర్థాల శాశ్వత నిర్వహణకు ఎంత మేర సిద్ధంగా ఉన్నామనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. ప్రస్తుతం భారత్ వినియోగించిన అణు ఇంధనాన్ని రీప్రాసెసింగ్ చేసి యురేనియం, ప్లూటోనియంను తిరిగి వినియోగించే విధానాన్ని అనుసరిస్తున్నప్పటికీ.. మిగిలిపోయే అధిక రేడియోధార్మిక వ్యర్థాల నిల్వ దీర్ఘకాల సవాలుగానే మిగులుతోందని ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.



## ఇరాన్‌పై దాడి వాయిదా

- అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వెల్లడి

**వాషింగ్టన్, ఆగస్టు 02:** ఇరాన్‌పై దాడిని తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించారు.
టెహ్రాన్, కొన్ని మధ్యప్రాచ్య దేశాల అభ్యర్థనల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. హార్ముజ్ జలసంధిని తిరిగి తెరవడం, ఇరాన్ అణు ముప్పును తొలగించే ఒప్పందంపై అంగీకారం కుదిరిందని ట్రంప్ పేర్కొన్నారు. ఈ నిర్ణయంలో అమెరికాతో పాటు ఇజ్రాయెల్ కూడా ఉందని,
సౌదీ అరేబియా యువరాజు కూడా సంయమనం పాటించాలని విజ్ఞప్తి చేసినట్లు కథనాలు వస్తున్నాయి.

## జెన్ జీ ఉద్యోగులపై సంస్థల భిన్న వైఖరి



- సోషల్ మీడియాతో చిక్కులు
- కార్పొరేట్ ప్రపంచంలో కొత్త సవాల్
- నైపుణ్యాలే ముఖ్యం... కానీ...
- కంపెనీల్లో ప్రత్యేక 'ప్రొటెస్ట్ పాలసీ' ఉందా?

**న్యూఢిల్లీ, ఆగస్టు 02 (ఎ.ఎం.ఎస్) :** ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద రోడ్డుపై నినాదాలు ఆగిపోయినంత మాత్రాన నిరసన ఆగిపోలేదు. మరుసటి రోజు ఉదయం కార్యాలయాలకు వెళ్లిన తర్వాతే చాలా మంది యువ ఉద్యోగులకు అసలు పరీక్ష మొదలైంది. ఇటీవల దేశవ్యాప్తంగా జరిగిన పరీక్షా వ్యవస్థ సంస్కరణల కోసం చేపట్టిన నిరసనల్లో పాల్గొన్న జెన్‌జీ విద్యార్థులు, యువ ఉద్యోగులు తిరిగి కాలేజీలకు వెళ్లినప్పుడు, విధుల్లో చేరినప్పుడు కొందరికి ప్రశంసలు లభించగా, మరికొందరు అనుమానాలు, పరోక్ష హెచ్చరికలు, మేనేజర్ల 'లెక్చర్లు' ఎదుర్కొన్నారు. ఈ పరిస్థితి భారత కార్పొరేట్ రంగంలో ఉద్యోగి వ్యక్తిగత అభిప్రాయాలు, పౌరస్వేచ్ఛ, సంస్థల ప్రతిష్ఠ మధ్య కొత్త చర్చకు తెరలేపుతోంది.

ఢిల్లీలోని జంతర్‌మంతర్‌లో వేలాది మంది విద్యార్థులు, యువ ఉద్యోగులు పరీక్షా వ్యవస్థలో సమూల మార్పులు కోరుతూ మోడీ సర్కారుకు వ్యతిరేకంగా వారాల తరబడి ఆందోళనలు నిర్వహించారు. ఇందుకోసం కొందరు ప్రత్యేకంగా సెలవులు తీసుకుని వచ్చారు. మరికొందరు ఇతర రాష్ట్రాల నుంచి ప్రత్యేకంగా ప్రయాణించి వచ్చి మరీ నిరసనల్లో పాల్గొన్నారు. . ఇంత వరకు బాగానే ఉన్నా.. ఉద్యమం ముగించుకొని అందరూ తమ తమ ఉద్యోగాలు, కళాశాలలకు తిరిగి వెళ్లిన తర్వాత వారికి వేర్వేరు అనుభవాలు ఎదురయ్యాయి. గురుగ్రామ్‌లోని ఓ ప్రకటన సంస్థలో పనిచేస్తున్న దీపాలి కపూర్ మాట్లాడుతూ... "నిరసన ఎలా జరిగిందని ఎవరూ అడగలేదు. 'దేశాన్ని మార్చేసి వచ్చావా?' అంటూ మేనేజర్ నవ్వుతూ అన్నారు. మేనేజర్ మాటలతో సహోద్యోగులు, సిబ్బంది అందరూ నవ్వారు. నేనూ నవ్వాల్సి వచ్చింది. కానీ మేనేజర్ చేసిన ఆ వ్యాఖ్య వెనుక నన్ను ఎద్దేవా చేసే భావన ఉందని అర్థమైంది" అని తెలిపింది. జంతర్‌మంతర్ నిరసనల్లోనే పాల్గొన్న ఘజియాబాద్‌కు చెందిన మార్కెటింగ్ ఉద్యోగి దీక్షా శర్మకు మాత్రం ఇందుకు భిన్నమైన అనుభవం ఎదురైంది. సహోద్యోగులు ఆమెను అభినందించడమే కాకుండా.. సమాజ సమస్యలపై యువత స్పందించడం అభినందనీయమని సీనియర్ అధికారులు ప్రశంసించినట్లు తెలిపింది. మరోవైపు గురుగ్రామ్‌కు చెందిన ఓ సేల్స్ ఉద్యోగిని మాట్లాడుతూ.. "నాపై క్రమశిక్షణ చర్యలు తీసుకోలేదు. కానీ రాజకీయాలకు దూరంగా ఉండాలని మేనేజర్ 20 నిమిషాల పాటు లెక్చర్ ఇచ్చారు. అది నాకు ఒక శిక్ష కంటే ఎక్కువగా అనిపించింది" అని వివరించింది. , యువ ఉద్యోగులు పరీక్షా వ్యవస్థలో సమూల మార్పులు కోరుతూ మోడీ సర్కారుకు వ్యతిరేకంగా వారాల తరబడి ఆందోళనలు నిర్వహించారు. ఇందుకోసం కొందరు ప్రత్యేకంగా సెలవులు తీసుకుని వచ్చారు. మరికొందరు ఇతర రాష్ట్రాల నుంచి ప్రత్యేకంగా ప్రయాణించి వచ్చి మరీ నిరసనల్లో పాల్గొన్నారు. ఎట్టకేలకు మోడీ ప్రభుత్వాన్ని మోకాళ్లపై నిలుచోబెట్టారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాను సాధించారు.

గతంలో ఉద్యోగులు కార్యాలయం బయట ఏమి చేస్తారో సంస్థలకు పెద్దగా తెలియదు. కానీ ఇప్పుడు సోషల్ మీడియా కారణంగా ప్రతి ఫోటో, ప్రతి ట్వీట్, ప్రతి రీల్, ప్రతి ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్ ఉద్యోగి డిజిటల్ గుర్తింపులో భాగమవుతోంది. చాలా మంది యువ ఉద్యోగులకు నిరసనల్లో పాల్గొనడం ప్రజాస్వామ్యంలో తమ బాధ్యతగా కనిపిస్తుండగా.. కొందరు యాజమాన్యాలు మాత్రం అలాంటి పోస్టులను చూసి ఉద్యోగి సంస్థకు భవిష్యత్తులో సమస్యలు తెస్తాడా? అనే కోణంలో పరిశీలిస్తున్నాయి. దీంతో సోషల్ మీడియాపై మరింత నిఘాను పెంచుతున్నాయి. ఈ చర్చ కేవలం ఒక నిరసన ఉద్యమానికి మాత్రమే పరిమితం కాదు. కార్యాలయంలో ఉద్యోగి అయినంత మాత్రాన పౌరుడిగా స్పందించకూడదని చెప్పలేమనీ, అలాగే తన అభిప్రాయాన్ని వ్యక్తం చేసినంత మాత్రాన ఉద్యోగిగా బాధ్యతల నుంచి తప్పించలేమని విశ్లేషకులు చెప్తున్నారు. అయితే యువత తమ వ్యక్తిగత అభిప్రాయాలను సోషల్ మీడియా ద్వారా బహిరంగంగా వ్యక్తం చేస్తున్న ఈ కాలంలో సంస్థలు అలాంటి ఉద్యోగులను సామాజిక స్పృహ ఉన్న వ్యక్తులుగా చూస్తాయా? లేక సంస్థకు ప్రమాదంగా భావిస్తాయా? అనే ప్రశ్న కార్పొరేట్ ప్రపంచం ముందున్న కొత్త సవాలుగా మారిందని నిపుణులు అభిప్రా యపడుతున్నారు. ,
సీఈఓ అనిల్ అగర్వాల్ ప్రకారం... నియామకాల సమయంలో అభ్యర్థి వ్యక్తిగత రాజకీయ అభిప్రాయాలు, సామాజిక ఉద్యమాల్లో పాల్గొనడం వంటి విషయాల కంటే సంస్థలు ప్రధానంగా నైపుణ్యాలు, అనుభవం, పనితీరును పరిగణనలోకి తీసుకుంటాయని చెప్పారు. అయితే అభ్యర్థి సోషల్ మీడియా ఖాతాలను పరిశీలించడం ఇప్పుడు సాధారణ ప్రక్రియగా మారిందని ఆయన అంగీకరించారు. ఉద్యమాల్లో పాల్గొన్నాడనే కారణంతో కాకపోయినా, ఆయన స్వభావం, వ్యవహారశైలి గురించి నియామక బృందం ఒక అభిప్రాయాన్ని ఏర్పర్చుకునే అవకాశం ఉంటుందని చెప్పారు. హెచ్ఆర్ నిపుణుల ప్రకారం... చాలా సంస్థల్లో నిరసనల్లో పాల్గొనడాన్ని నేరుగా నిషేధించే ప్రత్యేక విధానం ఉండదు. అయితే ఉద్యోగ నియమావళి (కోడ్ ఆఫ్ కండక్ట్), సోషల్ మీడియా పాలసీ, నైతిక మార్గదర్శకాల ఆధారంగా ఉద్యోగుల ప్రవర్తనను పరిశీలిస్తుంటారు. ఉద్యోగులు తమ వ్యక్తిగత అభిప్రాయాలను వ్యక్తం చేయవచ్చని, అయితే వాటిని కంపెనీ అధికారిక అభిప్రాయాలుగా చూపకూడదని, సంస్థ లోగో, బ్రాండ్‌ను దుర్వినియోగం చేయకూడదని ఆ నిబంధనలు స్పష్టం చేస్తాయి.

## ఇండోనేషియాలో ఘోర ప్రమాదం

- ఫెర్రీకి మంటలు
- ఐదుగురు దుర్మరణం
- 41 మందికి తీవ్ర గాయాలు



**మదురా, ఆగస్టు 02:** ఇండోనేషియాలో ఆదివారం ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. మదురా ద్వీపంలో ఓ ఫెర్రీకి మంటలు అంటుకుని, కనీసం ఐదుగురు ప్రాణాలు కోల్పోగా.. మరో 41 మంది గల్లంతయ్యారు. ప్రమాద సమయానికి ఫెర్రిలో 270 మందికిపైగా ఉన్నట్టు అధికారులు తెలిపారు. తూర్పు జావా ప్రావిన్సులు సురబయలోని తంజుంగ్ పెరాక్ రేవు నుంచి దక్షిణ సులవేసిలోని మకాసర్‌కు ఫెర్రీ వెళ్తుండగా ఈ దుర్ఘటన చోటుచేసుకుందని అధికారులు తెలిపారు. ఆదివారం ఉదయం పోర్టు నుంచి ఫెర్రీ ప్రయాణం మొదలైన కొన్ని గంటల తర్వాత మంటలు చెలరేగినట్లు కెప్టెన్ సమాచారం అందించారని.. కొద్దిసేపటికే దానితో సంబంధాలు తెగిపోయాయని అధికారులు చెప్పారు.

ఈ ఘటన గురించి సమాచారం అందుకున్న వెంటనే రెస్క్యూ టీమ్‌లు రంగంలోకి దిగి సహాయక చర్యలు ప్రారంభించాయి. ఇప్పటి వరకు మొత్తం 225 మంది రక్షించినట్టు అధికారులు వెల్లడించారు. కాగా, ఘటనకు సంబంధించిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ప్రయాణికులు ఫెర్రీ ముందు భాగానికి వచ్చి.. సాయం కోసం హాహాకారాలు చేస్తున్నారు. లైఫ్ జాకెట్లు ధరించిన ప్రయాణికులు నౌకకు ఒక వైపున గుమిగూడి ఉండగా, కొందరు నౌక నుంచి నీటిలోకి దూకుతున్న దృశ్యాలు వీడియోలో కనిపిస్తున్నాయి.

## మొరాకో నుంచి స్పెయిన్‌లోకి

- సముద్రాన్ని ఈదుకుంటూ వేలాది మంది చొరబాటు
- అంతర్గత భద్రతా వ్యవహారాల శాఖ వెల్లడి

**సెయూట, ఆగస్టు 02:** సముద్రాన్ని ఈదుకుంటూ వేలాది మంది మొరాకో నుంచి స్పెయిన్‌లోకి చొరబడటం కలకలం సృష్టించింది. ఈ ప్రయత్నంలో 19 మందికిపైగా వలసదారులు కోల్పోయారు. మొరాకో నుంచి ఒక్కసారిగా స్పెయిన్ సరిహద్దు నగరం సెయూటలోకి గురువారం వేలాది మంది చొరబడ్డారు. మొత్తం 49 వేల మంది అక్రమంగా సరిహద్దులు దాటినట్టు స్పెయిన్ అంతర్గ భద్రతా వ్యవహారాల శాఖ ప్రకటించింది. దీంతో సరిహద్దుల్లో సైనిక బలగాలను భారీగా మోహరించినట్టు తెలిపింది. ఈ పరిణామం స్థానిక అధికారులను ఉక్కిరిబిక్కిరి చేసింది. వలసలు, సరిహద్దు భద్రత, మొరాకోతో స్పెయిన్ సంబంధాలపై చర్చను మళ్లీ రాజేసింది. సరిహద్దు వద్ద శాంతిభద్రతల పునరుద్ధరణకు యూరోపియన్ యూనియన్ మద్దతును ప్రకటించింది.ఈ వలసల వెల్లువ స్పెయిన్‌లో రాజకీయ ఉద్రిక్తతలను రేకెత్తించింది. ఐరోపా సరిహద్దులపై ఆందోళనల కారణంగా అసాధారణ చర్యలు తీసుకునే అవకాశం ఉందని ఇటలీ హెచ్చరించగా, కొంతమంది ఐరోపా రాజకీయ నాయకులు రాజకీయ లబ్ధి కోసం ఈ సంక్షోభాన్ని వాడుకుంటున్నారని స్పెయిన్ మండిపడింది. ఇదిలా ఉండగా, వేల మంది స్పెయిన్‌లో ప్రవేశించడానికి కారణాలేంటనే దానిపై స్పష్టత లేదు. కానీ, మొరాకో రాజు క్షమాభిక్షల వేళ ఈ పరిణామాలు చోటుచేసుకోవడం గమనార్హం. జులై 30న మొరాకో రాజు పట్టాభిషేక వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించగా.. ఈ క్రమంలోనే ఆయన వేలాది మంది ఖైదీలకు క్షమాభిక్షలు ప్రసాదించారు. చిన్న చిన్న నేరాలు చేసి జైలుకు వెళ్లినవారిని మానవతా దృక్పథంతో విడుదల చేశారు. జైలు నుంచి విడుదలైన వీరే స్పెయిన్‌లోకి చొరబడినట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఈశాన్య ఆఫ్రికాలోని మొరాకో సరిహద్దులో జిబ్రాల్టర్ జల సంధి సమీపంలో ఉండే సెయూటా ద్వీపకల్పం స్పెయిన్ అధీనంలో ఉంది. ఆఫ్రికా దేశాలతో యూరోపియన్ యూనియన్‌కు ఉన్న ఏకైక భూ సరిహద్దు.. అత్యంత సమీప మార్గం ఇదే. అందుకే ఆఫ్రికా నుంచి ఐరోపాకు వలస వెళ్లేందుకు ఈ నగరాన్ని ఎంట్రీగా. 1580ల నుంచి స్పెయిన్ నియంత్రణలోనే ఈ నగరం ఉన్నప్పటికీ.. మొరాకో మాత్రం ఇప్పటికీ అధికారికంగా గుర్తించలేదు. దీనిపై రెండు దేశాల మధ్య కొన్నేళ్లుగా వివాదాలు కొనసాగుతున్నాయి. పటిష్టమైన నిఘా వ్యవస్థలు, గస్తీ దళాలు, భద్రతా అవరోధాలు ఉన్నప్పటికీ ఫెన్సింగ్ ఎక్కి స్పెయిన్‌లోకి వెళ్లడం కొత్తేం కాదు. సెయుటాలోకి ప్రవేశించిన వలసదారులు స్పెయిన్‌లో ఆశ్రయం కోరవచ్చు. అయినప్పటికీ ద్వైపాక్షిక ఒప్పందాల ప్రకారం చాలా మందిని వెంటనే మొరాకోకు తిరిగి పంపిస్తారు. 2021 మే నెలలో ఇటువంటి సంఘటన చోటుచేసుకుంది. అప్పుడు కేవలం రెండు రోజుల్లోనే 8 వేల మంది వలసదారులు స్పెయిన్‌లోకి ప్రవేశించారు.
ఆ స్థాయిలో చొరబాట్లు జరగడం మళ్లీ



## మీరెందుకు దుబాయ్ లో ఉంటున్నారు?

- ఇక్కడ సినిమాలు తీస్తారు.. అక్కడికి వెళ్లిపోతారు
- హీరోలు వివేక్ ఒబెరాయ్, మాధవన్‌లపై రాజ్‌ఠాక్రే ఆగ్రహం
- వేలాది మంది దేశం విడిచిపోతున్నారంటూ ఆవేదన

**ముంబయి, ఆగస్టు 02 (ఎ.ఎం.ఎస్):** బాలీవుడ్ హీరోలు వివేక్ ఒబెరాయ్ , ఆర్ మాధవన్‌లపై మహారాష్ట్ర నవనిర్మాణ్ సేన్ అధ్యక్షుడు రాజ్ ఠాక్రే తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం భారతదేశంలో ప్రతీదీ అద్భుతంగా మార్చిందని అంటున్నారని.. మరి మీరెందుకు దుబాయ్‌లో స్థిరపడ్డారని ఆయన ప్రశ్నించారు. శనివారం ముంబయిలో ఎంఎన్ఎస్ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో రాజ్ ఠాక్రే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. వేలాది మంది పారిశ్రామికవేత్తలు మూటముల్లు సర్దుకుని దేశం నుంచి వెళ్లిపోతున్నారని ఆయన పేర్కొన్నారు. "ప్రధాన మంత్రి జీవితం ఆధారంగా 2019లో తెరకెక్కిన బయోపిక్‌లో మోదీ పాత్రను పోషించిన వివేక్ ఒబెరాయ్ దుబాయ్‌కు వెళ్లిపోయారు.. మోదీని తరుచూ పొగిడే నటుడు మాధవన్ ఎక్కడున్నారు.. ఆయన దుబాయ్‌లోనే ఉంటున్నారు.. మీకు భారతదేశంపై అంత ప్రేమే ఉంటే. మోదీపై అంత అభిమానం ఉంటే? కుటుంబాలతో కలిసి విదేశాల్లో ఎందుకు నివాసం ఉంటున్నారు? భారతదేశాన్ని మోదీ అభివృద్ధి చేస్తున్నారని మీరు నమ్మితే... విదేశాల్లో ఎందుకు నివసిస్తున్నారు? మీ కుటుంబాలతో కలిసి దుబాయ్‌లో ఎందుకు ఉంటున్నారు?" అని రాజ్ ఠాక్రే నిలదీశారు.

"వాళ్లు ఇక్కడికి వచ్చి, 'ధురంధర్' వంటి ప్రభుత్వ ప్రాయోజిత చిత్రంలో నటించి ఆ తర్వాత దుబాయ్‌కి తిరిగి వెళ్ళిపోతారు" అని ఆయన ఆరోపించారు. మాధవన్ తన కుమారుడి స్విమ్మింగ్ కెరీర్ కోసం కోవిడ్ 19 మహమ్మారి సమయంలో దుబాయ్‌కి వెళ్లినట్టు చెప్పగా.. వివేక్ ఒబెరాయ్ తన వ్యాపారాన్ని ప్రారంభించడానికి దుబాయ్‌కి వెళ్లానని చెప్పారు. ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) ఆధ్వర్యంలో జరిగిన నిరసనలలో ప్రధాని మోదీకి వ్యతిరేకంగా ఉపయోగించిన భాష అనుచితంగా ఉందని రాజ్ ఠాక్రే కూడా అన్నారు. దారితప్పిన పిల్లలను క్షమించి సరైన మార్గంలో నడిపించాలన్న దీ ప్రకటనను ప్రస్తావిస్తూ "ప్రధాని ప్రకటనతో నేను ఏకీభవిస్తున్నాను. ఎవరూ కూడా అంత దిగజారిన భాషను ఉపయోగించకూడదు. కానీ, ఈ విషయాన్ని ముందుగా తన స్వంత పార్టీ నాయకులకు, మద్దతుదారులకు మోదీ చెప్పాలి అని ఠాక్రే వ్యాఖ్యానించారు. మహాత్మా గాంధీ, జవహర్‌లాల్ నెహ్రూ, ఇందిరా గాంధీ వంటి మహనీయుల నుంచి ఠాక్రే కుటుంబం వరకు ప్రతీ ఒక్కరినీ బీజేపీ ట్రోల్స్ లక్ష్యంగా చేసుకుంటున్నాయని ఆయన ఆరోపించారు. సోషల్ మీడియాలో ట్రోలింగ్ భయంతోనే చాలామంది నటులు తమ అభిప్రాయాలను వ్యక్తపరచడానికి వెనకాడుతున్నారని ఆయన తెలిపారు. "దిగజారుడు భాష ఉపయోగించకుండా తన మద్దతుదారులను బీజేపీ కూడా వారించాలి. ఈ అసభ్యకరమైన ట్రోలింగ్ వ్యవస్థను ప్రారంభించిందే బీజేపీ ట్రోల్ టీమ్‌లు.. మనం చేసిన పనుల ఫలితమే మనకు దక్కుతుంది" అని రాజ్ ఠాక్రే స్పష్టం చేశారు.

ఇతరులకు కూడా తల్లులు ఉంటారు, వారిని కూడా వేధించకూడదని ఆయన అన్నారు. సీజేపీ నిరసనలకు నీట్ పేపర్ లీక్ ఉదంతం కేవలం ఒక ప్రేరకం మాత్రమే అయినప్పటికీ, ఇన్నేళ్లుగా పేరుకుపోయిన అన్ని ఫిర్యాదుల పరాకాష్ట వల్లే దానికి అపూర్వ స్పందన లభించిందని ఎంఎన్ఎస్ చీఫ్ అన్నారు.

# వరంగల్ | ఖమ్మం | నల్లగొండ - ఉమ్మడి జిల్లాల వార్తలు

## కంచనపల్లి గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించిన రాష్ట్ర రోడ్లు, భవనాల, సినిమటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి



**నల్గొండ జిల్లా వుదయం వార్త ప్రతినిధి ఆగస్టు 2**

నల్లగొండ మండలం కంచనపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించిన రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిఎస్ఎల్బీసీ సొరంగ మార్గాన్ని పూర్తి చేయడమే నా లక్ష్యం ఎస్ఎల్బీసీ సొరంగం మార్గం ద్వారా రెండు పంటలకు నీలిచ్చి జిల్లాను శస్యశ్యామలం చేస్తా బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు ద్వారా ఈ ప్రాంతంలో ప్రతి ఎకరానికి సాగునీరు అందిస్తాంనల్లగొండ నియోజకవర్గం ప్రజల రుణం ఎన్ని జన్మలెత్తినా తీర్చుకోలేనిదినన్ను ఈ స్థాయికి తీసుకు వచ్చింది నియోజకవర్గ ప్రజలేకంచనపల్లి గ్రామాన్ని మోడల్గా అభివృద్ధి చేస్తా రూ.3 కోట్ల రూపాయలతో సబ్ స్టేషన్ ని మంజూరు చేస్తున్న. దోమలపల్లి గ్రామంలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటుచేసి ఈ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుంది. మూడు సంవత్సరాలు నల్గొండ నియోజకవర్గంపై ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి చేస్తా వారానికి రెండు రోజులు నియోజకవర్గంలో ప్రజలకు అందుబాటులో ఉంటా. నియోజకవర్గంలో ఏ పేదవాడికి కష్టం వచ్చినా వారికి అండగా ఉంటా అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు గ్రామ పంచాయతీ సర్పంచ్ ముప్పిడి మహేశ్వరి, పాలకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయాల కంటే ప్రజల ప్రాణాలు గొప్పవి

**ఉన్న రోగం పోతదని వస్తే కొత్త రోగాలు వచ్చేలా పెద్దాసుపత్రి తీరు**

**ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ప్రభుత్వం**

**ఇటీవలే ప్రారంభించిన ఎమ్మారై స్కాన్ నిత్యం మూతబడి ఉండటమేంటి**

**మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి**



**జయశంకర్ భూపాలపల్లి ఆగస్టు 02 (వుదయం జిల్లా ప్రతినిధి):**

భూపాలపల్లి జిల్లా ప్రజలకు అత్యవసర వైద్య సేవలు అందించాల్సిన జిల్లా జనరల్ ఆసుపత్రి నేడు సమస్యల నిలయంగా మారిందని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి మండిపడ్డారు.జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలోని సమస్యలపై నిత్యం పేపర్లో ప్రచురితమవుతున్న కథనాలు, ప్రజల నుండి వ్యక్తమవుతున్న సమస్యలను తెలుసుకోవడం కొరకు ఆదివారం భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని ఆకస్మికంగా సందర్శించారు ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ జిల్లా ఆసుపత్రిలో తాగునీటి సమస్య, అపరిశుభ్రమైన వాతావరణం, రోగులకు కనీస సౌకర్యాల లేమి, వైద్య సేవలపై ప్రజల్లో అసంతృప్తి నెలకొందన్నారు.బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రతి నెలకి రెండు సార్లు విజిట్ చేశాం అన్నారు, ఆసుపత్రికి జిల్లా కలెక్టర్, జిల్లా వైద్య అధికారులతో మాజీ మంత్రులు హరీష్ రావు, కానీ, ఈటెల రాజేందర్, కానీ నిత్యం సమీక్షలు నిర్వహించి జిల్లా ఆసుపత్రి అంటే ప్రజలకు భరోసా, నాణ్యమైన వైద్యం అందించి వారికీ నమ్మకాన్ని కల్పించే విధమైన కార్యచరణలు చేపట్టామని అన్నారు. కరోనా కష్ట సమయంలో ఈ ఎంతో మందికి ఈ ఆసుపత్రిలో చికిత్స అందించామని కానీ ప్రస్తుతం చిన్న సమస్య వచ్చినా ఇతర ఆసుపత్రులకు రిఫర్ చేస్తున్నారనే ఫిర్యాదులు వినిపిస్తున్నాయని పేర్కొన్నారు. జిల్లా జనరల్ ఆసుపత్రా లేక రిఫరల్ సెంటరా అని ప్రశ్నించారు ఆదివారం వస్తే ఆసుపత్రిలో పూర్తి స్థాయి వైద్య సేవలు అందుబాటులో ఉండవా? అత్యవసర పరిస్థితుల్లో వచ్చే పేద ప్రజలకు ఎవరు బాధ్యత వహిస్తారని ప్రభుత్వాన్ని నిలదీశారు.ఐదు రోజులుగా తాగునీటి సరఫరా నిలిచిపోయిందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. తాగునీటి కోసం బయట నుంచి బాటిళ్లలో నీటిని తెచ్చుకుంటున్నామని తెలిపారు. ఆసుపత్రి ఆవరణలో ట్రాన్స్‌ఫార్మర్ నిరుపయోగంగా పడివుండడం గండ్ర దృష్టికి వచ్చింది. నిరుపయోగంగా మారిన ట్రాన్స్ఫార్మర్ ను పరిశీలించారు,అలాగే టాయిలెట్లు అపరిశుభ్రంగా ఉండటంతో పాటు కొన్ని టాయిలెట్ గదులకు తాళాలు వేసి ఉండటం పట్ల ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లా ఆసుపత్రికి సంబంధించిన సమస్యలు తరచూ వెలుగులోకి వస్తున్నా ప్రభుత్వం, సంబంధిత అధికారులు కానీ,పక్కనే కూత వేటు దూరంలో ఉన్న జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ కానీ, స్థానిక ప్రజాప్రతినిధులే కానీ, మన జిల్లా నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రి శ్రీధర్ బాబు స్పందించడం లేదని విమర్శించారు. రేవంత్ రెడ్డి హైదరాబాద్ లో కూర్చొని స్కాన్ ప్రారంభిస్తివి, ప్రారంభించి నెల రోజులు పైనే అవుతున్న సంబంధిత డాక్టర్స్ లేరు, ఇంకా ఎమ్ ఐ ఆర్. స్కాన్ సేవలు ఓపనే కాలేదు అన్నారు. ప్రజల ఆరోగ్యాన్ని అత్యున్నత ప్రాధాన్యంగా చూడాల్సిన ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణిని వీడి వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లా ఆసుపత్రిలో తాగునీరు, పరిశుభ్రత, అవసరమైన వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, మందులు, వైద్య పరికరాలను తక్షణమే అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజ నర్సింహా జిల్లా ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేలా, ఒక్కసారి జిల్లా ఆసుపత్రిని తనిఖీ చేసి ఇక్కడి పరిస్థితులను వెంటనే పరిష్కారం చూపి, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని డిమాండ్ చేశారు. రాజకీయాల కంటే ప్రజల ప్రాణాలు గొప్పవి. జిల్లా ఆసుపత్రిని బలోపేతం చేయండి, ప్రజల ప్రాణాలను కాపాడండి అని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో బిఆరెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్లకు అలర్ట్ ఫోన్ నుంచే మీ ఓటు వివరాలు తెలుసుకోండి!

**1950 ఉచిత నంబర్‌ను సద్వినియోగం చేసుకోవాలి**

**– జిల్లా కలెక్టర్ హేమంత్ సహదేవరావు**



**ములుగు,ఆగస్టు 02 (వుదయం ప్రతినిధి) :**

ఓటు హక్కు నమోదును తనిఖీ చేసుకోవడం ఇప్పుడు మరింత సులభతరమైందని, తమ మొబైల్ నుంచి ఒక చిన్న మెసేజ్ పంపడం ద్వారా ఓటు వివరాలను పొందవచ్చని ములుగు జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు తెలిపారు.ఆదివారం రోజున జిల్లా కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ... ప్రతి ఓటరు తమ ఎన్నికల గుర్తింపు కార్డు (EPIC) నంబర్‌ను టైప్ చేసి, 1950 టోల్ ఫ్రీ నంబర్‌కు ఎస్.ఎం.ఎస్ (SMS) చేయాలని సూచించారు. మెసేజ్ పంపిన కొద్దిసేపటికే ఓటరు వివరాలు మొబైల్ ఫోన్‌కు సందేశం రూపంలో వస్తాయని వివరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ ముఖ్యమైన విషయాలను వెల్లడించారు. ఓటర్లు తమ వద్ద ఉన్న ఓటరు ఐడీ ఆధారంగా ఓటు ఏ కేంద్రంలో ఉందో సులభంగా తెలుసుకోవచ్చు.సవరణలు & నమోదు: ఈ సౌకర్యాన్ని ప్రతీ ఒక్కరూ వినియోగించుకుని తమ ఓటు నిర్ధారించుకోవాలని, ఏవైనా తప్పులుంటే సవరణల కోసం, కొత్త వారు ఉంటే నమోదు ప్రక్రియలను నిర్ణీత సమయంలో పూర్తి చేసుకోవాలని కోరారు.ఓటు హక్కు విలువ: ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైందని, ప్రతీ పౌరుడు తమ బాధ్యతగా ఓటు హక్కును పొంది, తప్పనిసరిగా వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.

## రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ యువజన సంఘంలో వరంగల్‌కు పెద్దపీట

**రాష్ట్ర కార్యవర్గంలో వరంగల్ జిల్లా నుంచి ఎనిమిది మందికి కీలక పదవులు**



**వరంగల్ జిల్లా వుదయ ప్రతినిధి ఆగస్టు 2.**

రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ యువజన సంఘం రాష్ట్ర కార్యవర్గంలో వరంగల్ జిల్లాకు విశేష ప్రాధాన్యత దక్కింది. రాష్ట్ర స్థాయి యువజన సంఘం కార్యవర్గంలో వరంగల్ జిల్లా నుంచి ఏకంగా ఎనిమిది మంది నాయకులకు కీలక బాధ్యతలు అప్పగించడం జిల్లాకు గర్వకారణమని జిల్లా ఆర్యవైశ్య మహాసభ నాయకులు పేర్కొన్నారు. జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు దుబ్బ శ్రీనివాస్ గుప్తా, ప్రధాన కార్యదర్శి గార్లపాటి నాగేందర్, కోశాధికారి గందె శ్రీనివాస్ గుప్తా ఆధ్వర్యంలో జిల్లా నుంచి యువ నాయకులను రాష్ట్ర కార్యవర్గంలో ఎంపిక చేయడం పట్ల జిల్లా ఆర్యవైశ్య సంఘం సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. యువతకు నాయకత్వ అవకాశాలు కల్పిస్తూ రాష్ట్ర స్థాయిలో వరంగల్ జిల్లాకు గుర్తింపు రావడం ప్రతి ఆర్యవైశ్యుడికి సంతోషకరమైన విషయమని వారు తెలిపారు. రాష్ట్ర యువజన సంఘం ఉపాధ్యక్షులుగా వరంగల్ జిల్లా నుంచి మల్యాల వినయ్ కుమార్ గుప్తా, గార్లపాటి సంతోష్ కుమార్, సుద్దాల రమేష్, పాలారపు మనీష్ నియమితులయ్యారు. అలాగే జాయింట్ సెక్రటరీలుగా జూలూరు వినయ్ కుమార్, నాగమల్ల సుమన్, చిదురాల వేణుగోపాల్, దివ్వెల శ్రీనివాస్లకు రాష్ట్ర కార్యవర్గంలో చోటు కల్పించారు. ఈ నియామకాలతో రాష్ట్ర స్థాయిలో వరంగల్ జిల్లా ఆర్యవైశ్య యువతకు మరింత గుర్తింపు లభించిందని జిల్లా నాయకులు పేర్కొన్నారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన నాయకులు ఆర్యవైశ్య సమాజ అభ్యున్నతి, యువత సాధికారత, సేవా కార్యక్రమాల విస్తరణ, సామాజిక ఐక్యత కోసం సమిష్టిగా కృషి చేయాలని ఆకాంక్షించారు.

రాష్ట్ర కార్యవర్గంలో చోటు దక్కిన నాయకులను జిల్లా ఆర్యవైశ్య మహాసభ కార్యవర్గ సభ్యులు, వివిధ మండలాల అధ్యక్షులు, యువజన నాయకులు, సంఘ సభ్యులు, శ్రేయోభిలాషులు ఘనంగా అభినందించారు. వీరి నాయకత్వంలో రాష్ట్రవ్యాప్తంగా ఆర్యవైశ్య యువజన సంఘం కార్యక్రమాలు మరింత విస్తృతంగా సాగాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కృష్ణమూర్తి, సదాశివుడు తదితరులు పాల్గొన్నారు.

## బలమైన భవిష్యత్తుకు తల్లిపాలే పునాది

**ప్రపంచ తల్లి పాల వారోత్సవాలను విజయవంతం చేయాలి: మంత్రి సీతక్క**



**ములుగు, ఆగస్టు 02 (వుదయం ప్రతినిధి) :**

ఆగస్టు 1వ తేదీ నుంచి 7వ తేదీ వరకు నిర్వహిస్తున్న ప్రపంచ తల్లి పాల వారోత్సవాలను విజయవంతం చేయాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ప్రతి తల్లి తన బిడ్డకు జన్మనిచ్చిన గంటలోపే తల్లిపాలు అందించాలని తెలిపారు. తల్లిపాలు శిశువుకు సురక్షితమైనవి, స్వచ్ఛమైనవి, పోషక విలువలు కలిగినవని, శిశువు ఆరోగ్యవంతంగా ఎదగడానికి తల్లిపాలే బలమైన పునాదిగా నిలుస్తాయని పేర్కొన్నారు.బిడ్డల బంగారు భవిష్యత్తు కోసం తల్లిపాలు ఎంతో అవసరమని, కనీసం ఆరు నెలల నుంచి ఒక సంవత్సరం వరకు తప్పనిసరిగా తల్లిపాలు అందించాలని సూచించారు. తల్లిపాలు అందించడం ప్రతి బిడ్డ హక్కు అని, ప్రతి తల్లి తన మాతృత్వ బాధ్యతను గుర్తించి పిల్లలకు తల్లిపాలు అందించాలని కోరారు.తల్లులు తీసుకునే పోషకాహారం ద్వారానే స్వచ్ఛమైన పాలు బిడ్డలకు అందుతాయని, దీంతో పిల్లలు ఆరోగ్యంగా, దృఢంగా ఎదుగుతారని తెలిపారు. బలమైన బాల్యానికి, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి తల్లిపాలు ఎంతో కీలకమని పేర్కొన్నారు. ప్రపంచ తల్లి పాల వారోత్సవాల సందర్భంగా అంగన్‌వాడీ ఉపాధ్యాయులు, ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది తల్లులను ప్రోత్సహించి, ప్రతి శిశువుకు తల్లిపాలు అందేలా విస్తృతంగా అవగాహన కల్పించాలని మంత్రి సూచించారు.రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న తల్లి పాల వారోత్సవాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. తల్లులందరికీ ప్రపంచ తల్లి పాల వారోత్సవాల శుభాకాంక్షలు తెలియజేశారు.

## అక్రమాలను ఎత్తిచూపినందుకే తప్పుడు ప్రచారాలు: డీఎంహెచ్ఓ డా. పెండెం వెంకటరమణ



**సూర్యాపేట ఆగస్టు 02, వుదయం ప్రతినిధి**

బిల్లుల పరంగా జరిగిన అవకతవకలను ప్రశ్నించినందుకే తనపై కొందరు నిరాధార ఆరోపణలు చేసి తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. పెండెం వెంకటరమణ తెలిపారు., ప్రభుత్వ నిబంధనల ప్రకారం పారదర్శకంగా విధులు నిర్వర్తిస్తున్న తనపై కావాలనే కొందరు దురుద్దేశంతో బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు.గత కొన్ని రోజులుగా తనపై, కార్యాలయంపై సోషల్ మీడియా మరియు కొన్ని వర్గాల్లో వస్తున్న ఆరోపణలన్నీ పూర్తిగా అవాస్తవమని స్పష్టం చేశారు. బిల్లుల విషయంలో ఎలాంటి అక్రమాలు జరగలేదని, అన్ని నిబంధనల ప్రకారమే జరిగాయని వివరించారు. తాను బాధ్యతలు చేపట్టినప్పటి నుండి ప్రభుత్వ ఆసుపత్రుల్లో సేవలను మెరుగుపరచడానికి, అక్రమాలను అరికట్టడానికి కృషి చేస్తున్నానని అన్నారు. అందుకే తనపై కొందరు స్వార్థ ప్రయోజనాల కోసం దాడి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.క్షేత్రస్థాయిలో సిబ్బందిని సమన్వయంతో ముందుకు తీసుకువెళ్తూ, రాష్ట్రంలోనే మన సూర్యాపేట జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అన్ని విభాగాలలో ముందు ఉండేలా కృషి చేస్తున్నామని డి ఎం హెచ్ ఓ తెలిపారు. క్షేత్రస్థాయి సిబ్బంది సహకారంతోనే ఇది సాధ్యమవుతుందని, అందరూ బాధ్యతగా పనిచేయాలని కోరారు. తనపై వస్తున్న ఫిర్యాదులన్నింటినీ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. అవసరమైతే సమగ్ర విచారణకు సిద్ధమని, నిజాలు నిగ్గు తేలాలని కోరారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే తన లక్ష్యమని, ఎవరి ఒత్తిళ్లకు లొంగేది లేదని స్పష్టం చేశారు.ఆరోగ్యశాఖలో పనిచేసే ప్రతి ఒక్కరూ నిబద్ధతతో పనిచేయాలని, అవినీతికి తావులేకుండా చూస్తానని డిఎంహెచ్ఓ డా. వెంకటరమణ అన్నారు. ప్రజలు కూడా ఇలాంటి తప్పుడు ప్రచారాలను నమ్మొద్దని విజ్ఞప్తి చేశారు.

## 'నషా ముక్త యువ ఫర్ వికసిత్ భారత్'

**మాదకద్రవ్యాల రహిత సమాజ నిర్మాణంలో యువతే కీలకం**



**హనుమకొండ, ఆగస్టు 02 (వుదయం జిల్లా ప్రతినిధి) :**

భారత ప్రభుత్వ యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖకు చెందిన 'ఎంవై భారత్' (MY Bharat) వరంగల్ సంస్థ ఆధ్వర్యంలో హనుమకొండలోని వాగ్దేవి డిగ్రీ కళాశాలలో "నషా ముక్త యువ ఫర్ వికసిత్ భారత్" కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గౌరవ ప్రధాని నరేంద్ర మోదీ వర్చువల్ విధానంలో పాల్గొని మాట్లాడారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ, శారీరక, మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని.. బాధ్యతాయుత పౌరులుగా దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు.మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి: విద్యార్థులు డ్రగ్స్ వంటి హానికర అలవాట్లకు దూరంగా ఉండి, ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవాటు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ పిలుపునిచ్చారు. ఎంవై భారత్ జిల్లా యువజన అధికారి శ్రీ భూక్య సంజీవ్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ఎంవై భారత్ పోర్టల్ ద్వారా యువజనాభివృద్ధికి కల్పిస్తున్న వివిధ అవకాశాలు, నిర్వహించే కార్యక్రమాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, ఎంవై భారత్ ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొని, మాదకద్రవ్యాల రహిత భారత నిర్మాణానికి తమవంతు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు.

## మునుగోడులో కంటి విప్లవం!

**అవ్వాతాతల కళ్లల్లో వెలుగులు నింపుతున్న కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి**

**మాతృమూర్తి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలు ఇప్పటివరకు 11,654 మందికి పరీక్షలు..**

**2,490 మందికి ఉచితంగా ఆపరేషన్లు**

**మునుగోడు ,ఆగస్టు 02 (వుదయం):**

నియోజకవర్గంలో ఏ ఒక్కరూ చూపు మందగించి చీకట్లలో మగ్గకూడదనే సుదూర ఆలోచనతో మునుగోడులో 'కంటి విప్లవం' కొనసాగుతోంది. తన మాతృమూర్తి 'కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్' పేరిట స్థానిక శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేపట్టిన ఈ ఉచిత కంటి వైద్య సేవా యజ్ఞం పేదలు, వృద్ధుల జీవితాల్లో కొత్త వెలుగులు నింపుతోంది. మాతృమూర్తి జ్ఞాపకార్థం ఫీనిక్స్ ఫౌండేషన్, నానక్ రామ్‌గూడ శంకర కంటి ఆసుపత్రి సౌజన్యంతో ఈ శిబిరాలను నిర్వహిస్తున్నారు.



నియోజకవర్గంలో చూపు సమస్యతో బాధపడుతున్న ప్రతి అవ్వా తాతకు పెద్ద కొడుకులా అండగా నిలుస్తూ శస్త్రచికిత్సలు చేయిస్తున్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా మొత్తం 10,000 మందికి కంటి శస్త్ర చికిత్సలు పూర్తి చేయాలనే సుదూర లక్ష్యంతో ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నారు.ఈ బృహత్తర కార్యక్రమంలో భాగంగా ఆదివారం (ఆగస్టు 2) మునుగోడులోని క్యాంప్ కార్యాలయ ప్రాంగణంలో 16వ విడత ఉచిత కంటి వైద్య శిబిరాన్ని వైభవంగా ప్రారంభించారు. కోమటిరెడ్డి సుశీలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి, జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం నియోజకవర్గ ముఖ్య నాయకులు ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ రోజు నిర్వహించిన 16వ విడత శిబిరంలో 415 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా, వారిలో 157 మందిని శస్త్ర చికిత్సల కోసం ఎంపిక చేశారు. ఎంపిక చేసిన రోగులను ఫౌండేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ నానక్‌రామ్‌గూడలోని శంకర కంటి ఆసుపత్రికి శస్త్రచికిత్సల నిమిత్తం సురక్షితంగా తరలించారు.ఇప్పటివరకు నియోజకవర్గవ్యాప్తంగా 15 విడతలుగా ఈ ఉచిత కంటి వైద్య శిబిరాలను నిర్వహించి, మొత్తం 11,654 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. వారిలో 2,490 మందికి విజయవంతంగా ఉచిత కంటి ఆపరేషన్లు పూర్తి చేయడమే కాకుండా, 5,272 మందికి ఉచితంగా కండ్లజోళ్లను పంపిణీ చేశారు. మండలాల వారీగా పరిశీలిస్తే.. మునుగోడు మొదటి విడతలో 216 మంది, 2వ విడతలో 108 మంది, చండూరు మున్సిపాలిటీకి సంబంధించి 3వ విడతలో 129 మంది, నాంపల్లి 4వ విడతలో 229 మంది, మర్రిగూడ 5వ విడతలో 171 మంది, బంగారిగడ్డ 6వ విడతలో 198 మంది, ఘట్టుప్పల్ 7వ విడతలో 65 మంది, నారాయణపూర్ 8వ విడతలో 132మంది, చౌటుప్పల్ మున్సిపాలిటీ 9వ విడతలో 82 మంది, చౌటుప్పల్ మండలం 10వ విడతలో 160 మంది పరీక్షలు చేయించుకున్నారు. అలాగే మునుగోడు –ఘట్టుప్పల్ సంయుక్త 11వ విడతలో 257 మంది, చండూరు ప్రాంత 12వ విడతలో 223 మంది, నాంపల్లి ప్రాంత 13వ విడతలో 228 మంది, మర్రిగూడ 14వ విడతలో 127 మంది, చౌటుప్పల్ భారీ 15వ విడతలో ఏకంగా 1,210 మందికి కంటి పరీక్షలు జరిపి, 165మందికి ఆపరేషన్లు పూర్తి చేశారు. కార్యక్రమంలో చండూరు మున్సిపాలిటీ చైర్మన్ డా.కోడి శ్రీనివాసులు, వైస్ చైర్మన్ భూతరాజు దశరథ, పట్టణ అధ్యక్షుడు ఐతరాజు మల్లేష్, కావాలి ఆంజనేయులు, భూతరాజు ఆంజనేయులు, కావాలి సురేష్, వివిధ గ్రామాల సర్పంచులు, పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధికి కట్టుబడి పని చేస్తున్నాం

**దమ్మపేట పంచాయతీ పరిధిలో రూ.1.10 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన ఎమ్మెల్యే జారె**



**దమ్మపేట/భద్రాద్రి కొత్త గూడెం, ఆగస్ట్ 2, (వుదయం ప్రతినిధి ):**

అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ దమ్మపేట గ్రామ పంచాయతీ పరిధిలో పర్యటించారు. ఈ సందర్భంగా హలో శుభోదయం కార్యక్రమంలో భాగంగా 1.10 కోటి (కోటి పది లక్షల) రూపాయల వ్యయంతో చేపట్టనున్న నూతన సీసీ రోడ్ల నిర్మాణం, కమ్యూనిటీ హాల్ నిర్మాణాలకు శంకుస్థాపనలు మరియు పలు అభివృద్ధి పనులను ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి ప్రారంభోత్సవాలు చేశారు.ఎన్నికల వేళ ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు దమ్మపేట గ్రామ పంచాయతీ పరిధిలోని వివిధ వీధుల్లో నూతన సీసీ రోడ్ల నిర్మాణ పనులకు, అలాగే ప్రజలందరికీ ఉపయోగపడేలా నూతన కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. అనంతరం ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ దమ్మపేటను మోడల్ పంచాయతీగా తీర్చిదిద్దడమే మా లక్ష్యం. గ్రామాల అభివృద్ధి కోసం ప్రభుత్వం అందించే నిధులను సమర్థవంతంగా వినియోగించి, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరిచే దిశగా ప్రణాళికాబద్ధంగా అడుగులు వేస్తున్నాం" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ పాలకవర్గ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ప్రజాప్రతినిధులు, మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ యువజన సంఘం ఉపాధ్యక్షుడిగా మల్యాల వినయ్ కుమార్ గుప్తా



**వరంగల్ జిల్లా వుదయం ప్రతినిధి ఆగస్టు 2**

తెలంగాణ రాష్ట్ర ఆర్య వైశ్య మహాసభ యువజన సంఘం ఉపాధ్యక్షుడిగా వరంగల్ జిల్లా నర్సంపేటకు చెందిన సామాజిక సేవకుడు మల్యాల వినయ్ కుమార్ గుప్తా నియమితులయ్యారు. రాష్ట్ర స్థాయిలో యువజన సంఘాన్ని మరింత బలోపేతం చేయడం, యువతను సంఘ కార్యకలాపాల్లో భాగస్వాములను చేయడం, ఆర్యవైశ్య సమాజ అభ్యున్నతి కోసం సేవలందించే లక్ష్యంతో ఈ నియామకాన్ని చేపట్టినట్లు సంఘ నాయకులు తెలిపారు. మల్యాల వినయ్ కుమార్ గుప్తా గత కొంతకాలంగా ఆర్యవైశ్య సమాజ సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ, యువతను సంఘటితం చేయడంలో, సామాజిక, ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాల నిర్వహణలో విశేష కృషి చేస్తున్నారు. ఆయన సేవలను గుర్తించిన రాష్ట్ర నాయకత్వం రాష్ట్ర యువజన సంఘం ఉపాధ్యక్ష పదవిని అప్పగించడం పట్ల ఆర్యవైశ్య సంఘ సభ్యులు, యువత, శ్రేయోభిలాషులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మల్యాల వినయ్ కుమార్ గుప్తా మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి రాష్ట్ర యువజన సంఘం ఉపాధ్యక్ష బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ రాష్ట్రవ్యాప్తంగా యువతను సంఘటితం చేసి, ఆర్యవైశ్య సమాజ అభివృద్ధికి, సంక్షేమానికి, సేవా కార్యక్రమాల విస్తరణకు కృషి చేస్తానని తెలిపారు. రాష్ట్ర నాయకత్వం ఆశయాలకు అనుగుణంగా ప్రతి జిల్లాలో యువజన సంఘాన్ని బలోపేతం చేయడానికి కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ నియామకానికి సహకరించి తనపై విశ్వాసం ఉంచిన రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు అమరావతి లక్ష్మీనారాయణ, రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ యువజన సంఘం అధ్యక్షులు శిరుప అనిల్, వరంగల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు దుబ్బా శ్రీనివాస్ గుప్తా, ప్రధాన కార్యదర్శి గార్లపాటి నాగేందర్ గుప్తా, వరంగల్ జిల్లా మాజీ అధ్యక్షులు, ప్రస్తుత కోశాధికారి, నల్లబెల్లి మండల మాజీ వైస్ ఎంపీపీ, మా ఆత్మీయ సోదరుడు గందె శ్రీనివాస్ గుప్తా, ఆర్యవైశ్య సంఘం నర్సంపేట మండల అధ్యక్షులు, అయ్యప్ప స్వామి ఆలయ చైర్మన్, మా శ్రేయోభిలాషి సింగిరికొండ మాధవశంకర్ గుప్తాలకు మల్యాల వినయ్ కుమార్ గుప్తా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మల్యాల వినయ్ కుమార్ గుప్తా నియామకాన్ని పురస్కరించుకుని వరంగల్ జిల్లా, నర్సంపేట ప్రాంతానికి చెందిన ఆర్యవైశ్య సంఘ నాయకులు, యువజన సభ్యులు, సామాజిక సేవా సంస్థల ప్రతినిధులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు ఆయనకు అభినందనలు తెలియజేస్తూ, రాష్ట్ర స్థాయిలో ఆయన సమాజానికి మరింత సేవలందించాలని ఆకాంక్షించారు. ఈ నియామకం ఆర్యవైశ్య యువతకు మరింత ప్రేరణగా నిలుస్తుందని వారు అభిప్రాయపడ్డారు.

# కరీంనగర్ |అదిలాబాద్ | నిజామాబాద్ - ఉమ్మడి జిల్లాల వార్తలు

## మేయర్, డిప్యూటీ మేయర్ తో కలిసి కరీంనగర్ 24వ డివిజన్ లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బోనాలు**

**కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్**



**కరీంనగర్ ఆగస్టు 02 (వుదయం ప్రతినిధి):**

కరీంనగర్ కార్పొరేషన్ ను రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలబెట్టాలన్న దానిపైనే దృష్టిని కేంద్రీకరించినట్లు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. అందులో భాగంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలోని కేంద్రం నుండి పెద్ద ఎత్తున నిధులు తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈరోజు కరీంనగర్ లోని 24వ డివిజన్ లోని బ్యాంక్ కాలనీలో రూ.50 లక్షల విలువైన యూఐడీఎఫ్ నిధులతో చేపట్టిన సీసీ రోడ్డు, డ్రెయిన్ పనులకు కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, స్థానిక కార్పొరేటర్ ఒంటెల సత్యనారాయణరెడ్డితో కలిసి కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ శంకుస్థాపన చేశారు. అక్కడి నుండి కిసాన్ నగర్ వెళ్లిన బండి సంజయ్ పోచమ్మ ఆలయంలో పూజలు నిర్వహించారు. మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన బోనాల ఉత్సవాల్లో పాల్గొన్నారు.

## సీసీఐ పునరుద్ధరణకు కృషి చేస్తా–

**సాధన కమిటీ నాయకులకు ఎంపీ గోడం నగేష్ హామీ**



**ఆదిలాబాద్:**

సీసీఐ పునరుద్ధరణ అంశాన్ని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, తనవంతు కృషి చేస్తానని ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్ హామీ ఇచ్చారు. సీసీఐ సాధన కమిటీ నాయకులు ఆయనను కలిసి వినతిపత్రం అందజేశారు. జూన్ 15న కేంద్ర మంత్రితో సీసీఐ పునఃప్రారంభంపై జరిగిన చర్చల వివరాలను ఎంపీకి వివరించారు.సీసీఐ పునరుద్ధరణ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఆశించిన స్థాయిలో సానుకూల స్పందన రావడం లేదని ఎంపీ కమిటీ నాయకులకు తెలిపారు. సీసీఐని తిరిగి ప్రారంభించాలంటే కేంద్ర మంత్రివర్గం ఆమోదం అవసరమని పేర్కొన్నారు. ఈ అంశంపై కేంద్ర స్థాయిలో చర్చించి, పునరుద్ధరణకు అవసరమైన చర్యల కోసం కృషి చేస్తానని భరోసా ఇచ్చారు.సీసీఐ పునరుద్ధరణ కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకురావడానికి సాధన కమిటీ రూపొందించిన పోరాట కార్యాచరణను నాయకులు ఎంపీ దృష్టికి తీసుకెళ్లారు. ఉద్యమ కార్యాచరణకు సంబంధించిన వివరాలను వివరించి, సీసీఐ పునఃప్రారంభానికి సహకరించాలని కోరారు. ఎంపీని కలిసిన వారిలో సీసీఐ సాధన కమిటీ కన్వీనర్ దర్శనాల మల్లేష్, కో–కన్వీనర్ విజ్జగిరి నారాయణ, కొండ రమేష్, బండి దత్తాత్రి, చిలుక దేవిదాస్, జగన్‌సింగ్, అరుణ్‌కుమార్, అన్నమొల్ల కిరణ్, ఈశ్వర్‌దాస్, ప్రశాంత్, విఠల్, దాసరి రమేష్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# రాజేందర్ రెడ్డి కుటుంబానికి ఎమ్మెల్యే కవ్వంపల్లి పరామర్శ

**పిల్లల చదువు, భార్యకు ప్రభుత్వ ఉద్యోగ కల్పనకు హామీ**

**కరీంనగర్ ఆగస్టు 02 (వుదయం ప్రతినిధి):**



ఇటీవల ఆత్మహత్యకు పాల్పడిన కరీంనగర్ జిల్లా గన్నేరువరం మండలం గుండ్లపల్లి గ్రామానికి చెందిన బేతెల్లి రాజేందర్ రెడ్డి కుటుంబాన్ని ఆదివారం మానకొండూరు ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పరామర్శించారు. ఈ సందర్భంగా రాజేందర్ రెడ్డి చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించిన ఎమ్మెల్యే, ఆయన మృతి పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేశారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి, వారికి అన్ని విధాలా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. రాజేందర్ రెడ్డి పిల్లల చదువు బాధ్యతను తాను తీసుకుంటానని ఎమ్మెల్యే ప్రకటించారు. అలాగే ఆయన సతీమణికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించే అంశంపై సాధ్యాసాధ్యాలను పరిశీలించి, ప్రభుత్వంతో చర్చించి తగిన నిర్ణయం తీసుకునేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ క్లిష్ట సమయంలో ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులకు సూచించిన ఎమ్మెల్యే, అవసరమైన సహాయ సహకారాల కోసం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు. ఎమ్మెల్యే వెంట పలువురు నాయకులు ఉన్నారు.

## వైభవంగా సంకష్టహర చతుర్థి పూజలు

**గణపతిని దర్శించుకున్న మంత్రి అడ్లూరి లక్ష్మణ్**



**ధర్మపురి, ఆగస్ట్02 (వుదయం ప్రతినిధి):**

ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి అనుబంధ దేవాలయ మైన శ్రీ రామ లింగేశ్వర స్వామి వారి ఆలయ ప్రాంగణంలోని గణపతి ఆలయంలో ఆదివారం సంకష్టహర చతుర్థి పూజలు వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా స్వామివారికి వేద పండితులు పాలేపు. ప్రవీణ్ కుమార్ శర్మ ఆధ్వర్యంలో గణపతి ఉపనిషత్ పారాయణాల నడుమ ప్రత్యేక అభిషేకం, హారతి,మంత్రపుష్పం కార్యక్ర మాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు.ఈ పూజా కార్యక్రమాల్లో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ పాల్గొనడానికి రాగా ఆలయ అధికా రులు,అర్చకులు ఘన స్వాగతం పలికారు.అనంతరం ఆయన గణపతిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వేద పండితులు ఆయనకు ఆశీర్వచనం అందిం చగా ఆలయ అధికారులు స్వామి వారి శేష వస్త్రం,ప్రసాదాలను అందజేసి సన్మానించారు.అనంతరం శ్రీలక్ష్మి నరసింహ స్వామి ప్రధాన, అనుబంధ ఆలయాలను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ సూపరింటెం డెంట్ అల్వాల శ్రీనివాస్,సీనియర్ అసిస్టెంట్ వావిలాల తిరుపతి,ఓంకార శర్మ, మదు రామ శర్మ,ముఖ్య అర్చకు లు చిలుకముక్కు రమ ణయ్య, అర్చ కులు చక్రపాణి కిరణ్ కుమార్, పురో హితులు బొజ్జ సంతోష్ కుమార్,రాజ గోపాల్, భక్తులు,గ్రామస్థులు పాల్గొన్నా రు.

## సీనియర్ సిటిజన్స్ ఆధ్వర్యంలో స్నేహితుల దినోత్సవం...



**జగిత్యాల ఆగస్టు 02 (వుదయం ప్రతినిధి)**

తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆదివారం స్నేహితుల దినోత్సవం నిర్వహించారు ఈ సందర్భంగా సీనియర్ సిటిజన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో స్నేహితులు మూకుమ్మడిగా సన్మానించుకున్నారు ఈ కార్యక్రమంలో హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ స్నేహమే జీవితానికి అసలైన బలం అన్నారు కాలం మారినా దూరాలు పెరిగినా చెరుగని అనుబంధం స్నేహమన్నారు కష్టాల్లో చేయూత కన్నీళ్లలో ఓదార్పు అని రక్త సంబంధం కాకున్నా జీవితాంతం మన వెంట నడిచే బంధం స్నేహమని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పిసి హన్మంత్ రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం జిల్లా ఉపాధ్యక్షులు పూసాల అశోక్ రావు కోశాధికారి వెల్ముల ప్రకాష్‌రావు ఆర్గనైజింగ్ కార్యదర్శులు ఎండి యాకూబ్ సయ్యద్ యూసుఫ్ ఎండి ఎక్బల్ కొండాపూర్ యాకుబ్ హుస్సేన్ బాలయ్య తదితరులు పాల్గొన్నారు

## బాధిత కుటుంబాలకు చల్మెడ పరామర్శ

**వేములవాడ, ఆగస్టు 02 (వుదయం ప్రతినిధి):**



వేములవాడ మున్సిపల్ పరిధిలోని పలు ప్రాంతాల్లో వివిధ కారణాలతో మృతి చెందిన వారి కుటుంబ సభ్యులను, ప్రమాదంలో గాయపడిన నాయకుడిని బీఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు,సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డితో కలసి ఆదివారం పరామర్శించారు, బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ధైర్యంగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా మున్సిపల్ పరిధిలోని శాత్రాజుపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు ఎలవేని రమేష్ ఇటీవల ప్రమాదంలో గాయపడగా ఆయనను కలిసి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం పట్టణంలోని భగవంతరావునగర్‌కు చెందిన జవ్వాజి సంపత్–రవళి దంపతుల రెండో కుమార్తె రిహాన్షి (8) మెదడు సంబంధిత వ్యాధితో చికిత్స పొందుతూ శనివారం మృతిచెందడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.అలాగే భగవంతరావునగర్‌కు చెందిన రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగి జువ్వాడి రామ్‌కిషన్‌రావు ప్రమాదంలో గాయపడి ఇటీవల మృతిచెందగా, ఆయన కుటుంబ సభ్యులను కలిసి ఓదార్చారు, తదనాంతరం శాత్రాజుపల్లి గ్రామానికి చెందిన విక్కుర్తి నారాయణగౌడ్ అనారోగ్యంతో ఇటీవల మృతిచెందగా, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా చల్మెడ లక్ష్మీనరసింహారావు మాట్లాడుతూ కుటుంబ పెద్దలను కోల్పోయిన వారికి ఆ భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థించారు. కష్టకాలంలో పార్టీ అండగా ఉంటుందని బాధిత కుటుంబాలకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంకు డైరెక్టర్ ఏనుగు తిరుపతి రెడ్డి, రేగుల రాజేశం, వెంగళ శ్రీకాంత్ గౌడ్, మాజీ కౌన్సిలర్ నిమ్మశెట్టి విజయ్, నాయకులు ప్రేమ్ చారి, వార్డు నాయకులు సతీష్ రెడ్డి, బాలయ్య, వెంకటేశం, జనార్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లంపల్లి, నంది, గాయత్రి పంప్ హౌస్ సందర్శనలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి



**పెద్దపల్లి ఆగస్టు 2 (వుదయం ప్రతినిధి)**

ఈరోజు మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అధ్యక్షతన నిర్వహించిన ఎల్లంపల్లి, నంది పంప్ హౌస్, గాయత్రి పంప్ హౌస్ సందర్శన కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జీవన్ రెడ్డి, కరీంనగర్ మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్, మాజీ పార్లమెంట్ సభ్యుడు బోయినపల్లి వినోద్ కుమార్ తో పాటు పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా పెద్దపల్లి నియోజకవర్గం నుంచి BRS నాయకులు మార్కు లక్ష్మణ్, ఉప్పు రాజకుమార్, సందీప్ రావు, రాజమల్లు, వెన్నం రవీందర్, బోయిన్ శ్రీనివాస్, శైలేంద్ర రాములు, పూదరి చంద్రశేఖర్, సురేష్‌బాబు, బాల సానిశీను, వైద్యశీను, వివేక్ పటేల్, పల్లె మధు, శంకర్, నటరాజ్, పాల అంజన్న, సర్వేష్, లక్ష్మణ్, పెద్దాపూర్ లక్ష్మణ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆగస్టు 4న యాదవ సంఘాల సంయుక్త సమావేశం -వసతి గృహ నిర్మాణ యాత్రపై తుది కార్యాచరణ

**పెద్దపల్లి, ఆగస్టు 02 (వుదయం ప్రతినిధి)**

జిల్లా కేంద్రంలోని శాంతినగర్‌లోని యాదవ చారిటబుల్ ట్రస్ట్ కేంద్ర కార్యాలయంలో మంగళవారం సాయంత్రం 5 గంటలకు అఖిల భారత యాదవ మహాసభ మరియు యాదవ చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో అత్యవసర ముఖ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఆ సంఘాల అధ్యక్షులు మేకల మల్లేశం యాదవ్, మారం తిరుపతి యాదవ్ తెలిపారు. యాదవభవిష్యత్ తరాల విద్యార్థుల సౌలభ్యం కోసం చేపట్టబోయే ఈ బృహత్కర నిర్మాణ యాత్రకు తగిన కార్యాచరణను రూపొందించేందుకు ఈ సమావేశం కీలకం కానుందని వారు పేర్కొన్నారు. ఈ సమావేశంలో యాత్ర నిర్వహణ, స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక తయారీ, నిధుల సమీకరణకు అనుసరించాల్సిన సులభతర విధానాలు, జిల్లాలోని మండలాలు, గ్రామాల వారీగా నాయకులకు బాధ్య తల కేటాయింపు, విస్తృత ప్రచార కార్యక్రమాలు, సమాజంలోని అన్ని వర్గాల ప్రజలను భాగస్వామ్యం చేయడం తదితర ముఖ్యాంశాలపై సమగ్రంగా చర్చించి తుది నిర్ణయాలు తీసుకోనున్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న యాదవ సంఘాల నాయకులు,అఖిల భారత యాదవ మహాసభ పదాధికారులు, యాదవ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు, యువజన, మహిళా నాయకులు, ప్రజాప్రతినిధులు, మేధావులు, యాదవ సమాజ ప్రముఖులందరూ ఈ సమావేశానికి పెద్ద సంఖ్యలో హాజరై, తమ విలువైన సూచనలు, సలహాలు అందించి విద్యార్థి వసతి గృహ నిర్మాణ నిధుల సమీకరణ యాత్రను విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యాదవ చారిటబుల్ ట్రస్ట్ వర్కింగ్ ప్రెసిడెంట్ సందనవేణి రాజేందర్ యాదవ్,గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం అధ్యక్షులు సలేంద్ర రాములు యాదవ్,అఖిల భారత యాదవ మహాసభ యువజన విభాగం అధ్యక్షులు అట్ల సాగర్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## వర్షపు నీటిని ఒడిసిపట్టాలి

**ఇంకుడు గుంతలతోనే భూగర్భ జలాల పెంపు**

**మున్సిపల్ చైర్మన్ వేముల నాగలక్ష్మి**



**ధర్మపురి, ఆగస్ట్02 (వుదయం ప్రతినిధి):**

ప్రతి ఒక్కరూ వర్షపు నీటిని వృ థా చేయకుండా ఒడిసిపట్టి, భూ గర్భ జలాలను పెంపొందించాల ని ధర్మపురి మున్సిపల్ చైర్మన్ వేముల నాగలక్ష్మి పిలుపునిచ్చారు.స్థానిక 9వ వార్డులో మున్సిపల్ ఆధ్వర్యంలో ఆది వారం నిర్వహించిన క్యాచ్ ది రైన్ అవగాహన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొ న్నారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ వర్షపు నీరు వ థాగా పోకుండా ప్రతి ఇంటి వద్ద తప్పనిసరిగా ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. నీటి సంరక్షణ వ్యవస్థలను ఏర్పాటు చేసుకోవడం ద్వా రా భవిష్యత్ తరాలకు తీవ్ర నీటి కొరతఏర్పడకుండా కాపాడు కోవచ్చని పేర్కొన్నారు.ఎక్కడ వర్షం పడితే అక్కడే ఎప్పుడు పడితే అప్పుడే నీటిని ఒడిసి పట్టండి అనే నినాదంతో పట్టణ ప్రజలందరు భాగస్వాములు కావాలని కోరారు.ఈ కార్యక్ర మంలో మున్సిపల్ కమిషనర్ ఎం. శ్రీనివాస్, వార్డు కౌన్సిలర్ విరవేణి నాగలక్ష్మి, మున్సిపల్ మేనేజర్ గంగాధర్,సానిటరీ ఇన్స్పెక్టర్ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## వార్డు సభ్యుల ఫోరం జగిత్యాల అర్బన్ మండల ఇన్‌చార్జిగా.. లైశెట్టి నాగరాజు

**జగిత్యాల ఆగస్టు 02 (వుదయం ప్రతినిధి)**



జగిత్యాల అర్బన్ మండల వార్డు సభ్యుల ఫోరం ఇంచార్జిగా తిప్పన్నపేట గ్రామపంచాయతీ 7వ వార్డు సభ్యులు లైశెట్టి నాగరాజును నియమించారు అ ఫోరం వ్యవస్థాపక అధ్యక్షురాలు నాగవల్లి జ్యోతి మహేష్ ఆదేశాల మేరకు జిల్లా ఇంచార్జి షకీల్ నియామక పత్రాన్ని నాగరాజుకు అందజేశారు ఈ సందర్భంగా లైశెట్టి నాగరాజు మాట్లాడుతూ జగిత్యాల అర్బన్ మండలంలోని వార్డు సభ్యులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం అధికారుల దృష్టికి తీసుకెళ్లి నిరంతర కృషి చేస్తానన్నారు వార్డు సభ్యుల హక్కుల పరిరక్షణ గ్రామాభివృద్ధి స్థానిక సమస్యల పరిష్కారానికి ఫోరం వేదికగా పని చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫోరం నాయకులు వార్డు సభ్యులు స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొని నాగరాజుకు శుభాకాంక్షలు తెలిపారు.

## జువ్వాడి నర్సింగరావు ను సన్మానించిన ఆల్ ఇండియా వెలమ అసోసియేషన్ నేతలు..



**కోరుట్ల ఆగస్టు 02 (వుదయం ప్రతినిధి)**

తెలంగాణ రాష్ట్ర తొలి వెలమ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులైన జువ్వాడి నర్సింగరావు ను ఆల్ ఇండియా వెలమ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం హైదరాబాద్‌లో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ వెలమ సమాజ అభ్యున్నతి సంక్షేమం కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన వెలమ కార్పొరేషన్ కు తొలి చైర్మన్ గా జువ్వాడి నర్సింగరావు నియమితులు కావడం సమాజానికి గర్వకారణమని పేర్కొన్నారు. ఆయన నాయకత్వంలో వెలమ కార్పొరేషన్ ద్వారా సంక్షేమ కార్యక్రమాలు మరింత సమర్థవంతంగా అమలై సమాజ అభివృద్ధికి దోహదపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం జువ్వాడి నర్సింగరావు ను శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేసి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు ఈకార్యక్రమంలో ఆల్ ఇండియా వెలమ అసోసియేషన్ రాష్ట్ర జిల్లా నాయకులు వెలమ సంఘ ప్రతినిధులు ప్రముఖులు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన సంఘ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తిప్పాపూర్ డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం..!

**వెంటనే స్పందించిన మున్సిపల్ యంత్రాంగం**

**కౌన్సిలర్ మైలారం శ్రీనివాస్ చొరవతో శాశ్వత పరిష్కారానికి చర్యలు**



**వేములవాడ, ఆగస్టు 02 (వుదయం ప్రతినిధి) :**

ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఆచరణలో చూపించడం ద్వారానే ప్రజాప్రతినిధులపై విశ్వాసం మరింత బలపడుతుంది. సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేసే ప్రజాప్రతినిధులే ప్రజల మన్ననలు పొందుతారు,ఈ కోణంలో తిప్పాపూర్ 8వ వార్డు కౌన్సిలర్ మైలారం శ్రీనివాస్ స్థానిక సమస్యలను ఎప్పటికప్పుడు మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకెళ్తూ పరిష్కారానికి కృషి చేస్తున్నారు. వివరాల్లోకెళ్తే తిప్పాపూర్ ఏరియా ఆస్పత్రి ఎదుట దశాబ్దకాలంగా ప్రజలను ఇబ్బంది పెడుతున్న డ్రైనేజీ సమస్యకు ఎట్టకేలకు శాశ్వత పరిష్కారం లభించింది,ప్రజా సమస్యల పరిష్కారంలో చిత్తశుద్ధి, సమన్వయం, వేగవంతమైన స్పందన ఉంటే ఎంతకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలకైనా శాశ్వత పరిష్కారం సాధ్యమేనని వేములవాడ మున్సిపల్ యంత్రాంగం మరోసారి చాటిచెప్పింది,వేములవాడ మున్సిపల్ పరిధిలోని తిప్పాపూర్ ఏరియా ఆస్పత్రి ఎదుట ఏళ్ల తరబడి డ్రైనేజీలో మట్టి, చెత్తాచెదారం, ప్లాస్టిక్ వ్యర్థాలు పేరుకు పోవడంతో మురుగునీటి ప్రవాహం పూర్తిగా నిలిచిపోయేది. ఫలితంగా ప్రధాన రహదారిపై మురుగునీరు నిలిచి తీవ్ర దుర్వాసన వెదజల్లడంతో పాటు ఆస్పత్రికి వచ్చే రోగులు, స్థానిక ప్రజలు, ప్రయాణికులు నిత్యం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారు,ఈ సమస్యను గత నెలలో స్థానిక కౌన్సిలర్లు ఎల శ్రీనివాస్, మైలారం శ్రీనివాస్ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు దృష్టికి తీసుకెళ్లగా ఆయన వెంటనే స్పందించి ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాన్ని చేపట్టాలని అధికారులను ఆదేశించారు. జేసీబీ సహాయంతో డ్రైనేజీలో పేరుకుపోయిన మట్టి, చెత్త, వ్యర్థాలను తొలగించి సమస్యను కొంత వరకు పరిష్కరించారు. అయితే డ్రైనేజీ పైపుల లోపల సంవత్సరాలుగా పేరుకుపోయిన చెత్తాచెదారం కారణంగా మురుగునీటి ప్రవాహం అనివార్య కారణాల వలన పూర్తిస్థాయిలో పునరుద్ధరించబడలేదు దీంతో స్థానిక 8వ వార్డు కౌన్సిలర్ మైలారం శ్రీనివాస్ మరోసారి మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు దృష్టికి తీసుకెళ్లగా, ఆయన వెంటనే స్పందించి సంబంధిత అధికారులకు ప్రత్యేక ఆదేశాలు జారీ చేశారు.ఆదివారం మున్సిపల్ సిబ్బంది డ్రైనేజీలోకి స్వయంగా దిగి అడ్డంకిగా ఉన్న చెత్తను తొలగించడమే కాకుండా ప్రత్యేక వాటర్ ప్రెషర్ పరికరాలు,సైడ్ డగ్గర్ ట్రాక్టర్ల సహాయంతో పైపుల లోపల పేరుకుపోయిన వ్యర్థాలను పూర్తిగా బయటకు పంపించి డ్రైనేజీలోని మురుగునీటి ప్రవాహాన్ని సాధారణ స్థితికి చేరి డ్రైనేజీ నుండి మురికినీరు వెళ్లేలా సమస్యను తీర్చారు, దీంతో దశాబ్దకాలంగా వేధిస్తున్న సమస్యకు శాశ్వత పరిష్కారం లభించింది.ఈ సందర్భంగా 8వ వార్డు కౌన్సిలర్ మైలారం శ్రీనివాస్ మాట్లాడుతూ గత నెలలో ప్రారంభించిన పనులు కొంతవరకు పూర్తయినా మిగిలిన సమస్యను మరోసారి మున్సిపల్ చైర్మన్ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించారని తెలిపారు. ప్రస్తుతం డ్రైనేజీలో అమర్చిన పైపు వ్యాసం చిన్నదిగా ఉండటంతో తరచూ చెత్తాచెదారం పేరుకుపోయి మురుగు నీటి ప్రవాహానికి ఆటంకం కలుగుతోందన్నారు,ఈ సమస్య మళ్లీ తలెత్తకుండా ఉండాలంటే ప్రస్తుతం ఉన్న చిన్న పైపును తొలగించి అధిక వ్యాసం కలిగిన కొత్త పైపును ఏర్పాటు చేయాలని మున్సిపల్ చైర్ పర్సన్ పుల్కం రాజును కోరినట్లు ఆయన తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారంలో వెంటనే స్పందించిన మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, మున్సిపల్ కమిషనర్ లోకేష్, సానిటరీ ఇన్స్పెక్టర్ సుకుమార్, జవాన్ వేణు, సిబ్బందికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తిప్పాపూర్ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తూ ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు అధికారుల దృష్టికి తీసుకెళ్తూ పరిష్కారానికి కృషి చేస్తానని స్పష్టం చేశారు.

## మానకొండూరులో విద్యుత్ ప్రజా బాట కార్యక్రమం



**మానకొండూర్ ఆగస్టు02 (వుదయం ప్రతినిధి):**

విద్యుత్ ప్రజా బాట కార్యక్రమంలో భాగంగా మానకొండూరు సెక్షన్ పరిధిలోని పోచంపల్లి సబ్‌స్టేషన్ నందు మానకొండూరు మండలంలోని ప్రజా ప్రతినిధులు మరియు రైతులకు విద్యుత్ పంపిణీ వ్యవస్థ , సబ్ స్టేషన్ యొక్క పనితీరు, సోలార్ విద్యుత్తు మరియు విద్యుత్ ప్రమాదాలు జరిగే విధానము మరియు వాటి నియంత్రణ గురించి మానకొండూరు విద్యుత్ శాఖ ఏఈ రాచమల్ల సత్యనారాయణ అవగాహన కల్పించడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో మండలంలోని గ్రామ సర్పంచులు ఉపసర్పంచులు, మండల కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్, మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల చైర్మన్లు మరియు రైతులు పాల్గొనడం జరిగినది.

## మంథనీ విద్యా దివ్యతను విశ్వవ్యాప్తం చేద్దాం

**పదవీ విరమణ చేసిన ఉపాధ్యాయులకు ఘన సన్మానం**

**– ప్రతిభా విద్యార్థులకు ఆర్థిక ప్రోత్సాహకాలు అందించేందుకు దాతల ముందుకు రాక**




**మంథనీ, ఆగస్టు 2: వుదయం ప్రతినిధి**

మంథనీ విద్యా వైభవాన్ని విశ్వవ్యాప్తం చేసి, విద్యార్థుల్లో సృజనాత్మక విద్యను ప్రోత్సహించాలని ప్రముఖ విద్యావేత్త కొండేల మారుతి పిలుపునిచ్చారు. ఆదివారం "విద్య విశ్వ తేజితం" అనే నినాదంతో మంథనీ విద్యార్థియువత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్యంగా మాట్లాడారు. బోగోజు శ్రీనివాస్ అధ్యక్షతన, చందుపట్ల సుధాకర్ రెడ్డి నిర్వహణలో జరిగిన ఈ కార్యక్రమంలో ఇటీవల పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయులు బిరుదు మధుసూదన్, బోనాల రవీందర్ లను ఘనంగా సన్మానించారు. త్రిభాషా ప్రాచుర్యకార్యక్రమంలోభాగంగా ప్రముఖ హిందీ పండిట్ మంజుల టీచర్ మాట్లాడుతూ, భాషా వికాసం కోసం తనవంతు కృషి చేస్తానని తెలి పారు. ఈ సందర్భంగా ఆమెను నిర్వాహకులు అభినందించి సత్కరించారు.ప్రతిభావంతులైన విద్యార్థులకు ఆర్థిక ప్రోత్సాహకాలు అందించే లక్ష్యంతో చేపట్టిన కార్యక్రమానికి ఇప్పటికే 50 మందికి పైగా దాతలు ముందుకువచ్చారని నిర్వాహకులు తెలిపారు. ఇందు కోసం ప్రత్యేక కార్యాచరణ బృందాన్ని ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. మంథనీ విద్యారంగ అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని నారమల్ల కృష్ణ, వనజా రాణి, కృష్ణకుమారి తదితరులు తమ ప్రసంగాల్లో పేర్కొన్నారు. కార్యక్రమంలో పలువురు విద్యావేత్తలు, దాతలు, విద్యార్థులు, యువత పాల్గొన్నారు.

## చవితి పర్వదినం పల్లకి సేవ స్వామివారికి పంచామృతలతో అభిషేకం...

**ముడుపుల సమర్పణ ఉచిత అమృత నిర్గుండీ కషాయ వితరణ...**



**జగిత్యాల ఆగస్టు 02 (వుదయం ప్రతినిధి)**

పురస్కరించుకొని శ్రీ సూర్య ధన్వంతరి ఉషాచాయ సమేత శ్రీ సూర్యనారాయణ స్వామికి పంచామృతాలతో అభిషేకం నిర్వహించి స్వామివారికి పల్లకి సేవ ముడుపుల సమర్పణ ఉచిత అమృత నిర్గుండి కషాయ వితరణ చేపట్టారు ఆదివారం సూర్యభగవానునికి ప్రత్యేకమైన దినమని అందులో భాగంగా ఆదివారం హిందూ సాంప్రదాయంలో సూర్య భగవానునికి అంకితమైన పవిత్రమైన రోజుగా ఈ రోజున సూర్యదేవుని ఆరాధించిన వాళ్ళ ఆరోగ్యం ఆయుష్మాన్ భవం విజయం ధనం ప్రసిద్ధి లభిస్తాయని విశ్వాసం ఉంది తదియ పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీ సూర్య ధన్వంతరే దేవాలయంలో శ్రీ సూర్యభగవానునికి ప్రత్యేక పూజలు అనంతరం పల్లకి సేవ నిర్వహించారు అనంతరం అమృత నిర్గుండే కషాయం వితరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఫౌండర్ అండ్ డాక్టర్ చైర్మన్ వడ్డగట్ల రాజన్న వర్కింగ్ ప్రెసిడెంట్ వోడ్నాల శ్రీనివాస్ కోశాధికారి గోపి స్వాతి బారతాల రాజ సాగర్ అంశాని శంకరయ్య వేముల రాజేష్ ఎలిమెల్ల సత్యనారాయణ రెడ్డి గంగమ్మ నాగభూషణం అర్చకులు శ్రీహరి భక్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# మహబూబ్ నగర్ | మెదక్ - ఉమ్మడి జిల్లాల వార్తలు



## భానూరు ధన మైసమ్మ బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జీఎంఆర్

**పటాన్చెరు (వుదయం):** పటాన్చెరు మండలం భానూరు గ్రామంలో ఆదివారం నిర్వహించిన శ్రీశ్రీశ్రీ ధనమైసమ్మ తల్లి బోనాల ఉత్సవాల్లో పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆలయంలో అమ్మవారిని దర్శించుకుని..ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు ఎమ్మెల్యే జీఎంఆర్ ను ఘనంగా సన్మానించారు. ఆలయాల అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తామని తెలిపారు. అమ్మ వారి కృపతో ప్రజలు దరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, గోపాల్, శ్యాంసుందర్ రెడ్డి, శ్రీనివాస్, ఆలయ కమిటీ సభ్యులు, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఫొటోలు పంపాలా... ఊపిరాడక చావాలా?

- గద్వాల మున్సిపల్ కమిషనర్ 'చరవాణి' విన్యాసాలు!
- రెండు నెలలుగా కుంట వీధి నరకకూపం.. కుళ్లిపోతున్న మురుగు కాలువలు
- నేరుగా చరవాణిలో మొరపెట్టుకున్నా కదలని యంత్రాంగం.. స్థానికుల ఆగ్రహజ్వాలలు

**గద్వాల ఆగస్టు 02 (వుదయం బ్యూరో)**

బాధ్యత మరచారు... పాలనను గాలికి వదిలేశారు! ప్రజారోగ్యంతో చెలగాటమాడుతూ గద్వాల మున్సిపల్ యంత్రాంగం నిద్రమత్తులో జోగుతోంది. పట్టణంలోని 34వ వార్డు కుంట వీధిలో పారిశుద్ధ్య వ్యవస్థ పూర్తిగా విఫలమై, పరిసరాలు నరకాన్ని తలపిస్తున్నా అధికారుల్లో చలనం కరువైంది. గత రెండు నెలలుగా మురుగు కాలువలు శుభ్రం చేయకపోవడంతో చెత్తాచెదారం పేరుకుపోయి, వీధులన్నీ కుళ్లిపోయి తీవ్ర దుర్వాసన వెదజల్లుతున్నాయి. దోమలు విపరీతంగా విరుచుకుపడుతుండటంతో పసి పిల్లలు, వృద్ధులు రోగాల బారిన పడి విలవిలలాడుతున్నారు. 'ఫోటో' సర్వస్.. కమిషనర్ వింత వైఖరి! తాము అనుభవిస్తున్న నరకం గురించి స్థానికులు నేరుగా చరవాణి (ఫోన్) లో మున్సిపల్ కమిషనర్‌కు ఫోన్ చేసి మొరపెట్టుకున్నా ఆయన మనసు కరగలేదు. సమస్య తీవ్రతను వివరించి విన్నవించినా... వెంటనే పారిశుద్ధ్య సిబ్బందిని క్షేత్రస్థాయికి పంపించాల్సింది పోయి, "నాకు లొకేషన్, ఫొటోలు తీసి పంపండి" అంటూ ఏసీ గది దాటకుండా నిర్లక్ష్యంగా సమాధానమివ్వడంపై ప్రజలు మండిపడుతున్నారు. సమస్య తీవ్రతను స్పష్టంగా చెప్పినా పట్టించుకోకుండా, నిర్ధారణ బాధ్యతను కూడా బాధితులపైనే నెట్టేసే ఈ 'ఫోటో' సర్వస్ పంథాపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మున్సిపల్ అధికారులపై ప్రశ్నల వర్షం: జీతాలు ఎందుకు దండగ?: ఏ వార్డులో ఏ పారిశుద్ధ్య సిబ్బంది పని చేస్తున్నారో తెలియని స్థితిలో మున్సిపల్ పాలన ఉందా? కనీస పర్యవేక్షణ లేనప్పుడు అధికారుల పర్యవేక్షణ ఏమైనట్లు? ప్రజలే కాపలాదార్లా?: ఫోన్ చేసి చెప్పినా నమ్మకుండా... బాధితులే ఆధారాలు వెతికి, ఫొటోలు తీసి, లొకేషన్లు షేర్ చేస్తే తప్ప అధికారులు కుర్చీలు దిగరా? ప్రాణాలు పోవాల్సిందేనా?: రోగాలు విజృంభించి ప్రాణాలు మీదికి వచ్చేదాకా ఈ మున్సిపల్ యంత్రాంగం కళ్లు తెరవదా? హెచ్చరిక: ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు ఫోన్లలో సాకులు చెప్పడం మానేసి, వెంటనే కుంట వీధిలో దిగి మురుగు కాలువలను శుభ్రం చేయాలి. లేని పక్షంలో మున్సిపల్ ఆఫీసును ముట్టడించి, కమిషనర్ ఛాంబర్ ముందే నిరసన తెలుపుతామని స్థానికులు తీవ్రస్థాయిలో హెచ్చరిస్తున్నారు.






## సంగారెడ్డి నల్లపోచమ్మ ఆలయంలో భక్తుల సందడి

**సంగారెడ్డి వుదయం.** సంగారెడ్డి పట్టణంలోని నల్లపోచమ్మ ఆలయంలో ఆషాఢ మాసం ఆదివారం సందర్భంగా భక్తుల సందడి నెలకొంది. అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. మహిళలు అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయంలోని రేణుక ఎల్లమ్మ ఆలయంలోనూ భక్తుల రద్దీ కనిపించింది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయాల వద్ద పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

## గ్రామ అభివృద్ధి పనులను ప్రారంభించిన సర్పంచ్ మురళి గౌడ్

**వుదయం న్యూస్ శివ్వంపేట ఆగస్ట్ 2....**

మెదక్ జిల్లా శివ్వంపేట మండల పరిధిలోని పిల్లుట్ల గ్రామాభివృద్ధే లక్ష్యంగా పిల్లుట్ల గ్రామంలో నూతన సిసి రోడ్డు నిర్మాణ పనులను ఈరోజు సర్పంచ్ మురళి గౌడ్ ఆధ్వర్యంలో అధికారికంగా ప్రారంభించారు. అంతరం సర్పంచ్ మాట్లాడుతూ గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు తమ వంతు కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ రోడ్డు నిర్మాణ పనులకు *నర్సాపూర్ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి తమ పూర్తి సహకారాన్ని అందించారని, వారి సహకారం మరువలేమని సర్పంచ్ పేర్కొన్నారు. గ్రామాభివృద్ధిపై ప్రత్యేక చొరవ చూపి సహకరించిన ఆవుల రాజిరెడ్డి గారికి ఈ సందర్భంగా సర్పంచ్ మరియు గ్రామస్తులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉప్ప సర్పంచ్,వార్డుసభ్యులు గ్రామ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.



## సదాశివపేటలో బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే చింత ప్రభాకర్

**సంగారెడ్డి వుదయం**

సదాశివపేట పట్టణంలో ఆషాఢ మాసం సందర్భంగా వివిధ కుల సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన బోనాల ఉత్సవాలు, ఊరేగింపుల్లో సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ పాల్గొని అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.పద్మశాలి పతకేరి, గొల్లకేరి పద్మశాలి సంఘం, కురుమ సంఘం, రాఘవేంద్రనగర్ బోనాలు, మహంకాళి ఆలయం, చాపలకేరి మహంకాళి బోనాలు, బంగారు మైసమ్మ బోనాలు, గొల్ల యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఉత్సవాల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఎమ్మెల్యే చింత ప్రభాకర్‌కు ఘన స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు.అనంతరం ఎమ్మెల్యే ప్రజలతో మమేకమై వారితో ముచ్చటిస్తూ బోనాల ఊరేగింపులో పాల్గొన్నారు.కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ చింత గోపాల్, పట్టణ అధ్యక్షుడు వీరేశం, చింత సాయినాథ్, చెన్నకర్, కౌన్సిలర్ సోమశేఖర్, శ్రీధర్ రెడ్డి, అశోక్ గౌడ్, చిక్కుల మల్లేశం, నగేష్, సంక్షయ్ గౌడ్, నక్క పప్పి, నాని, శ్రీకాంత్, నల్ల సుధాకర్, మెరుగు శంకర్, మాజీ సర్పంచ్ పెద్దగొల్ల శ్రీహరి, మహిళలు, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా గ్రామదేవతలకు బోనాలు

**మెదక్ జిల్లా వుదయం**

నిజాంపేట మండల పరిధిలోని చల్మెడ గ్రామంలో ఆదివారం ఆషాడ మాసాన్ని పురస్కరించుకొని గ్రామస్తులందరీ సహకారంతో కులాలకు అతీతంగా గ్రామదేవతలకు బోనాలను సమర్పించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామంలో గత 6 సంవత్సరాల నుండి అన్ని కుల సంఘాల ఆధ్వర్యంలో గ్రామదేవతలకు ప్రతి సంవత్సరం లస్కర్ బోనాలను పురస్కరించుకొని గ్రామస్తులందరము కలిసి ధూప దీప నైవేద్యాలతో గ్రామదేవతలకు బోనాలు సమర్పించారు.అ గ్రామదేవతల అమ్మవారి కృపతో గ్రామ మండల ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలు బాగుండాలని, ప్రజలంతా సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని గ్రామదేవతలకు వేడుకున్నామన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముత్యం రెడ్డి, గ్రామ సర్పంచ్ బొమ్మన మల్లేశం,ఆలయ కమిటీ చైర్మన్ అక్కపల్లి రాంరెడ్డి, బాజా రమేష్, ఉప సర్పంచ్ ఆకుల మహేందర్, డైరెక్టర్ బాజా రమేష్, రాజు, అబ్బాస్,బొమ్మెన శ్రీనివాస్, ఎల్లం గౌడ్, కారోబార్ రమేష్, తదితరులు పాల్గొన్నారు.



## కష్టసుఖాల్లో అండగా నిలిచేవాడే నిజమైన స్నేహితుడు

- మాజీ ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్

**దౌల్తాబాద్, ఆగస్టు 2(వుదయం):** స్నేహానికి కుల, మత, ప్రాంత, వయో భేదాలు అడ్డుకావని, కష్టసుఖాల్లో ఒకరికొకరు తోడుగా నిలిచే వ్యక్తే నిజమైన స్నేహితుడని మాజీ ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్ పేర్కొన్నారు.ఆదివారం స్నేహితుల దినోత్సవాన్ని పురస్కరించుకుని రాయపోల్‌లో తన ఆత్మీయ మిత్రులతో కలిసి ఆయన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఫారూఖ్ హుస్సేన్ మాట్లాడుతూ, జీవితంలో ఎదురయ్యే సుఖదుఃఖాలను స్నేహితులతో పంచుకుంటే మనసుకు ధైర్యం, ఊరట లభిస్తాయని అన్నారు. ఎక్కడో పుట్టి, ఎక్కడో పెరిగిన ఇద్దరు వ్యక్తుల మధ్య ఎలాంటి కులమత భేదాలు లేకుండా ఏర్పడే అనుబంధమే నిజమైన స్నేహమని పేర్కొన్నారు. నిజమైన స్నేహం కాలంతో మరింత బలపడుతుందని, కష్టకాలంలో అండగా నిలిచి, ఆనంద సమయంలో సంతోషాన్ని పంచుకునే వ్యక్తే అసలైన స్నేహితుడని తెలిపారు. ఈ సందర్భంగా సికిందర్, గంప మహేందర్, శ్రీనివాసు, బుచ్చన్న, చింతకింది మంజూర్, రమేష్, వెంకట్‌రెడ్డి తదితర స్నేహితులతో కలిసి ఆత్మీయంగా గడిపారు.సుమారు గంటపాటు పరస్పరం పలకరించుకుంటూ పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ఒకరి ఆరోగ్య పరిస్థితులను మరొకరు అడిగి తెలుసుకుంటూ, అందరూ ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు.చివరగా, స్నేహం జీవితానికి వెలుగునిచ్చే వెన్నెల వంటిదని, ఎన్ని సంవత్సరాలు గడిచినా స్నేహితుల మధ్య ప్రేమ, ఆప్యాయత, ఆత్మీయత చిరస్థాయిగా నిలవాలని ఫారూఖ్ హుస్సేన్ ఆకాంక్షించారు.


## టి ఆర్ ఎస్ లో ఖాజీపూర్ యువకుల చేరిక

- ఎర్రోళ్ల రవికుమార్ కు గ్రామ అధ్యక్షుడిగా నియామకం

**నారాయణపేట టౌన్ ,ఆగస్టు 02(వుదయం ప్రతినిధి):** నారాయణపేట జిల్లా మద్దూర్ మండలం ఖాజీపూర్ గ్రామానికి చెందిన యువకులు ఎర్రోళ్ల రవికుమార్, దాసరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో పలువురు యువకులు ఆదివారం తెలంగాణ రక్షణ సేన పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా అధ్యక్షులు గవినోళ్ల శ్రీనివాస్ వారికి పార్టీ కండువా కప్పి ఘనంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా పార్టీ బలోపేతం దిశగా సేవలందించాలనే లక్ష్యంతో ఎర్రోళ్ల రవికుమార్‌ను ఖాజీపూర్ గ్రామ తెలంగాణ రక్షణ సేన పార్టీ అధ్యక్షుడిగా నియమిస్తూ నియామక పత్రాన్ని గవినోళ్ల శ్రీనివాస్ అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గవినోళ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రక్షణ సేన పార్టీ సిద్ధాంతాలను పంచ జన్య కార్యక్రమాలను గ్రామ గ్రామాన ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. పార్టీ అభివృద్ధి కోసం ప్రతి కార్యకర్త నిబద్ధతతో పని చేయాలని, ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని కోరారు. అలాగే పార్టీ జాతీయ నాయకురాలు కవిత ను తెలంగాణ ముఖ్యమంత్రిగా చూడాలనే లక్ష్యంతో ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని ఆయన పిలుపు నిచ్చారు.పార్టీలో చేరిన ఎర్రోళ్ల రవికుమార్, దాసరి శ్రీనివాస్లకు గవినోళ్ల శ్రీనివాస్ ప్రత్యేక అభినందనలు తెలియజేస్తూ, పార్టీ బలోపేతానికి వారి సేవలు కీలకమవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మద్దూర్ మండల తెలంగాణ రక్షణ సేన పార్టీ ప్రధాన కార్యదర్శి పిల్లి వెంకటయ్య, పార్టీ జిల్లా నాయకులు పల్లెబండ నర్సిములు, పేరపల్లికి చెందిన కే. కవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



## బాధ్యతలు వేరైనా... చెలిమి ఒకటే!




- అట్టహాసంగా ఉండవెల్లి పూర్వ విద్యార్థుల 'ఆత్మీయ కలయిక'
- 'ఆస్తుల కంటే ఆప్తులే గొప్ప సంపద'... మధుర జ్ఞాపకాల్లో 2006-07 బ్యాచ్

**ఉండవెల్లి ఆగస్టు 02 (వుదయం కరస్పాండెంట్)**

ఉద్యోగాలు, కుటుంబ బాధ్యతల రీత్యా దేశంలోని వేర్వేరు ప్రాంతాల్లో స్థిరపడినా తమ మనస్సులు ఎప్పుడూ ఒకేతాటిపై ఉంటాయని చాటారు ఉండవెల్లి జడ్పీహెచ్ఎస్ 200607 విద్యా సంవత్సరపు పూర్వ విద్యార్థులు. ఆదివారం పాఠశాల ప్రాంగణంలో సమకూడిన పూర్వ మిత్రులు చిన్ననాటి కబుర్లు పంచుకున్నారు. పాఠశాల గడపలో రూపుదిద్దుకున్న మా స్నేహం కాలపరీక్షను తట్టుకుని మరింత బలపడింది. ప్రపంచమంతా దూరమైనా నీడలా వెంట నిలిచేవాడే నిజమైన స్నేహితుడని, అలాంటి బంధాలను జీవితాంతం కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత" అని విద్యార్థులు పేర్కొన్నారు.హాజరైన పూర్వ విద్యార్థులు: ఈ స్నేహోత్సవ కార్యక్రమంలో కిరణ్, మనోహర్, జగ్గుల అశోక్‌బాబు, వరికుంట్ల అనిల్, జయ్యన్న, లోకేష్ యాదవ్, షేక్ ఖాజా బాషా, పరమేష్, కాసిం భాషా, జానకిరాముడు, రామాంజనేయులు, హెచ్. కుమార్, కంచుపాడు లక్ష్మన్న, హరికృష్ణ, రవికుమార్, నాగ మధు, రమేష్, సురేంద్ర, చిన్న రాముడు, లక్ష్మిరెడ్డి, లోకేష్, విష్ణు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రావ్యాలకు యువత దూరంగా ఉండాలి

- కావేరి యూనివర్సిటీలో 'నశా ముక్త యువ
- వర్గల్ లో వికసిత్ భారత్' కార్యక్రమం
- వర్చువల్‌గా యువతతో సంభాషించిన ప్రధాని నరేంద్ర మోదీ

**వుదయం, సిద్దిపేట ప్రతినిధి**

యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని మై భారత్ నిర్వహిస్తున్న "నశా ముక్త యువ ఫర్ వికసిత్ భారత్ సంకల్ప్ అభియాన్" కార్యక్రమంలో భాగంగా, ప్రధానమంత్రి దేశవ్యాప్తంగా యువతతో ఆదివారం వర్చువల్‌గా సంభాషించారు.సిద్ధిపేట జిల్లా వేదికగా వర్గల్‌లోని కావేరి యూనివర్సిటీలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు జిల్లా యువజన అధికారి ఎం. రంజిత్ రెడ్డి తెలిపారు. మాదక ద్రవ్యాల వినియోగ నిర్మూలన, ఆరోగ్యకరమైన జీవనశైలి ప్రోత్సాహం, యువతలో సామాజిక బాధ్యత పెంపొందించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమన్నారు.దేశవ్యాప్తంగా సుమారు 10 వేల కేంద్రాల నుంచి కోటి మందికి పైగా యువత, మై భారత్ వాలంటీర్లు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, యువజన సంఘాల సభ్యులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా యువత నశా ముక్తి ప్రతిజ్ఞ చేసి, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండటంతో పాటు ఇతరులను కూడా చైతన్యపరిచేందుకు సంకల్పించారు. "ఏక్ సంకల్ప్ - ఏక్ భారత్, నశా ముక్త యువ - ఫర్ వికసిత్ భారత్", "Gen Z Against Addiction" నినాదాలతో యువతను చైతన్యపరిచారు. అదేవిధంగా వచ్చే 100 వారాల పాటు ప్రతి ఆదివారం యువత భాగస్వామ్యంతో అవగాహన కార్యక్రమాలు, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, ఫిట్‌నెస్, ధ్యానం, సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లా స్థాయిలో జానపద గీతాలు, మైమ్, షార్ట్ ఫిల్మ్స్/రీల్స్, చిత్రలేఖనం, వాదోపవాదం, నినాద రచన పోటీలు నిర్వహించి విజేతలను రాష్ట్ర స్థాయికి ఎంపిక చేస్తామని చెప్పారు.గ్రామసభల ద్వారా నశా ముక్త సంకల్ప సభలు, అవగాహన కార్యక్రమాలు, కౌన్సెలింగ్, క్రీడలు, సంతకాల సేకరణ, సోషల్ మీడియా ప్రచారం, తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమాలు కూడా చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ ప్రచారం ఆగస్టు 14, 2026న న్యూఢిల్లీలో జరిగే జాతీయ నశా ముక్త యువ కాన్క్లేవ్‌తో ముగియనుందని, దేశవ్యాప్తంగా విశేష ప్రతిభ కనబరిచిన యువతను ఆ సందర్భంగా సత్కరించనున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కావేరి యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డా. వి. ప్రవీణ్ రావు, రిజిస్ట్రార్ డా. శ్రీనివాసులు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.




## శ్రీరామ రజక సంఘం కార్యవర్గం ఎన్నిక



**వుదయం, సిద్దిపేట ప్రతినిధి**

సిద్దిపేట పట్టణ శ్రీరామ రజక సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘ అధ్యక్షుడిగా నారాయణరావుపేట శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా చెవిటి గణేష్ ఎన్నికయ్యారు. మిగతా కార్యవర్గ సభ్యులను కూడా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారి చెవిటి కిరణ్ తెలిపారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు నారాయణరావుపేట శ్రీనివాస్ మాట్లాడుతూ, సంఘాన్ని మరింత బలోపేతం చేయడంతో పాటు రజకుల సంక్షేమం, అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని అన్నారు. సభ్యుల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తామని, సంఘ సభ్యులందరికీ అండగా నిలుస్తామని తెలిపారు.సంఘ ఐక్యతను పెంపొందించడంతో పాటు సంఘ అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తామని తెలిపారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చెవిటి శీను, అంతగిరి శీను, బోనగిరి మధు, నారాయణరావుపేట మహేష్, అంతగిరి అజయ్ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పేట లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్నేహితుల దినోత్సవం




స్నేహం భగవంతుడు ప్రసాదించిన గొప్ప వరమని మనసులో పుట్టి మట్టిలో కలిసే వరకు కలిసి ఉండే బంధం స్నేహం అని లయన్స్ క్లబ్ పాస్ట్ డిస్ట్రిక్ గవర్నర్ డాక్టర్ హరి నారాయణ్ బట్టడ్ అన్నారు. ఆదివారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద ఫార్క్ లో స్నేహితుల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా ఫ్రెండ్ షిప్ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పేదలకు అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు రవి గౌడ్ ,కార్యదర్శి మోహన్ ,జనార్ధన్ ,ఆత్మ రాం ఏడికే ,శ్రీనివాస్ లాహోటి ,భీమ్ చందర్ గౌడ్ ,సాయి నాథ్ ,బాలాజీ కాంబ్లె, సురేందర్ చారి తదితరులు పాల్గొన్నారు.

## రైతులను తప్పదోవ పట్టించే కథనాలు ఆపాలి

- రైతులు, వ్యవసాయం మార్కెట్ కమిటీ చైర్మన్ ,పేరపళ్ళ సర్పంచ్

**నారాయణపేట ఆగస్టు 02 (వుదయం ప్రతినిధి)**

నారాయణపేట జిల్లా కేంద్రంలోని సివిఆర్ భవన్లో రైతులతో కలిసి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సదాశివ రెడ్డి పేరపళ్ళ సర్పంచ్ ఆంజనేయులు, రైతులతో ఆదివారం సమావేశం నిర్వహించారు. అనంతరం పేరపళ్ళ రైతులు సర్పంచ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సదాశివారెడ్డి లు మాట్లాడుతూ నారాయణపేట అభివృద్ధి కోసం నిరంతరం పనిచేసే పార్టీ కాంగ్రెస్ పార్టీ 69 జీవో ప్రాజెక్టు తెచ్చిందే ఈ ప్రాంతం అభివృద్ధి చేయాలని అలాంటి అభివృద్ధి చేస్తున్న నాయకుల మీద పార్టీ మీద తప్పుడు ఆరోపణలు చేస్తూ సంబంధం లేని విషయాలను అంటగడుతూ పూర్తి నిజా నిజాలు తెలుసుకోకుండా పత్రికల్లో ప్రకటనలు వచ్చాయి. అది నిజంగా పూర్తిగా అవాస్తవం అన్నారు. నిజంగా రైతులకు అన్యాయం జరిగితే అలా ఎవరైనా డబ్బులు డిమాండ్ చేస్తే తమ దృష్టికి తీసుకురావాలని అనవసరమైన విషయాలు తప్పుడు విషయాలు ఇలా ప్రచారంలోకి తీసుకొస్తే మిగతా రైతులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతాయని అన్నారు. మక్తల్ నారాయణపేట కొడంగల్ ప్రాజెక్టు పూర్తయితే ఈ ప్రాంతాలు సస్యశ్యామలంగా మరి సాగునీరు తాగునీరు అందుబాటులోకి వస్తుందని అన్నారు. రైతుల కు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. కాబట్టి పూర్తి నిజా నిజాలు తెలుసుకొని వార్తలు ప్రచురించాలని వారు కోరారు. లేకపోతే చట్టపరమైన చర్యలకు బాధ్యుల వలసి ఉంటుందని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో పేరుపల్ల గ్రామ సర్పంచ్ ఆంజనేయులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ శరణప్ప మాజీ ఎంపిటిసి కే.శంకర్, రాంగోపాల్, రైతులు, వడ్ల వెంకటేష్, రాములు, శ్రీనివాస్, కుంటి వెంకటప్ప, బాల్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.



## నవంబర్‌లో జరిగే మహాసభను విజయవంతం చేయాలి

- రజకుల అభివృద్ధికి విద్య, చైతన్యమే మార్గమని నాయకుల పిలుపు

**వుదయం, సిద్దిపేట ప్రతినిధి**



తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి ఆధ్వర్యంలో నవంబర్ నెలలో సిద్దిపేటలో నిర్వహించనున్న 4వ రాష్ట్ర మహాసభను విజయవంతం చేయాలని సమితి రాష్ట్ర అధ్యక్షుడు గోపి రజక పిలుపునిచ్చారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో జంగంపల్లి ఐలయ్య ఆధ్వర్యంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో రాష్ట్ర రజక సంఘాల చైర్మన్ బస్వరాజ్ శంకర్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ విజయ్ గణేష్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, దేశం, రాష్ట్రం అభివృద్ధి చెందుతున్నప్పటికీ రజకుల సామాజిక, ఆర్థిక పరిస్థితుల్లో ఆశించిన మార్పు రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యతో చైతన్యం పెరిగి, హక్కుల సాధనకు బాటలు పడతాయని అన్నారు. తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి ఆవిర్భావం నుంచి క్రమంగా బలోపేతమవుతోందని, నవంబర్ చివరి వారంలో సిద్దిపేటలో నిర్వహించే నాలుగో రాష్ట్ర మహాసభకు రాష్ట్రవ్యాప్తంగా రజక బంధువులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.ఈ సమావేశంలో రాష్ట్ర యూత్ గౌరవ అధ్యక్షుడు సంగెం ఎల్లన్న, రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంబరాజు కుమార్, రాష్ట్ర అధికార ప్రతినిధి ముత్యాల నరసింగరావు, సిద్దిపేట జిల్లా యూత్ అధ్యక్షుడు చింతకింది కరుణాకర్, మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు శాగంటి వెంకటేష్, నార్లగిరి కుమారస్వామి, సీహెచ్ యాదగిరి, జూపల్లి నర్సింలు, దుర్గయ్య, గణపతి చందూ, గణపతి నర్సింలు, రిటైర్డ్ హెచ్ఎం ఎం. ప్రభాకర్, చెన్నయ్య, లక్ష్మయ్య, సిద్దయ్య, మహేష్, సోమయ్య, భిక్షపతి, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న డిసిసి అధ్యక్షురాలు

**సంగారెడ్డి వుదయం.**

సంగారెడ్డి నియోజకవర్గం లో పలు చోట్ల జరిగిన ఆషాఢమాసం బోనాల ఉత్సవాల్లో డిసిసి అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి పాల్గొన్నారు. సదాశివపేట మండలం ఆత్మకూరు గ్రామంలోని దుర్గమ్మ, పోచమ్మ బోనాల ఉత్సవాలకు హాజరైన ఆమె అమ్మ వార్లకు స్వయంగా బోనాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బ్రహ్మ చారి, గ్రామ నాయకులు పాల్గొన్నారు. అనంతరం సదాశివపేట పట్టణం లోని దుర్గమ్మ గుడి వద్ద జరిగిన బోనాల ఉత్సవం లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో ఎంఅర్ఎఫ్ కార్మిక సంఘం నాయకుడు శేఖర్ తో పాటు స్థానిక నాయకులు పాల్గొన్నారు. సంగారెడ్డి పట్టణం లోని సంజీవ నగర్ కాలనీ లో పోచమ్మ బోనాల ఉత్సవాల్లో పాల్గొన్నారు. గుడిని సందర్శించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు మధు, కాలనీ నాయకులు పాల్గొన్నారు.





## జిల్లా స్థాయిలో గడీ పెద్దాపూర్ జట్టు సత్తా.. రాష్ట్ర స్థాయికి అర్హత!



**: మెదక్ జిల్లా/ఆగస్టు 2అల్లదుర్గం / (వుదయం ప్రతినిధి)**

జిల్లాలోని ఈషా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లాస్థాయి వాలీబాల్ టోర్నమెంట్‌లో జిల్లా నలుమూలల నుంచి మొత్తం 72 జట్లు పాల్గొన్నాయి. హోరాహోరీగా జరిగిన ఫైనల్ పోటీల్లో మా గ్రామ గడీ పెద్దాపూర్ జట్టు ద్వితీయ స్థానం సాధించి, రాష్ట్ర స్థాయి టోర్నమెంట్‌కు అర్హత పొందడం ఎంతో గర్వకారణం.ఈ అద్భుత విజయాన్ని సాధించిన మన గ్రామానికి చెందిన క్రీడాకారులు ప్రణీత్,ప్రవీణ్,హర్ష,భరత్,జశ్వంత్,అంజి,దీపు,గణేష్ లకు హృదయపూర్వక ఆర్థిక అభినందనలు తెలియజేస్తున్నాం మన గ్రామానికి మరిన్ని విజయాలు అందించాలని మన గ్రామ తరపు నుండి కోరుచున్నాము.



# విశ్వశాంతి మహాయాగానికి రెండు లక్షల 50 వేల విరాళం

- **వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉమా మనీలా సంజీవ యాదవ్**

**వెల్దండ ఆగస్టు 2 (వు దయం )**

శ్రీ కృష్ణ కాలచక్రం - విష్ణుపంచాయతనం - ఆయుత చండీ - అతిరుద్రం శ్రీసీతారామ సామ్రాజ్య పట్టాభిషేకం చతుర్వేద పూర్వక మహాగణపతి, మహాసౌర, సుదర్శన, లక్ష్మీ నారాయణ సహిత శ్రీమద్భాగవత
91వ విశ్వశాంతి మహాయాగ మహోత్సవంశ్రీ కృష్ణ పీఠాధిపతి పరమపూజ్య శ్రీశ్రీశ్రీ కృష్ణ జ్యోతి స్వరూపానంద స్వామీజీ వారి దివ్య మంగళాశాసనాలతో కల్వకుర్తిలో జరుగుతున్న 91వ విశ్వశాంతి మహాయాగం సందర్భంగా, కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణ రెడ్డి ఆదేశాల మేరకు, కల్వకుర్తి మార్కెట్ చైర్మన్ ఉమా మనీలా సంజీవ్ కుమార్ యాదవ్ ఆదివారం చిన్నారులు కూతురు కుమారుడుతో కలిసి పూజ్య శ్రీ కృష్ణ జ్యోతి స్వరూపానంద స్వామీజీ వారికి 2,50,000/ (రెండు లక్షల యాభై వేల రూపాయలు) విరాళంగా చెక్కును సమర్పించి స్వామి వారి ఆశీస్సులు పొందారు.

# గిరిజన తండాలకు శాశ్వత రహదారి

- **దుద్యాల–గజ్వాడ బీటీ రోడ్డుకు రూ.2.70 కోట్ల మంజూరు**

**వట్టిపల్లి ఆగస్టు 2 (వుదయం ప్రతినిధి)**



వట్‌పల్లి మండలంలోని దుద్యాల-గజ్వాడ తండా రహదారికి శాశ్వత పరిష్కారం లభించింది గతంలో రహదారి అధ్వాన్నంగా ఉండటంతో గ్రామ సర్పంచ్ పత్రి సంతోషమ్మ, స్థానిక కాంగ్రెస్ నాయకులు సమస్యను మంత్రి దామోదర రాజనర్సింహ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో తొలిదశలో తాత్కాలికంగా మట్టి రహదారి ఏర్పాటు చేయగా, తాజాగా మంత్రి ప్రత్యేక చొరవతో దుద్యాల నుంచి గజ్వాడ తండా వరకు 2.60 కిలోమీటర్ల బీటీ రహదారి నిర్మాణానికి రూ.2.70 కోట్ల నిధులు మంజూరయ్యాయి.ఈ రహదారి నిర్మాణంతో దుద్యాల, అంభోజభోగుడ తండా, మంచిర్యాల తండా, సర్కారికంచ తండా, లక్యానాయక్ తండా, గజ్వాడ తండా ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కలగడంతో పాటు రైతులకు కూడా ఎంతో ప్రయోజనం చేకూరనుంది.



# 25 ఏళ్ల తర్వాత మళ్లీ అదే సందడి!

- **పెద్దెముల్ జెడ్పీహెచ్ఎస్‌లో కన్నులపండువగా 2000–01 'టెన్త్' బ్యాచ్ ఆత్మీయ సమ్మేళనం!**

**తాండూర్ ఆగస్టు 2: వుదయం ప్రతినిధి:-**

పాఠశాల రోజుల్లోని అల్లరి నవ్వులు, తీపి జ్ఞాపకాలు మళ్లీ ప్రాణం పోసుకున్నాయి! స్నేహితుల దినోత్సవం (ఫ్రెండ్‌షిప్ డే) శుభవేళ.. పెద్దెముల్ జెడ్పీహెచ్ఎస్ (బాలుర పాఠశాల) ఆవరణం మధుర జ్ఞాపకాల హరివిల్లును తలపించింది. 2000-2001 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు, సుదీర్ఘమైన 25 సంవత్సరాల తర్వాత ఒకే వేదికపైకి చేరి హంగామా చేశారు.కాలం మారినా.. తలలు పండినా.. హోదాలు పెరిగినా.. పాతికేళ్ల నాటి ఆ 'స్కూల్ ఫ్రెండ్షిప్' మాత్రం కొంచెం కూడా మారలేదని నిరూపిస్తూ ఆదివారం రోజంతా సందడిగా గడిపారు.

**చిన్ననాటి జ్ఞాపకాల సందడి!**

ఒకరినొకరు కౌగిలించుకుని, ఒకప్పటి తమ చెలగాటాలు, లాస్ట్ బెంచ్ ముచ్చట్లు, పంతుళ్ల తిట్లు, అల్లరి పనులను గుర్తుచేసుకుంటూ రోజంతా చిన్నపిల్లలైపోయారు. ఒకే బెంచ్‌పై కూర్చున్న అనుభూతులను నెమరువేసుకుంటూ నాటి జ్ఞాపకాల్లో మునిగితేలారు.

**గురువులకు 'గురు'తర సత్కారం!**

తమను క్రమశిక్షణతో పెంచి, సమాజంలో ఉన్నత స్థానాల్లో నిలబెట్టిన గురువులను ఈ సందర్భంగా విద్యార్థులు మరువలేదు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన పూర్వ ఉపాధ్యాయులు గాల్లయ్య, ఆనంద్ కుమార్, సుభాన్ రెడ్డి, హన్మంత్ గార్లను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించి తమ కృతజ్ఞతాభావాన్ని చాటుకున్నారు. గురువులు సైతం తమ పాత విద్యార్థుల పురోగతిని చూసి ఆనంద భాష్పాలు రాల్చారు.

**ఏటా కలుద్దాం.. బంధాన్ని పెంచుకుందాం!**

ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ.. ఉద్యోగాలు, వ్యాపారాలు, కుటుంబ బాధ్యతల్లో ఎంత బిజీగా ఉన్నప్పటికీ ప్రతి సంవత్సరం ఫ్రెండ్‌షిప్ డే రోజున ఇలాగే ఆత్మీయంగా కలుసుకోవాలని ప్రతిజ్ఞ పూనారు. ఒకరికొకరు ఆపదలో తోడుగా ఉంటూ, బంధాన్ని మరింత బలపరుచుకోవాలని నిర్ణయించుకున్నారు.హోరెత్తే సరదాలు, ఫోటో షూట్లు, తీపి జ్ఞాపకాల కలబోత మధ్య ఈ ఆత్మీయ సమ్మేళనం అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో ముగిసింది.

## భవిష్యత్ నాయకత్వానికి పునాది వేసే అద్భుతమైన కార్యక్రమమే ఇన్వెస్టిచర్ వేడుక



**జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే..**

**(వుదయం హైదరాబాద్) :**




జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని యూసుఫ్‌గూడ శ్రీ చైతన్య హై స్కూల్లో నిర్వహించిన ఇన్వెస్టిచర్ వేడుకలకు జూబ్లీ హిల్స్ ఎమ్మెల్యే శ్రీ వి. నవీన్ యాదవ్ గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.. ఈ సందర్భంగా పాఠశాలలో నూతనంగా ఎంపికైన హెడ్ బాయ్, హెడ్ గర్ల్‌తో పాటు విద్యార్థి క్యాబినెట్ సభ్యులకు బ్యాడ్జీలు, హోదాలను ప్రదానం చేసి అభినందనలు తెలిపారు.. అనంతరం ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ..విద్యతో పాటు నాయకత్వ లక్షణాలు, క్రమశిక్షణ, బాధ్యతాయుతమైన ఆలోచన ప్రతి విద్యార్థిలో పెంపొందాలని సూచించారు..విద్యార్థి దశలో అలవర్చుకునే నాయకత్వ నైపుణ్యాలు భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకునేందుకు దోహదపడతాయని పేర్కొన్నారు.. పాఠశాల యాజమాన్యం విద్యార్థుల్లో నాయకత్వ స్ఫూర్తిని పెంపొందించేలా ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమని ఎమ్మెల్యే గారు అన్నారు..ఈ కార్యక్రమంలో ఆర్.ఐ హరికృష్ణ గారు,ప్రిన్సిపాల్ నీలావతి గారు,రమేష్ గారు,ఎమ్మెల్యే గారిని ఘనంగా స్వాగతించి సత్కరించారు.. అనంతరం పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు..

# వర్షపు నీటితో జలమయమైన రహదారి

- **అధికారులకు ఫిర్యాదు చేసినా స్పందన కరువు అంటూ ఆవేదన**

**పటాన్‌చెరు (వుదయం):**



సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరులో ఇటీవల కురిసిన వర్షాల కారణంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల వెనుక, మైత్రి గ్రౌండ్ పక్కన ఉన్న ప్రధాన రహదారిపై భారీగా వర్షపు నీరు నిల్వ ఉండటంతో వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఈ రహదారి గుండా ప్రతిరోజూ వందలాది మంది విద్యార్థులు, ఉద్యోగులు, స్థానిక ప్రజలు ప్రయాణిస్తుంటారు. అయితే వర్షపు నీరు పూర్తిగా నిలిచిపోవడంతో రహదారి చెరువును తలపిస్తోంది. ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురయ్యే పరిస్థితులు నెలకొనగా, పాదచారులు నీటిలోనే నడుచుకుంటూ వెళ్లాల్సిన దుస్థితి ఏర్పడింది.స్థానికుల కథనం ప్రకారం, ఈ సమస్య ప్రతి వర్షాకాలంలో పునరావృతమవుతున్నప్పటికీ శాశ్వత పరిష్కారం చూపడంలో సంబంధిత అధికారులు విఫలమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నీటి నిల్వల కారణంగా దోమలు పెరిగి అంటువ్యాధులు వ్యాపించే ప్రమాదం కూడా ఉందని వారు ఆందోళన వ్యక్తం చేశారు .ఈ సమస్యపై సంగారెడ్డి జిల్లా కలెక్టర్ హెల్ప్‌లైన్‌కు ఫోన్ ద్వారా ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు చేపట్టలేదని స్థానికులు తెలిపారు. ప్రజా సమస్యలపై అధికారులు వెంటనే స్పందించి, వర్షపు నీరు తొలగించడంతో పాటు డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరిచి శాశ్వత పరిష్కారం చూపాలని వారు కోరుతున్నారు."ప్రజల సమస్యలను ఎవరికి చెప్పుకోవాలి? ఫిర్యాదు చేసినా స్పందన లేకపోతే ప్రజలు ఎవరిని ఆశ్రయించాలి?" అంటూ స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం, సంబంధిత శాఖ అధికారులు వెంటనే స్పందించి ప్రజలకు ఇబ్బందులు తొలగించేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# శ్రీ మహారాజ్ పాపన్న గౌడ్ 376వ జయంతి ఉత్సవాల పోస్టర్లు విడుదల

**నాగర్ కర్నూల్, ఆగస్టు 02 (వుదయం ప్రతినిధి) :**

శ్రీ మహారాజ్ పాపన్న గౌడ్ 376వ జయంతి జాతీయ ఉత్సవాలు ఈ నెల 10న సోమవారం హైదరాబాద్ రవీంద్ర భారతి ఆడిటోరియంలో ఘనంగా నిర్వహిస్తున్నామని, ఉత్సవాలను విజయవంతం చేయాలని జై గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు నారాయణ గౌడ్ పిలుపునిచ్చారు.ఆదివారం నాగర్ కర్నూల్ జిల్లా జై గౌడ మహిళా విభాగం అధ్యక్షురాలు సోమ ప్రగతి గౌడ్ ఆధ్వర్యంలో పోస్టర్లు, కరపత్రాలను గౌడ సంఘం మహిళా సభ్యులు విడుదల చేశారు. ఈ సందర్భంగా సోమ ప్రగతి గౌడ్ మాట్లాడుతూ జిల్లాలోని గౌడ కులబంధువులు అధిక సంఖ్యలో జయంతి ఉత్సవాలకు హాజరుకావాలని కోరారు.పాపన్న గౌడ్ జయంతికి జిల్లా నుండి విశేష స్పందన రావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జై గౌడ మహిళా సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# శిథిలావస్థలో ఉన్న ఇంటికి సర్పంచ్ చేయూత

**కోహీర్ ఆగస్టు 2(వుదయం ప్రతినిధి ):**



కోహీర్ మండలం లోని మనియార్ పల్లి గ్రామ సర్పంచ్ బ్యాగరి రాజ్‌కుమార్ గ్రామంలో అత్యంత ప్రమాదకరంగా, శిథిలావస్థలో ఉన్న ఒక ఇంటి నివాసితుల పరిస్థితిని ఆయన తెలుసుకున్నారు. ఇంటి స్థానంలో నూతన ఇందిరమ్మ ఇంటిని మంజూరు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ నూతన ఇంటి నిర్మాణానికి అర్హులైన లబ్ధిదారులు ముందుకు రావాలని. పిలుపునిచ్చారు. ఇల్లు నిర్మించుకోవడానికి ముందుకు వచ్చే లబ్ధిదారునికి ప్రభుత్వం నుంచి రూ. 5 లక్షల నిధులు త్వరగా మంజూరయ్యేలా పంచాయతీ తగిన చర్యలు తీసుకుంటుందని చెప్పారు.మనియార్‌పల్లి గ్రామస్తులకు అర్హులైన ప్రతీ ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు అందేలా తన వంతుగా శాయశక్తులా కృషి చేస్తానని తెలిపారు. అర్హులైన లబ్ధిదారులు తమ సమాచారాన్ని, సమస్యలను గ్రామ పంచాయతీ అధికారులకు తెలియజేయాలన్నారు.గ్రామంలో నివాస స్థలం ఉండి, ఇల్లు లేని ప్రతీ పేద కుటుంబానికి శాశ్వత నీడ కల్పించడమే తమ లక్ష్యమన్నారు. నిరుపేదల సంక్షేమానికి, గ్రామాభివృద్ధికి ప్రజాప్రతినిధిగా ఎల్లప్పుడూ ముందుంటానని రాజ్‌కుమార్ స్పష్టం చేశారు.ప్రభుత్వం అందిస్తున్న ఈ బృహత్తర పథకాన్ని అర్హులైన పేదలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు .ఈ కార్యక్రమం లో ప్రజాప్రతినిధులు వార్డు సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ మహిళా పట్టభద్రుల కళాశాల, గజ్వేల్‌కు విద్యార్థినుల తొలి ఎంపిక

- **474 ప్రవేశాలతో రికార్డు నమోదు.. ఆరోగ్య సంరక్షణ నిర్వహణ కోర్సుకు 100% సీట్లు భర్తీ**

**గజ్వేల్, ఆగస్టు 02 (వుదయం ప్రతినిధి) :**



గజ్వేల్‌లోని ప్రభుత్వ మహిళా పట్టభద్రుల కళాశాల 202627 విద్యా సంవత్సరానికి గానూ విద్యార్థినుల తొలి ఎంపికగా నిలిచింది. కళాశాలలో ప్రవేశాలు అత్యంత విజయవంతంగా కొనసాగుతున్నాయని, మొత్తం 660 సీట్లకు గాను ఇప్పటివరకు 474 మంది విద్యార్థినులు ప్రవేశాలు పొందినట్లు కళాశాల ప్రధానాచార్యులు ఆచార్య అనితా అబ్రహాం తెలిపారు. గత విద్యా సంవత్సరంలో 345 మంది విద్యార్థినులు మాత్రమే చేరగా, ఈ ఏటా ఆ సంఖ్య ఏకంగా 474కు చేరింది. అంటే గత ఏడాదితో పోలిస్తే సుమారు 37.4 శాతం వృద్ధి నమోదైంది. దీనితో మొత్తం సీట్లలో 72 శాతం భర్తీ అయినట్లయింది. ముఖ్యంగా పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా విశ్వవిద్యాలయ నిధుల కమిషన్ ఆమోదంతో ప్రవేశపెట్టిన 'శిక్షణ అనుసంధానిత పట్టభద్రుల పాఠ్యక్రమం ఆరోగ్య సంరక్షణ నిర్వహణ' విభాగంలోని మొత్తం 60 సీట్లు 100% భర్తీ కావడం ఈ విద్యా సంవత్సరం సాధించిన విశేష విజయమని ప్రధానాచార్యులు పేర్కొన్నారు.ప్రత్యక్ష శిక్షణతో పాటు మెరుగైన ఉపాధి అవకాశాలు లభిస్తుండటమే ఈ విభాగానికి లభించిన ఆదరణకు కారణమని ఆమె విశ్లేషించారు.


విభాగాల వారీగా ప్రవేశాల వివరాలు:
శాస్త్ర విజ్ఞాన విభాగం (ఆరోగ్య సంరక్షణ నిర్వహణ):60 / 60 (100%)
శాస్త్ర విజ్ఞాన విభాగం (భౌతిక శాస్త్రాలు): 106 / 120
శాస్త్ర విజ్ఞాన విభాగం (జీవ శాస్త్రాలు): 99 / 120
వాణిజ్య శాస్త్ర విభాగం: 117 / 180
కళల విభాగం (ఆంగ్ల మాధ్యమం): 51 / 60
కళల విభాగం (తెలుగు మాధ్యమం): 17 / 60
వ్యాపార నిర్వహణ విభాగం: 24 / 60

కళాశాలలో ఉన్న నాణ్యమైన విద్య, అనుభవజ్ఞులైన అధ్యాపక బృందం, డిజిటల్ తరగతి గదులు, ఆధునిక గణకయంత్ర ప్రయోగశాలలు, సమగ్ర గ్రంథాలయం, విశాలమైన క్రీడా మైదానం, బాలికల వసతి గృహ సౌకర్యం, విద్యార్థినుల భద్రతా చర్యలు తల్లిదండ్రుల్లో ఎనలేని విశ్వాసాన్ని నింపాయని ప్రధానాచార్యులు వివరించారు. వీటితో పాటు మార్గదర్శక కౌన్సెలింగ్, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు, ఉద్యోగ మార్గదర్శకత్వం మరియు ప్రాంగణ ఎంపికల అవకాశాలు కూడా ప్రవేశాల పెరుగుదలకు దోహదపడ్డాయని వెల్లడించారు. కళాశాల అభివృద్ధికి నిరంతరం సహకరిస్తున్న సిద్దిపేట జిల్లా కలెక్టర్ కె. హైమావతికి, గజ్వేల్ పురపాలక సంఘానికి, కళాశాల అభివృద్ధి కమిటీ సభ్యులకు, ఉన్నత విద్యాశాఖ అధికారులకు, ప్రజాప్రతినిధులకు, పూర్వ విద్యార్థినులకు, ప్రసార మాధ్యమాల ప్రతినిధులకు మరియు కళాశాల యాజమాన్యంపై నమ్మకంతో తమ కుమార్తెలను చేర్పించిన తల్లిదండ్రులందరికీ ప్రధానాచార్యులు ఆచార్య అనితా అబ్రహాం హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా విలువలతో కూడిన బోధన, నైపుణ్యాభివృద్ధి, మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పిస్తూ కళాశాలను మరింత ముందుకు తీసుకెళ్తామని ఈ సందర్భంగా ఆమె స్పష్టం చేశారు.

## నిధి అగర్వాల్ చేతుల మీదుగా తిరుపతి లో

# ల్యాబ్‌గ్రోన్ డైమండ్ స్టోర్ లాడియా, ఎనిమిదవ స్టోర్ ప్రారంభం

**(వుదయం హైదరాబాద్) :**



లాడియా ల్యాబ్‌గ్రోన్ డైమండ్ ఆభరణాల ప్రపంచాన్ని పునర్నిర్వచిస్తోంది. "వజ్రాలు అందరి కోసం" అనే వారి వాగ్దానంతో, వారు ఆవిష్కరణ, విశ్వాసం మరియు వినియోగదారులకు మొదటి ప్రాధాన్యత ఇచ్చే విధానంతో ఒక ప్రత్యేకతను చాటాలని కోరుకుంటున్నారు.
తిరుపతిలోని ఎనిమిదవ స్టోర్‌ను ఒక వైభవోపేతమైన ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రముఖ నటి శ్రీమతి నిధి అగర్వాల్ ప్రారంభించారు.పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, లాడియా డైరెక్టర్ శ్రీ అఖిల్ వేములూరు ఇలా అన్నారు, "ల్యాబ్‌గ్రోన్ డైమండ్ రంగంలో భారతదేశం గణనీయమైన పురోగతిని సాధించింది. ఆంధ్రప్రదేశ్‌లోని ఆభరణాల కేంద్రమైన తిరుపతిలో మా ఎనిమిదవ స్టోర్‌ను ప్రారంభించడం మాకు సంతోషంగా ఉంది".
పేరు సూచించినట్లుగా, ల్యాబ్‌గ్రోన్ డైమండ్స్ అనేవి సహజ వజ్రానికి సమానమైన ల్యాబ్‌గ్రోన్ డైమండ్‌ను మీకు అందించడానికి, అద్భుతమైన నైపుణ్యం గల శాస్త్రవేత్తలు మరియు ఇంజనీర్లు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించే ప్రయోగశాలలలో తయారు చేయబడతాయి. అవి ఒకే విధమైన వక్రీభవన సూచిక మరియు ఆప్టికల్ లక్షణాలను కలిగి ఉంటాయి. ల్యాబ్‌గ్రోన్ డైమండ్స్‌కు కూడా సహజ వజ్రాల మాదిరిగానే అదే రంగు మరియు స్పష్టత స్కేల్‌ను ఉపయోగించి గ్రేడింగ్ చేస్తారు.
లాడియాలో, బంగారంతో చేసిన ఆభరణాలైన డైమండ్స్ మరియు సోలిటైర్స్‌లో ఎంచుకోవడానికి విస్తృతమైన ఎంపిక ఉంది: హారాలు, వడ్డియానాలు, నెక్లెస్‌లు, గాజులు, పెండెంట్లు, బ్రాస్లెట్‌లు, చెవిపోగులు, ఝుమ్కాలు, ఉంగరాలు మరియు ప్రత్యేకమైన ల్యాబ్‌గ్రోన్ పోల్కీలు. లాడియా అనుకూలీకరణకు హామీ ఇస్తుంది మీ స్వంత డిజైన్‌ను రూపొందించుకోండి, మీ ప్రత్యేకమైన ల్యాబ్‌గ్రోన్ డైమండ్ ఆభరణాలను మొదటి నుండి సృష్టించుకోండి మరియు డిజైన్ అభివృద్ధి ప్రక్రియలోని ప్రతి దశలోనూ పాలుపంచుకోవచ్చు. డైమండ్ గ్రేడింగ్‌లో గ్లోబల్ అథారిటీ అయిన IGI నుండి ధృవీకరణలు కూడా లభిస్తాయి. లాడియా మీ 24 క్యారెట్ల పాత బంగారానికి పూర్తి విలువ గల బంగారు మార్పిడిని కూడా అందిస్తోంది మరియు దానిని మీరు ఇటీవల ఇష్టపడిన ఆభరణాలతో మార్పిడి చేయగలదు.వివిధ రకాల విభిన్న కలెక్షన్లలో, ప్రతి క్యారెట్ వజ్రం ధర (EF VVS) రూ. 24,999 నుండి ప్రారంభమవుతుంది.
LADIA తమ ప్రారంభ ప్రత్యేక ఆఫర్‌ను ప్రకటించడానికి గర్విస్తోంది: 2026 ఆగస్టు 1 నుండి 16 వరకు, సోలిటైర్ డైమండ్స్‌పై నేరుగా 20% తగ్గింపు, అలాగే డైమండ్స్ మరియు వాటి తయారీ ఛార్జీలపై (making charges) నేరుగా 15% తగ్గింపుతో పాటు 'వేస్టేజ్' (wastage) ఛార్జీలు ఏమీ ఉండవు.

# సంకటహార చతుర్దశి వేడుక

- **చాకలి మెట్ల ఆలయ చైర్మన్ ఫౌండర్ ప్రసన్న ఆంజనేయ శర్మ.....**

**వు దయం న్యూస్ శివ్వంపేట ఆగస్ట్ 2....**



మెదక్ జిల్లా శివ్వంపేట మండల పరిధిలోని చిన్నగొట్టిముక్ల గ్రామ పంచాయతీ పరిధిలో స్వయంభుగా వెలసిన శ్రీ సహకార ఆంజనేయస్వామి సన్నిధిలో ఆంజనేయస్వామి వృదయము లో సంకటహార గణపతి నీ అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అంతరం ఆలయ ఫౌండర్ ట్రస్ట్ చైర్మన్ ప్రసన్న ఆంజనేయ శర్మ మాట్లాడుతూ.సంకటహర చతుర్థి (సంకష్టహర చవితి) వ్రతం ప్రతి నెల కృష్ణ పక్ష చతుర్థి నాడు వినాయకుడిని పూజిస్తూ చేసే పవిత్రమైన ఉపవాస వ్రతం. వినాయకుడు భక్తుల కష్టాలను హరిస్తాడు. కనుక నేడు ఆంజనేయస్వామి సన్నిధిలో సంకటహర గణపతి నీ అలంకరించి ఆరాధించడం జరిగింది అని చక్కగా వివరించారు. ఈ కార్యక్రమంలో పండితులు. భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం ప్రాణదానంతో సమానం

- **స్నేహితుల దినోత్సవం సందర్భంగా రక్తదాన శిబిరం**
- **40 యూనిట్ల రక్త సేకరణ.**
- **మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్ గౌడ్**

**వుదయం, సిద్దిపేట ప్రతినిధి**



ఆరోగ్యవంతంగా ఉన్న ప్రతి ఒక్కరూ మూడు నెలలకోసారి రక్తదానం చేయాలని సిద్దిపేట మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్ గౌడ్ పిలుపునిచ్చారు. రక్తదానం వల్ల ఎలాంటి అనారోగ్య సమస్యలు రావని, అలాంటి అపోహలను ప్రజలు నమ్మవద్దని సూచించారు. స్నేహితుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం సిద్దిపేట ప్రెస్ క్లబ్‌లో మార్నింగ్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ప్రభుత్వాసుపత్రి రక్తనిధి కేంద్రం పర్యవేక్షణలో సుమారు 40 యూనిట్ల రక్తాన్ని సేకరించారు.ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్ గౌడ్ మాట్లాడుతూ, మార్నింగ్ వాకర్స్ అసోసియేషన్ చేపడుతున్న సేవా కార్యక్రమాలను అభినందించారు. రోడ్డు ప్రమాదాలు, అత్యవసర పరిస్థితుల్లో రక్తం అందక ఇబ్బందులు ఎదుర్కొనే వారికి ఇటువంటి రక్తదాన శిబిరాలు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ సమాజ సేవలో భాగస్వాములు కావాలని కోరారు.చిన్నపిల్లల వైద్య నిపుణులు డాక్టర్ సాయిరాం మాట్లాడుతూ, రక్తదానం ప్రాణదానంతో సమానమని అన్నారు. ముఖ్యంగా చిన్నారులకు అత్యవసర పరిస్థితుల్లో రక్తం అవసరం ఎక్కువగా ఉంటుందని, స్వచ్ఛందంగా రక్తదానం చేయడం ద్వారా ఎన్నో ప్రాణాలను కాపాడవచ్చని తెలిపారు.మార్నింగ్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గందె సంతోష్ కుమార్, ప్రధాన కార్యదర్శి గంప శివకుమార్ మాట్లాడుతూ, గత మూడు సంవత్సరాలుగా పర్యావరణ పరిరక్షణతో పాటు పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్లాస్టిక్ వినియోగ నియంత్రణ, మట్టి వినాయక విగ్రహాల పంపిణీ, రక్తదాన శిబిరాలు వంటి కార్యక్రమాలను కొనసాగిస్తున్నామని, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని వెల్లడించారు.అనంతరం రక్తదాత చంద్రశేఖర్‌ను నిర్వాహకులు ఘనంగా సన్మానించారు.



# వాసవి దేవాలయ పాలకవర్గ సమావేశం

**సంగారెడ్డి వుదయం**

సంగారెడ్డిలోని వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయ పాలకవర్గ సమావేశం ఆలయంలో చైర్మన్ తోపాజి అనంత కిషన్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 5వ తేదీన గణపతి హోమం ప్రారంభించి 151 రోజులు పూర్తవుతున్న సందర్భంగా ప్రత్యేక హోమ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే ఈ నెల 7వ తేదీన అమ్మవారికి శాకాంబరి అలంకరణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని కోరారు.



# ఘనంగా మార్కెట్ కమిటీ డైరెక్టర్ కృష్ణ జన్మదిన వేడుకలు

**వెల్దండ ఆగస్టు 2 (వు దయం)**

కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కేశమల్ల కృష్ణ జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ ఉమామనీల సంజీవ యాదవ్ కేశమల్ల కృష్ణ జన్మదిన వేడుకల్లో పాల్గొని శాలువాలు కప్పి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. పెద్దాపూర్ గ్రామంలో పలువురు అభిమానులు, కాంగ్రెస్ నాయకులు శాలువాలు కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# వైభవంగా వెంకటఖ్వాజ అప్పగారి 111వ జన్మదిన వేడుకలు



**వట్‌పల్లి, ఆగస్టు 2 (వుదయం ప్రతినిధి):**

వట్‌పల్లి మండలంలోని వెంకటఖ్వాజ అప్పగారి ఆశ్రమంలో ఆదివారం వెంకటఖ్వాజ అప్పగారి 111వ జన్మదిన మహోత్సవాన్ని భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు. వారం రోజులుగా కొనసాగిన సప్త భజన కార్యక్రమాలు ఈ సందర్భంగా ముగిశాయి. డోలారోహణ కార్యక్రమం, ప్రత్యేక పూజలు నిర్వహించగా, అనంతరం మహా అన్నదాన కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వట్‌పల్లి మండలంతో పాటు పరిసర గ్రామాలు, దూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు ఆశ్రమ పీఠాధిపతి ముకుందరావు అప్పగారి ఆశీస్సులు పొందారు.



# స్నేహానికి పట్టిన పట్టాభిషేకం!

- **తాండూర్ జూనియర్ కాలేజ్ (1994-1996) పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం**

**తాండూర్, ఆగస్టు 2 (వుదయం ప్రతినిధి):**

కాల చక్రం వేగంగా తిరిగినా, వయసు దశాబ్దాలు దాటినా... పసందైన బాల్య జ్ఞాపకాలు, ఆనాటి మిత్రుల పలకరింపులు ఎప్పటికీ చెరిగిపోవు అని నిరూపించింది ఆ ఆత్మీయ కలయిక. స్నేహితుల దినోత్సవం వేళ తాండూరు పట్టణంలోని తులసి గార్డెన్ లో ఒక అపూర్వమైన ఆనంద సముద్రంగా మారింది.గవర్నమెంట్ జూనియర్ కాలేజ్‌లో 1994-1996 విద్యా సంవత్సరంలో ఇంటర్మీడియట్ చదివిన పూర్వ విద్యార్థులు, దాదాపు 32 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత ఆదివారం ఒకే చోట కలుసుకున్నారు. 'ఫ్రెండ్‌షిప్ డే' రోజున జరిగిన ఈ ఆత్మీయ సమ్మేళనం ప్రతి ఒక్కరిలోనూ చిన్ననాటి మధుర స్మృతులను పునరావృతం చేసింది.

**ఒక్కటైన జ్ఞాపకాల హరివిల్లు:**

వృత్తులు, ఉద్యోగాలు, బాధ్యతలతో వేర్వేరు ప్రాంతాల్లో స్థిరపడిన మిత్రులంతా ఒకరినొకరు చూడగానే ఆనంద భాష్పాలతో కౌగిలించుకున్నారు. "అరేయ్ ఎలా ఉన్నావురా?" అంటూ సాగిన పలకరింపులు, భుజం తట్టి చేసుకున్న స్నేహపూర్వక పలకరింపులతో ఆ ప్రాంతమంతా పండుగ వాతావరణం సంతరించుకుంది. హోదాలు, వ్యత్యాసాలు మరచి మళ్ళీ కాలేజీ రోజుల నాటి కుర్రాళ్ళలా మారిపోయారు.

**గురువుల స్మరణ జ్ఞాపకాల నెమరువేత:**

ఈ సందర్భంగా కాలేజీ రోజుల్లో జరిగిన సరదా సంఘటనలు, క్లాస్‌రూమ్ ముచ్చట్లు, స్నేహితులతో గడిపిన మధుర క్షణాలను పరస్పరం పంచుకున్నారు. ఆనాడు తమకు క్రమశిక్షణతో కూడిన విద్యను అందించి, సమాజంలో ఉన్నత స్థాయిలో నిలబెట్టిన గురువుల బోధనలను, వారి మార్గదర్శకత్వాన్ని ఈ సందర్భంగా సెంటిమెంట్‌గా గుర్తుచేసుకున్నారు.

**ఎప్పటికీ విడిపోని బంధం:**

ఈ సమ్మేళనం కేవలం ఒకరోజు కలయికతో ముగిసిపోకూడదని, ప్రతి సంవత్సరం ఇలాగే కలుస్తూ తమ అనుబంధాన్ని మరింత బలోపేతం చేసుకోవాలని పూర్వ విద్యార్థులు ఏకగ్రీవంగా నిర్ణయించారు. ఒకరికొకరు తోడుగా ఉంటామని, కష్టసుఖాల్లో భాగస్వామ్యమవుతామని ప్రమాణం చేసుకున్నారు. సాయంత్రం వరకు సాగిన ఈ ఆత్మీయ కార్యక్రమం, ఎన్నో మధుర జ్ఞాపకాలను, చెరగని చిరునవ్వులను మూటగట్టుకుని వీడ్కోలు పలకడంతో అత్యంత ఉత్సాహంగా, స్నేహపూర్వక వాతావరణంలో ముగిసింది.

# చక్కని ఆరోగ్యం

## ఒత్తిడి తీవ్రంగా ఉన్నవారు ఈ సూచనలు పాటిస్తే మానసికంగా ఆరోగ్యంగా ఉంటారు..



నేటి వేగవంతమైన జీవనశైలిలో వ్యక్తిగత, వృత్తిపరమైన బాధ్యతల మధ్య సమతుల్యత పాటించడం చాలామందికి సవాలుగా మారింది. ఈ ఒత్తిడి (స్ట్రెస్) రోజువారీ జీవితంపై మాత్రమే కాకుండా శారీరక, మానసిక ఆరోగ్యంపైనా తీవ్ర ప్రభావం చూపుతోంది. స్ట్రెస్‌ను నిర్లక్ష్యం చేస్తే రక్తపోటు, గుండె జబ్బులు, ఊబకాయం, మధుమేహం, డిప్రెషన్ వంటి అనేక ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. అయితే క్రమం తప్పకుండా సైక్లింగ్ చేయడం, ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం ద్వారా ఒత్తిడిని గణనీయంగా తగ్గించుకోవచ్చని నిపుణులు సూచిస్తున్నారు. సైక్లింగ్ ఒక అద్భుతమైన ఎరోబిక్ వ్యాయామం. ఇది బరువు తగ్గడంలోనే కాకుండా ఒత్తిడి, ఆందోళనను తగ్గించడంలో కూడా సహాయపడుతుంది. క్రమం తప్పకుండా సైక్లింగ్ చేయడం వల్ల మెదడులో సెరొటోనిన్, డోపమైన్, ఫెనైల్‌ఎథైలమైన్ వంటి సంతోషాన్ని కలిగించే రసాయనాల ఉత్పత్తి పెరుగుతుంది. దీంతో మనసు ప్రశాంతంగా ఉండటంతోపాటు డిప్రెషన్ ప్రమాదం కూడా తగ్గుతుంది. మోకాళ్ల నొప్పి లేదా కీళ్ల సమస్యలు ఉన్నవారికి స్టాటిక్ సైక్లింగ్ మంచి ప్రత్యామ్నాయంగా నిపుణులు సూచిస్తున్నారు. ఇది కీళ్లపై ఎక్కువ ఒత్తిడి లేకుండా శారీరక వ్యాయామం చేసే అవకాశాన్ని కల్పిస్తుంది. మధుమేహంతో బాధపడేవారు సైక్లింగ్ చేసే సమయంలో కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. శరీరంలో నీటి శాతం తగ్గకుండా తగినంత నీరు తాగాలి. ఒక గంటకు పైగా సైక్లింగ్ చేసే వారు తేలికపాటి కార్బొహైడ్రేట్లు కలిగిన అల్పాహారాన్ని వెంట తీసుకెళ్లడం మంచిది. ముఖ్యంగా టైప్ 1 మధుమేహం ఉన్నవారు ఈ విషయంలో మరింత జాగ్రత్తగా ఉండాలి. సైక్లింగ్ గుండె, ఊపిరితిత్తుల పనితీరును మెరుగుపరచడంతో పాటు రక్తంలో కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. అలాగే తుంటి, మోకాళ్లపై తక్కువ ఒత్తిడి పడేలా కాళ్ల కండరాలను చురుకుగా ఉంచి శరీరానికి ఉల్లాసాన్ని అందిస్తుంది. దీనివల్ల హృదయ సంబంధ వ్యాధుల ప్రమాదం కూడా తగ్గే అవకాశం ఉంటుంది. ఒత్తిడి, ఆందోళనలను తగ్గించడంలో జీవనశైలి, ఆహారం కూడా కీలక పాత్ర పోషిస్తాయి. సమతుల్య ఆహారం తీసుకోవడం, తగినంత నిద్రపోవడం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం ద్వారా ఈ సమస్యలను చాలావరకు నియంత్రించవచ్చు. పప్పుధాన్యాల్లో విటమిన్ బి పుష్కలంగా ఉంటుంది. ఇది అలసటను తగ్గించి శరీరానికి శక్తిని అందించడంతోపాటు అప్పటికే ఉన్న ఒత్తిడి, ఆందోళనను తగ్గించడంలో సహాయపడుతుంది. అరటిపండులో విటమిన్ సి సమృద్ధిగా ఉంటుంది. ఇది ఒత్తిడిని ఎదుర్కొనే పోషకంగా పని చేయడంతోపాటు స్ట్రెస్ కారణంగా కణాల్లో ఏర్పడే నష్టాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది. పెరుగులో ఉండే కాల్షియం ఒత్తిడిని తగ్గించడంలో ఉపయోగపడుతుంది. అంతే కాకుండా ఇందులోని మంచి బ్యాక్టీరియా మానసిక ప్రశాంతతకు తోడ్పడి ఆందోళన, డిప్రెషన్‌ను తగ్గించడంలో సహాయపడుతుంది. భోజనంతోపాటు లేదా స్మూతీల రూపంలో పెరుగు తీసుకోవచ్చు. కొబ్బరిలో ఉండే మీడియం చైన్ ఫ్యాట్స్ మానసిక ఆరోగ్యానికి మేలు చేస్తాయి. ఇవి ప్రతికూల ఆలోచనలను తగ్గించడంలో సహాయపడతాయి. అలాగే కొబ్బరి వాసన కూడా మానసిక ప్రశాంతతను కలిగించి గుండె స్పందన వేగాన్ని తగ్గించడంలో ఉపయోగపడుతుంది. ఉదయం అల్పాహారంగా ఓట్స్‌తోపాటు తాజా పండ్లు, కొద్దిగా తేనె కలిపి తీసుకుంటే రోజంతా ఉత్సాహంగా ఉండేందుకు సహాయపడతాయి. ఓట్స్ సెరొటోనిన్ ఉత్పత్తిని పెంచడంలో తోడ్పడటంతో మానసిక స్థితి మెరుగుపడి మూడ్ స్వింగ్స్ తగ్గే అవకాశం ఉంటుంది.

## ముక్కు దిబ్బడతో ఇబ్బందిగా ఉందా?



జలుబు, వైరల్ ఇన్ఫెక్షన్, దుమ్ము లేదా అలర్జీల కారణంగా చాలా మందికి ముక్కు దిబ్బడ సమస్య వస్తుంటుంది. దీని వల్ల శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది కలగడమే కాకుండా.. నిద్ర, రోజువారీ పనులు, ఏకాగ్రతపై కూడా ప్రభావం పడుతుంది. కొన్ని సులభమైన ఇంటి చిట్కాలను పాటించడం ద్వారా ముక్కు దిబ్బడ నుంచి కొంత ఉపశమనం పొందవచ్చని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. ఆరోగ్య నిపుణుల ప్రకారం.. గోరువెచ్చని నీరు తాగడం వల్ల శరీరానికి వెచ్చదనం అందుతుంది. దీంతో ముక్కులో పేరుకుపోయిన శ్లేష్మం (మ్యూకస్) పలుచగా మారి బయటకు రావడానికి సహాయపడుతుంది. నాసికా మార్గాలు తెరుచుకుని శ్వాస తీసుకోవడం సులభంగా మారుతుంది. మరింత ప్రయోజనం కోసం గోరువెచ్చని నీటిలో అల్లం కలిపి తీసుకోవచ్చు. అల్లం, మిరియాలతో తయారు చేసిన కషాయం గొంతు నొప్పి, ముక్కు వాపు వంటి సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుంది.

కాస్త కారంగా ఉండే ఆహారం తీసుకోవాలి, మిరపకాయల్లో ఉండే క్యాప్సైసిన్ అనే పదార్థం ముక్కులోని మార్గాలను తాత్కాలికంగా తెరుచుకునేలా చేస్తుంది. అందువల్ల మితంగా కారంగా ఉండే ఆహారం తీసుకోవడం వల్ల ముక్కు దిబ్బడ నుంచి కొంత ఉపశమనం లభించవచ్చు. ఆవిరి పట్టడం మంచి పరిష్కారం

ముక్కు దిబ్బడకు ఆవిరి పట్టడం చాలా ప్రభావవంతమైన ఇంటి చిట్కాల్లో ఒకటి. వేడి ఆవిరి ముక్కులో పేరుకుపోయిన శ్లేష్మాన్ని కరిగించి బయటకు రావడానికి సహాయపడుతుంది. అలాగే సైనస్ ఒత్తిడి, వాపును కూడా తగ్గించడంలో ఉపయోగపడుతుంది. వేడి నీటి గుడ్డతో కాపడం పెట్టాలి. శుభ్రమైన గుడ్డను వేడి నీటిలో ముంచి, నీరు పిండేసి ముక్కు చుట్టూ కొన్ని నిమిషాల పాటు ఉంచాలి. ఇలా చేయడం వల్ల ముక్కులోని నరాలు రిలాక్స్ అవుతాయి. సైనస్ ఒత్తిడి తగ్గి శ్వాస తీసుకోవడం సులభంగా మారుతుంది. ముక్కు దిబ్బడ చాలా రోజులు కొనసాగితే, తీవ్రమైన తలనొప్పి, జ్వరం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది ఉంటే తప్పనిసరిగా వైద్యుల సలహా తీసుకోవాలి.

## లేట్ నైట్ డిన్నర్.. కాలేయ ఆరోగ్యానికి ముప్పు తప్పదా?

ఇటీవలి కాలంలో ఫ్యాటీ లివర్ సమస్యలు ఎక్కువవుతున్నాయి. ప్రారంభ దశలో స్పష్టమైన లక్షణాలు కనిపించకపోవడంతో చాలామంది దీనిని నిర్లక్ష్యం చేస్తుంటారు. అయితే సమస్యను పట్టించుకోకపోతే కాలేయ వాపు, ఫైబ్రోసిస్, లివర్ సిర్రోసిస్ వంటి తీవ్రమైన సమస్యలకు దారితీసే అవకాశం ఉంటుంది. ఆరోగ్య నిపుణుల ప్రకారం.. రాత్రి భోజనం పూర్తిగా మానేయడం ఫ్యాటీ లివర్‌కు పరిష్కారం కాదు. బదులుగా సరైన సమయంలో భోజనం చేయడం, పరిమిత మోతాదులో ఆహారం తీసుకోవడం, రోజువారీ కేలరీలను నియంత్రించడం, ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు పాటించడం ముఖ్యం.



రాత్రి ఆలస్యంగా భోజనం చేయడం వల్ల:

అవసరానికి మించి ఆహారం తీసుకునే అవకాశం పెరుగుతుంది. అదనపు కేలరీలు శరీరంలో కొవ్వుగా పేరుకుపోవచ్చు. కాలేయంలో కొవ్వు నిల్వ అయ్యే ప్రమాదం పెరుగుతుంది. జీర్ణక్రియ మందగించవచ్చు. శరీర జీవక్రియపై ప్రభావం పడవచ్చు.

నిద్రపోయే సమయానికి కనీసం 2 నుంచి 3 గంటల ముందే రాత్రి భోజనం, ముగించడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు. ఫ్యాటీ లివర్‌ను నియంత్రించడానికి చిట్కాలు, బరువును అదుపులో ఉంచుకోవాలి, అధిక బరువు ఉన్నవారు శరీర బరువులో 7 నుంచి 10 శాతం తగ్గించుకోవడం ద్వారా కాలేయంలో పేరుకుపోయిన కొవ్వును తగ్గించుకునే అవకాశం ఉంటుంది. క్రమం తప్పకుండా వ్యాయామం, వేగంగా నడక, సైక్లింగ్, ఈత, యోగా వంటి వాటిని వారానికి కనీసం 150 నుంచి 300 నిమిషాలు చేయడం ఆరోగ్యానికి మంచిది. చక్కెర ఎక్కువగా ఉన్న ఆహారాలను తగ్గించాలి, కూల్‌డ్రింక్స్, ప్యాకెట్ జ్యూస్‌లు, కేకులు, బిస్కెట్లు, స్వీట్లు వంటి చక్కెర అధికంగా ఉండే పదార్థాలను తగ్గించడం మంచిది. ప్రొటీన్ ఉన్న ఆహారం తీసుకోవాలి. పప్పులు, పాలు, పెరుగు, పనీర్, గుడ్లు, చేపలు, సోయా, మొలకెత్తిన ధాన్యాలు వంటి ప్రొటీన్ అధికంగా ఉండే ఆహారాలు తీసుకోవడం బరువు నియంత్రణకు, కండరాల బలానికి సహాయపడుతుంది.

## చేతులు కడుక్కోకపోతే ఎన్ని వ్యాధులు వస్తాయో తెలుసా?

చేతులు కడుక్కోవడం చాలా చిన్న అలవాటులా అనిపించినా, అది ఆరోగ్యాన్ని కాపాడే అత్యంత ముఖ్యమైన అలవాటు. సరైన సమయంలో, సరైన విధంగా చేతులు శుభ్రం చేసుకోవడం వల్ల మీరు, మీ కుటుంబ సభ్యులు అనేక అంటువ్యాధుల నుంచి రక్షణ పొందవచ్చు. అందుకే చేతుల పరిశుభ్రతను రోజువారీ జీవితంలో భాగం చేసుకోవాలని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు.



మన రోజువారీ జీవితంలో చేతులను ఎక్కువగా ఉపయోగిస్తుంటాం. మొబైల్ ఫోన్ వాడటం, డబ్బు తీసుకోవడం లేదా ఇవ్వడం, తలుపుల హ్యాండిల్స్ పట్టుకోవడం, బహిరంగ ప్రదేశాల్లో వస్తువులను తాకడం వంటి పనుల వల్ల చేతులకు బ్యాక్టీరియా, వైరస్‌లు, ఇతర సూక్ష్మక్రిములు అంటుకునే అవకాశం ఉంటుంది.

అలాంటి చేతులతో కళ్లను, ముక్కును, నోటిని తాకినా లేదా చేతులు కడుక్కోకుండా ఆహారం తిన్నా సూక్ష్మక్రిములు శరీరంలోకి ప్రవేశించి జలుబు, జ్వరం, ఫ్లూ, విరేచనాలు, కడుపు ఇన్ఫెక్షన్లు వంటి వ్యాధులకు కారణమవుతాయి.

చేతులు కడుక్కోవడం వల్ల కలిగే ప్రయోజనాలు

ప్రపంచ ఆరోగ్య సంస్థ (WHO) ప్రకారం.. సబ్బుతో సరిగ్గా చేతులు కడుక్కోవడం వల్ల అనేక అంటువ్యాధుల వ్యాప్తిని అడ్డుకోవచ్చు. ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు, రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్నవారికి ఇది మరింత అవసరం.

ముందుగా శుభ్రమైన నీటితో చేతులను తడపాలి. తర్వాత సబ్బు రాసుకోవాలి.

రెండు అరచేతులు, చేతుల వెనుక భాగం, వేళ్ల మధ్య, బొటనవేళ్లు, గోళ్ల కింద భాగం వరకు బాగా రుద్దాలి. కనీసం 20 సెకన్ల పాటు చేతులు శుభ్రం చేసుకోవాలి.

తర్వాత పారే నీటితో సబ్బును పూర్తిగా కడిగేయాలి. చివరగా శుభ్రమైన టవల్ లేదా ఎయిర్ డ్రైయర్‌తో చేతులను ఆరబెట్టుకోవాలి. సబ్బు లేకపోతే ఏమి చేయాలి? సబ్బు, నీరు అందుబాటులో లేకపోతే కనీసం 60 శాతం ఆల్కహాల్ ఉన్న హ్యాండ్ శానిటైజర్ ఉపయోగించవచ్చు. అయితే చేతులపై మట్టి లేదా ఎక్కువ మురికి ఉంటే శానిటైజర్ మాత్రమే సరిపోదు. అలాంటి సమయంలో తప్పనిసరిగా సబ్బు, నీటితో చేతులు కడుక్కోవాలి. ఈ సందర్భాల్లో తప్పకుండా చేతులు కడుక్కోవాలి, వంట చేసే ముందు, తర్వాత, భోజనం చేసే ముందు, వాష్‌రూం ఉపయోగించిన తర్వాత, చిన్నపిల్లల డైపర్ మార్చిన తర్వాత అనారోగ్యంతో ఉన్న వ్యక్తిని చూసుకునే ముందు, తర్వాత, దగ్గిన లేదా తుమ్మిన తర్వాత, ముక్కు శుభ్రం చేసుకున్న తర్వాత, చెత్తను తాకిన తర్వాత, పెంపుడు జంతువులను లేదా వాటి ఆహారాన్ని తాకిన తర్వాత, గాయానికి కట్టు కట్టే ముందు, తర్వాత, బయట నుంచి ఇంటికి వచ్చిన వెంటనే

పిల్లలకు ఈ అలవాటు ఎందుకు నేర్పాలి?

పిల్లలు పాఠశాలల్లో, ఆటస్థలాల్లో ఎక్కువ సమయం గడుపుతారు. దీంతో వారికి ఇన్ఫెక్షన్లు సోకే అవకాశం ఎక్కువగా ఉంటుంది. చిన్నప్పటి నుంచే చేతులు సరిగ్గా కడుక్కునే అలవాటు నేర్పితే జలుబు, ఫ్లూ, కడుపు ఇన్ఫెక్షన్లు వంటి వ్యాధులను చాలా వరకు నివారించవచ్చు. చేతులు కడుక్కునేటప్పుడు చేసే సాధారణ తప్పులు

నీటితో మాత్రమే చేతులు కడుక్కోవడం, 20 సెకన్ల కంటే తక్కువ సమయం చేతులు శుభ్రం చేయడం, గోళ్ల కింద భాగాన్ని శుభ్రం చేయకపోవడం.

మురికిగా ఉన్న తువ్వాలుతో చేతులు తుడుచుకోవడం.

శానిటైజర్ వేసుకున్న వెంటనే చేతులు కడుక్కోవడం, చేతులు పూర్తిగా ఆరకముందే ఆహారాన్ని తాకడం.

శరీరంపై ముఖ్యంగా తొడలు, నడుము, పిరుదులు, పొట్ట భాగాల్లో చిన్న చిన్న గుంతల్లా కనిపించే చర్మ మార్పులను సెల్యులైట్ అంటారు. ఇది ఆరోగ్యానికి పెద్ద ప్రమాదం కాకపోయినా, చాలామందిలో ఆత్మవిశ్వాసాన్ని తగ్గించే సౌందర్య సమస్యగా భావిస్తారు. ముఖ్యంగా మహిళల్లో ఇది ఎక్కువగా కనిపిస్తుంది. సరైన ఆహారం, వ్యాయామం, జీవనశైలి మార్పుల ద్వారా సెల్యులైట్‌ను తగ్గించుకోవడం లేదా నియంత్రించుకోవడం సాధ్యమవుతుంది. చర్మం ప్రధానంగా ఎపిడెర్మిస్, డెర్మిస్ అనే రెండు పొరలతో ఉంటుంది. ఈ

## సెల్యులైట్ అంటే ఏమిటి..

పొరల కింద కొవ్వు కణాలు (ఫ్యాట్ సెల్స్) ఉంటాయి. సాధారణంగా ఈ కణాలు సమతుల్యంగా ఉన్నప్పుడు చర్మం మృదువుగా, సమానంగా కనిపిస్తుంది. అయితే కొవ్వు కణాలు పెద్దవిగా మారినప్పుడు అవి చర్మాన్ని బయటకు నెట్టడంతో చిన్న చిన్న గుంతలు ఏర్పడి, వాటినే సెల్యులైట్‌గా పిలుస్తారు. ఇది ఎక్కువగా తొడలు, నడుము, పిరుదులు, పొట్ట ప్రాంతాల్లో కనిపిస్తుంది. సెల్యులైట్ పురుషులు, మహిళలు ఇద్దరిలోనూ కనిపిస్తుంది. అయితే మహిళల్లో ఇది ఎక్కువగా కనిపిస్తుంది. దీనికి కారణం మహిళల చర్మం పురుషులతో పోలిస్తే పలుచగా ఉండటం, చర్మం కింద కొవ్వు నిల్వలు చిన్న చిన్న విభాగాలుగా ఉండడమే. మహిళల శరీరంలో సహజంగానే కొవ్వు శాతం పురుషుల కంటే ఎక్కువగా ఉంటుంది. ఈ కారణంగా చర్మం కింద కొవ్వు నిల్వలు ఎక్కువగా ఏర్పడి సెల్యులైట్ వచ్చే అవకాశాలు పెరుగుతాయి. ఈస్ట్రోజెన్, ప్రొజెస్టెరాన్ వంటి మహిళా హార్మోన్లు కూడా సెల్యులైట్ ఏర్పడటంలో కీలక పాత్ర పోషిస్తాయి. హార్మోన్ల ప్రభావం వల్ల కొవ్వు నిల్వలు, రక్తప్రసరణలో మార్పులు చోటుచేసుకుని సెల్యులైట్ మరింత స్పష్టంగా కనిపించే అవకాశం ఉంటుంది. సెల్యులైట్‌ను తగ్గించుకోవడానికి ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం ఎంతో ముఖ్యం. రోజుకు మూడు సమతుల్య భోజనాలు తీసుకోవాలి. ఆకుకూరలు, ప్రొటీన్, పీచు ఎక్కువగా ఉండే ఆహారాన్ని తీసుకుంటూ, కార్బొహైడ్రేట్లు, కొవ్వు అధికంగా ఉండే పదార్థాలను తగ్గించడం మంచిది. అలాగే ప్రాసెస్ చేసిన, నిల్వ చేసిన ఆహారాలకు దూరంగా ఉండాలి. శరీరంలోని తొడలు, నడుము, పిరుదుల కండరాలు దృఢంగా ఉండేందుకు క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలి. వారానికి కనీసం ఐదు రోజులు, రోజుకు సుమారు 30 నిమిషాలు వ్యాయామం చేయడం మంచిది. వెయిట్ ట్రైనింగ్‌తోపాటు ఎరోబిక్ వ్యాయామాలు చేయడం వల్ల కొవ్వు నిల్వలు తగ్గి సెల్యులైట్ తీవ్రత కూడా తగ్గే అవకాశం ఉంటుంది. తగినంత నీరు తాగడం కూడా ఎంతో అవసరం. శరీరం తగినంత హైడ్రేట్‌గా ఉంటే వ్యర్థ పదార్థాలు బయటకు వెళ్లేందుకు సహాయపడుతుంది. దీంతో చర్మ ఆరోగ్యం మెరుగుపడుతుంది. మసాజ్ చేయడం వల్ల సెల్యులైట్ పూర్తిగా తొలగిపోదు. అయితే ప్రభావిత ప్రాంతంలో రక్తప్రసరణ మెరుగుపడి కొవ్వు, వ్యర్థ పదార్థాలు ఎక్కువగా పేరుకుపోకుండా సహాయపడుతుంది. స్నానం చేసిన తర్వాత కొబ్బరి నూనెతో మృదువుగా మసాజ్ చేయడం వల్ల చర్మం కూడా మృదువుగా ఉంటుంది. డ్రై స్కిన్ బ్రషింగ్ కూడా ఉపయోగకరమైన పద్ధతిగా భావిస్తారు. ఇది లింఫాటిక్ వ్యవస్థ పనితీరును మెరుగుపరచడంలో సహాయపడుతుంది. అలాగే శరీరంలోని వ్యర్థాలను బయటకు పంపేందుకు, చర్మం కింద ఉన్న కొవ్వు నిల్వలను మృదువుగా చేయడంలో కొంతవరకు దోహదపడుతుందని నిపుణులు చెబుతున్నారు.



## వానకు పడదాం ఆరోగ్యపు గొడుగు

ఎండాకాలంలో వేడిగాలులు, భారీ ఉష్ణోగ్రతలతో సతమతం అయిన ప్రజలకు వానాకాలం ఎక్కడ లేని ఉపశమాన్ని అందిస్తుంది. వేసవి ఉష్ణోగ్రతలు తగ్గినా గాలిలో తేమ ఎక్కువగా ఉంటుంది. వర్షపు నీరు నిల్వ ఉండటం వల్ల దోమల సంఖ్య పెరుగుతుంది. తాగునీటి వనరులు కలుషితమయ్యే అవకాశం పెరుగుతుంది. వైరస్, బ్యాక్టీరియా, ఫంగస్‌లాంటి సూక్ష్మజీవులు వ్యాప్తి చెందడానికి అనుకూల పరిస్థితులు ఏర్పడతాయి. పాఠశాలలు తిరిగి ప్రారంభం కావడంతో జనసంచారం పెరుగుతుంది. అంటువ్యాధులు త్వరగా వ్యాప్తి చెందే ప్రమాదం ఉంటుంది. అందుకే ఈ సీజన్‌లో ఎక్కువగా కనిపించే వ్యాధులు, వాటి లక్షణాల గురించి తెలుసుకుంటే మనం భద్రంగా ఉండగలం.వర్షాకాలంలో అనేక రకాల ఆరోగ్య సమస్యలు ఒకేసారి దాడిచేసే అవకాశం ఉంటుంది. కొందరికి జలుబు, దగ్గు, జ్వరం వస్తే... మరికొందరిని ఉదర సంబంధిత సమస్యలు ఇబ్బంది పెడతాయి. ఇంకొందరికి దోమకాటు వల్ల వచ్చే జ్వరాలు, చర్మ సమస్యలు, కళ్ల ఇన్ఫెక్షన్లు ఎదురవుతాయి. పిల్లలు పాఠశాలల్లో, పెద్దలు కార్యాలయాల్లో, వృద్ధులు ఇంటి పరిసరాల్లో కూడా ఈ ఇన్‌ఫెక్షన్ల బారిన పడే అవకాశం ఉంటుంది. గతంలో మలేరియా, టైఫాయిడ్, కలరా, వైరల్ జ్వరాలు ఎక్కువగా కనిపించేవి. ప్రస్తుతం డెంగ్యూ, చికున్‌గున్యా, వైరల్ ఫ్లూ, అప్పుడప్పుడు లెప్టోస్పిరోసిస్ వంటి వ్యాధులు కూడా నమోదవుతున్నాయి. వాతావరణ మార్పులు, పట్టణీకరణ, మురుగు నీటి నిల్వల వల్ల దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల కాలవ్యవధి కూడా పెరుగుతున్నది. ఇది మనం మరింత అప్రమత్తంగా ఉండవలసిన అవసరాన్ని చాటుతున్నది. కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే వ్యాధుల బారినపడకుండా వానాకాలం నుంచి బయటపడొచ్చు. మందుల కంటే మంచి అలవాట్లతోనే పూర్తి రక్షణ సాధ్యం అవుతుంది. ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచడం, నిల్వ నీరు లేకుండా చూడడం అన్నిటికన్నా ముఖ్యం. చేతులు తరచూ కడుక్కోవడం, తాగటానికి సురక్షితమైన నీరు ఎంచుకోవటం చేయాలి. దోమలు కుట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. వర్షాకాలం వచ్చినప్పుడు ఇంట్లో అందరికీ ఒకే రకమైన జాగ్రత్తలు సరిపోవు. చిన్నారులు, మహిళలు, వృద్ధులు... ఇలా ప్రతి వర్గానికీ వాళ్లవాళ్ల శరీర ధర్మాన్ని బట్టి అవసరాలు మారతాయి. పరిశుభ్రత పాటించడం, ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం వంటి అలవాట్లు కుటుంబ సంస్కృతిలో భాగం కావాలి. ముఖ్యంగా పిల్లలు, గర్భిణులు, వృద్ధులు ఉన్న ఇళ్లలో కొంత అదనపు అప్రమత్తత అవసరం. ఇంట్లో ఒక్కరికి జ్వరం వస్తే అది మిగతా వారికీ సోకకుండా చూసుకోవాలి. పిల్లలు వర్షంలో ఆడుకోవటానికి ఇష్టపడతారు. చాలామంది పెద్దవాళ్లలోనూ ఈ సరదా కనిపిస్తుంది. కానీ, వర్షంలో బాగా తడవడం వల్ల జ్వరం వచ్చే ప్రమాదం ఎక్కువ. బయట ఆహార పదార్థాలు తినటం ఆరోగ్యానికి హాని చేస్తుంది. పాఠశాల నుంచి పిల్లలు కావచ్చు, బయట నుంచి వచ్చిన పెద్దవాళ్లు కావచ్చు ఇంటికి వచ్చిన వెంటనే చేతులు, కాళ్లు శుభ్రంగా కడుక్కోవాలి. పిల్లలు వానలో తడిసి వస్తే వెంటనే తడి దుస్తులను మార్చి వేరేవి వేయాలి. కాచి చల్లార్చిన నీటిని తాగటం పిల్లలకు అలవాటు చేయాలి. ఫ్రిజ్‌లో నీళ్లు తాగటాన్ని ఎంత తగ్గిస్తే అంత మంచిది. బయట అమ్మే కట్ ఫ్రూట్స్, నిల్వ ఆహారం, రంగురంగుల పానీయాల కంటే ఇంట్లో తయారైన తాజా ఆహారం ఇవ్వడం మేలు. సీజనల్ వ్యాధులను పూర్తిగా ఆపడం ఎవరి చేతిలోనూ ఉండకపోవచ్చు. కానీ, అవి ఇంట్లో ఒకరి నుంచి మరొకరికి వ్యాపించకుండా చూడడం మాత్రం కుటుంబం చేతిలోనే ఉంటుంది. అనారోగ్యంతో ఉన్న వ్యక్తికి విశ్రాంతి కల్పించాలి. జ్వరం సోకిన పిల్లలను పాఠశాలకు పంపకూడదు. అది వ్యక్తిగతంగా వారితో పాటు తోటి విద్యార్థులను కూడా ఇబ్బంది పెడుతుంది. వేళకి నిద్రపోవడం, ఒత్తిడిని తగ్గించుకోవడం, శరీరం చెప్పే చిన్న మార్పులను కూడా గమనించడం వంటి వాటి ద్వారా రక్షణ పొందవచ్చు. వర్షాకాలంలో తేమ ఎక్కువగా ఉండటం వల్ల బ్యాక్టీరియా, వైరస్‌లు, ఫంగస్ వేగంగా పెరుగుతాయి. అందుకే సులభంగా జీర్ణమయ్యే, పోషకాలు ఎక్కువగా ఉండే ఆహారం తీసుకోవడం మంచిది. విటమిన్–సి, యాంటి ఆక్సిడెంట్లు, ప్రొటీన్, ఫైబర్ సమృద్ధిగా ఉండేలా చూసుకోవాలి. ముఖ్యంగా వేడివేడి ఆహారం తీసుకోవాలి. రోడ్డు పక్కన తిళ్లు తగ్గించాలి. జ్వరం రాగానే యాంటి బయాటిక్స్ తీసుకుంటే తేలిగ్గా తగ్గిపోతుంది అనుకుంటారు కొందరు. ప్రతి జ్వరం ఒకే కారణంతో రాదు. కొన్ని జ్వరాలు వైరస్‌ల వల్ల వస్తాయి. అలాంటి సందర్భాల్లో యాంటి బయాటిక్స్ అవసరం ఉండదు. వైద్యుడి సలహా మేరకే మందులు వాడాలి. వర్షంలో తడిస్తేనే జ్వరం వస్తుంది అన్నది కూడా అపోహే. దోమల కాటు, కలుషితమైన నీరు, పాడైన ఆహారం, పరిశుభ్రత లోపం వంటి అనేక కారణాలతో కూడా సీజనల్ వ్యాధులు వస్తాయి. అలాగే అన్ని దోమలు ఒకేలా ఉండవు. కొన్ని రకాల దోమలు పగటి వేళల్లో కూడా కుడతాయి. అందువల్ల పగలు, రాత్రి అనే తేడా లేకుండా దోమల నుంచి రక్షణ చర్యలు తీసుకోవడం అవసరం. జ్వరం తగ్గితే చికిత్సను మధ్యలోనే ఆపేయొచ్చు అనుకోకుండా... వైద్యుడు సూచించిన చికిత్సను పూర్తిగా కొనసాగించాలి. లక్షణాలు తగ్గాయని మందులను సొంత నిర్ణయంతో ఆపేయడం మంచిది కాదు. ఎరుకతో సాగితే వానాకాలం ఏరువాకలా సాగిపోతుంది! ప్రతి కుటుంబం రోజూ ఒకసారి ఈ చిన్న విషయాలను చూసుకోవాలి. ఇంట్లో తాగునీరు సురక్షితంగా ఉందా? ఎవరైనా జ్వరం లేదా దగ్గుతో ఉన్నారా? పిల్లలు బయట ఆహారం తిన్నారా? ఇంటి చుట్టూ నీరు నిల్వ ఉందా? అనే విషయాలను గమనించడం చాలా ముఖ్యం. ఎక్కడా చెత్త పేరుకు పోకుండా చూసుకోవాలి. కూలర్లు, డ్రమ్‌లు మూత పెట్టాలి. ఈ కొద్ది చెక్ లిస్ట్‌ను అలవాటుగా మార్చుకుంటే చాలా అనారోగ్య సమస్యలను ముందుగానే నివారించవచ్చు.



## ప్రయాణికుల వాహన అమ్మకాలు అదుర్స్

గత నెలలో ప్రయాణికుల వాహన సరఫరాలు దేశీయ విపణిలో 33 శాతం పెరిగి 4.7 లక్షలకు చేరాయి. మారుతీ సుజుకీ, హ్యుందాయ్ రికార్డు స్థాయి విక్రయాలను నమోదు చేయడం పరిశ్రమకు కలిసొచ్చింది. టాటా మోటార్స్, మహీంద్రా అండ్ మహీంద్రా రెండంకెల వృద్ధిని నమోదు చేశాయి. జీఎస్టీ 2.0 అమలు, తగ్గిన రెపో రేట్లు, రూ.12 లక్షల ఆదాయం వరకు పన్ను మినహాయింపు వంటి అంశాలు కలిసొచ్చాయి. 'పరిశ్రమలో ప్రయాణికుల వాహన విక్రయాలు గత ఏడాది జులైలో 3.5 లక్షలుగా నమోదు కాగా, ఈ జులైలో 33 శాతం వృద్ధి చెంది 4.65–4.7 లక్షలకు చేరాయ'ని సుజుకీ వెల్లడించారు.




# రూ.1.78 లక్షల కోట్లకు రక్షణ ఉత్పత్తులు



భారత రక్షణ తయారీ రంగం ఆత్మనిర్భరత సాధిస్తూ రికార్డు స్థాయి వృద్ధిని నమోదు చేస్తోంది. 2025–26లో దేశీయ రక్షణ ఉత్పత్తుల విలువ రూ.1.78 లక్షల కోట్లకు చేరగా, అందులో రూ.38,000 కోట్ల విలువైన ఉత్పత్తులను వివిధ దేశాలకు ఎగుమతి చేసినట్లు శనివారం ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ (ఐసీసీ) ఆధ్వర్యంలో నిర్వహించిన రక్షణ రంగ తయారీదారుల ఎంఎస్ఎంఈల ఫోరమ్ సదస్సు వెల్లడించింది. శనివారం హైదరాబాద్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వ పరిశ్రమలు, వాణిజ్య శాఖ ప్రత్యేక కార్యదర్శి కృష్ణ ఆదిత్య, డైరెక్టర్ నిఖిల్ చక్రవర్తి, తెలంగాణ ఏరోస్పేస్, డిఫెన్స్ డైరెక్టర్ ప్రవీణ్ పీఏ, మిధాని సీఎండీ ఎస్వీఎస్ నారాయణ మూర్తి, గార్డెన్ రీచ్ షిప్ బిల్డర్స్ అండ్ ఇంజినీరింగ్ ఛైర్మన్, పీఆర్ హరి, ఆజాద్ ఇంజినీరింగ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ విష్ణు మల్పాని, అపోలో మైక్రోసిస్టమ్స్ మేనేజింగ్ డైరెక్టర్ బద్దం కరుణాకర్ రెడ్డి, ఐసీసీ డైరెక్టర్ జనరల్ రాజీవ్ సింగ్ తదితరులు మాట్లాడారు. ఈ సందర్భంగా భారత రక్షణ రంగంలో ఎంఎస్ఎంఈల పాత్రపై ప్రత్యేక నివేదికను విడుదల చేశారు. ప్రస్తుతం దేశంలో దాదాపు 7వేలకు పైగా రక్షణ రంగ ఎంఎస్ఎంఈలు పనిచేస్తుండగా, ఒక్క తెలంగాణలోనే దాదాపు 1,700 వరకూ ఉన్నాయి. ప్రపంచంలో ఆయుధాలను అత్యధికంగా దిగుమతి చేసుకునే దేశాల్లో భారత్ రెండో స్థానంలో ఉంటే, ఎగుమతుల్లో 25వ స్థానంలో ఉందని, ఈ వ్యత్యాసాన్ని తగ్గించడంలో సూక్ష్మ, చిన్న, మధ్య తరహా సంస్థలు (ఎంఎస్ఎంఈ) కీలక పాత్ర పోషిస్తాయని సదస్సులో వక్తలు స్పష్టం చేశారు. రక్షణ, ఏరోస్పేస్, డ్రోన్ రంగాల ప్రగతికి తెలంగాణ ప్రభుత్వం పూర్తి మద్దతునిస్తోందని కృష్ణ ఆదిత్య తెలిపారు. ప్రత్యేక రక్షణ, ఏరోస్పేస్ పార్కులను ఏర్పాటు చేస్తున్నట్లు, ఇందులో ఎంఎస్ఎంఈలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యను పరిష్కరించేందుకు అత్యాధునిక 'కామన్ టెస్టింగ్' సౌకర్యాలను అందుబాటులోకి తెస్తున్నట్లు వివరించారు. క్లిష్టమైన ముడి పదార్థాలను దేశంలో ఉత్పత్తి చేసేందుకు ఎంఎస్ఎంఈలు ముందుకు రావాలని నారాయణ మూర్తి పిలుపునిచ్చారు. ఇస్రో, డీఆర్డీఓ, ఏరోస్పేస్ అవసరాల కోసం మిధాని 500 రకాల ప్రత్యేక అల్లాయ్స్ తయారు చేస్తోందని వివరించారు.

## జీ ఎంటర్‌టైన్‌మెంట్‌పై సెబీ వేటు




హైదరాబాద్‌లోని కంపెనీ భూముల పత్రాలను అనధికారికంగా తాకట్టు పెట్టిన వ్యవహారంలో జీ ఎంటర్‌టైన్‌మెంట్ ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్ సహా దాని ప్రమోటర్లపై మార్కెట్ నియంత్రణ సంస్థ సెబీ తీవ్ర చర్యలు చేపట్టింది. జీ ఎంటర్‌టైన్‌మెంట్‌ను 2 నెలల పాటు సెక్యూరిటీస్ మార్కెట్ నుంచి నిషేధించడంతోపాటు, సంస్థ ఛైర్మన్ సుభాష్ చంద్ర, ఎండీ–సీఈఓ పునీత్ గోయెంకాలపై ఏడాది పాటు నిషేధం విధించింది. ముగ్గురికీ కలిపి రూ.1.48 కోట్ల జరిమానా విధిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఎస్సెల్ గ్రూపు అనుబంధ సంస్థలు తీసుకున్న రుణాలకు హామీగా జీ ఎంటర్‌టైన్‌మెంట్ హైదరాబాద్ ఆస్తి హక్కుల పత్రాలను ఇండియాబుల్స్ హౌసింగ్ ఫైనాన్స్ వద్ద తాకట్టు పెట్టారు. ఈ వివరాలను ఆర్థిక నివేదికల్లో చెప్పకుండా కంపెనీ యాజమాన్యం దాచి పెట్టిందని సెబీ పేర్కొంది. సుభాష్ చంద్ర తన అధికార హోదాను దుర్వినియోగం చేస్తూ, వ్యక్తిగత ప్రయోజనాల కోసం కంపెనీ ఆస్తిని ప్రమాదంలో పెట్టారని వివరించింది. ఈ విషయంపై వివాదం వచ్చినప్పుడు కేవలం పత్రాలు పోయినట్లు చిత్రీకరించే ప్రయత్నం చేశారని, అందుకే ఈ చర్యలు తీసుకున్నట్లు సెబీ స్పష్టం చేసింది.

## మళ్లీ రికార్డు స్థాయికి యూపీఐ లావాదేవీలు




యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ) ద్వారా చేసే లావాదేవీల విలువ గత నెలలో రూ.29.88 లక్షల కోట్లకు చేరినట్లు నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పీసీఐ) విడుదల చేసిన గణాంకాలు వెల్లడించాయి. 2026 మేలో రికార్డు స్థాయిలో నమోదైన రూ.29.9 లక్షల కోట్ల స్థాయికి మళ్లీ చేరాయి. యూపీఐ లావాదేవీలు సంఖ్యా పరంగా జులైలో 2,366 కోట్లకు చేరాయి. మేలో నమోదైన 2,320 కోట్లు, జూన్‌లో నమోదైన 2,272 కోట్ల కంటే ఇవి ఎక్కువ కావడం విశేషం.

2025 జులైలో నమోదైన రూ.25.08 లక్షల కోట్ల లావాదేవీలతో పోలిస్తే గత నెలలో 19 శాతం వృద్ధితో రూ.29.88 లక్షల కోట్లకు చేరాయి.

## పశ్చిమాసియాకు విమాన సేవల పునరుద్ధరణ

పశ్చిమాసియాకు వెళ్లేందుకు మన విమానాలు సిద్ధంగా ఉన్నాయి. దాదాపు మూడు నాలుగు నెలల తర్వాత ఆ ప్రాంతానికి వెళ్లే మన విమాన రెక్కలు చప్పుళ్లు గట్టిగా వినిపిస్తున్నాయి. భారత్ నుంచి విదేశాలకు వెళ్లే విమానాల్లో మూడొంతులకు పైగా పశ్చిమాసియాకే వెళతాయి. ఆ ప్రాంతం మనకు అంత ముఖ్యమైన విదేశీ విమాన మార్కెట్. అయితే ఇపుడు పరిస్థితులు చక్కబడడంతో విమానయాన కంపెనీలు ఊపిరి పీల్చుకుంటున్నాయి. ప్రయాణికులకూ ఊరట కలుగుతోంది. ఫిబ్రవరి చివర్లో ఇరాన్‌పై అమెరికా దాడుల నేపథ్యంలో ఆ ప్రాంత గగనతలం నుంచి విమాన రాకపోకలు సంక్లిష్టంగా మారాయి. మరో వైపు పాకిస్థాన్ గగనతలం వినియోగంపై మనకు ఆంక్షలున్నాయి. దీంతో విమానయాన సంస్థలు సుదూర గమ్యస్థానాలను చేరడానికి రీరూటింగ్ చేయాల్సి వచ్చింది. తక్కువ సర్వీసులను కుదించాల్సి వచ్చింది. కొన్ని సేవలను రద్దు కూడా చేయక తప్పలేదు. దీంతో జనవరిలో పశ్చిమాసియా, భారత్ మధ్య విమాన సర్వీసుల సంఖ్య 9,793గా ఉండగా, ఏప్రిల్‌లో 5,552కు తగ్గిపోయాయి. ఇపుడు పరిస్థితులు మెరుగుకావడంతో జులై నాటికి షెడ్యూలు చేసిన విమానాల సంఖ్య 9,474కు చేరింది. తొలుత భారత నగరాల నుంచి దుబాయ్, దోహా, అబుధాబి, మస్కట్‌లకు సర్వీసులను పునరుద్ధరించారు. ఈ దేశాల నుంచి అమెరికా, ఐరోపా ప్రాంతాలకు అనుసంధానం సులభతరం కావడం వల్ల ఈ హబ్‌లు మనకు కీలకంగా ఉన్నాయి. అయితే మౌలిక వసతులు దెబ్బతిన్న కారణంగా విమానాశ్రయాల సామర్థ్యం అంతక్రితం స్థాయికి చేరడానికి సమయం పట్టవచ్చు.




భారత్–గల్ఫ్ మార్గాల్లో ప్రయాణికుల సామర్థ్యం యుద్ధం ముందు స్థాయికి చేరడానికి 5–7 వారాల సమయం పట్టొచ్చని గ్రాంట్ థోర్నటన్ ప్రతినిధి ఒకరు అంచనా కడుతున్నారు. ఒక వేళ యుద్ధ మేఘాలు తిరిగి ఆవరించకపోతే 4–8 వారాల్లో సాధారణ స్థాయికి చేరొచ్చని క్రిసిల్ ఇంటలిజెన్స్ ప్రతినిధి పేర్కొన్నారు. భారత్, పశ్చిమాసియా మధ్య విమానాల విషయంలో దేశీయ సంస్థలపైనే ఎక్కువ ప్రభావం పడింది. జనవరిలో ఇవి 5,072 విమానాలను నడపగా, ఏప్రిల్‌లో ఏకంగా 70% తగ్గి 1,526కు చేరాయి. అదే సమయంలో విదేశీ విమానయాన సంస్థలు మన దేశం నుంచి పశ్చిమాసియాకు మధ్య నడిపిన విమానాల సంఖ్య 4,721 నుంచి 4,026కు మాత్రమే తగ్గింది. ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ జనవరిలో 1,608 విమానాలను పశ్చిమాసియాకు నడపగా, ఇపుడు 1,741 విమానాలను షెడ్యూల్ చేసింది. నీ ఎయిరిండియా మాత్రం 599 నుంచి 420 విమానాలకు పరిమితమైంది. ఇందుకు పశ్చిమాసియా యుద్ధంతో పాటు, అహ్మదాబాద్ దుర్ఘటన అనంతరం తీసుకుంటున్న అదనపు భద్రత చర్యలను కారణాలుగా తెలిపింది. ఆకాశ ఎయిర్ కూడా 198 (జనవరి) నుంచి 247 (జులై)కు పెంచుకుంది. ఇండిగో మాత్రం జనవరి (2,329) స్థాయితో పోలిస్తే కాస్త తక్కువగా 2,174 విమానాలను నడపనుంది.






## 18 ఏళ్ల నిరీక్షణకు తెరదించిన తన్వి శర్మ

భారత యువ షట్లర్ తన్వి శర్మ అద్భుతం చేసింది. 18 ఏళ్ల నిరీక్షణకు తెరదించుతూ తైపీ ఓపెన్ టైటిల్‌ను కైవసం చేసుకుంది. ఫైనల్‌లో తన్వి శర్మ 21–16, 21–16 తేడాతో వియత్నాం షట్లర్ లిన్ ఎంగుయెన్‌పై వరుస సెట్లలో గెలిచింది. తన్వికిదే తొలి బీడబ్ల్యూఎఫ్ వరల్డ్ టూర్ సూపర్ 300 టైటిల్ కావడం విశేషం. చివరిసారిగా 2008లో తైపీ ఓపెన్‌ను భారత మహిళా షట్లర్ సైనా నెహ్వాల్ గెలుచుకుంది. పంజాబ్‌కు చెందిన 17 ఏళ్ల తన్వి మళ్లీ ఇప్పుడు టైటిల్ నెగ్గింది.

## హార్దిక్ పాండ్య ట్రేడ్‌లో ట్విస్ట్.. ఎవరితోనూ చర్చించలేదన్న ముంబయి

భారత స్టార్ ఆటగాడు హార్దిక్ పాండ్య ఐపీఎల్‌లో ఫ్రాంచైజీ మారనున్నట్లు కొద్ది రోజులుగా ప్రచారం జరుగుతోంది. ముంబయి ఇండియన్స్‌కు కెప్టెన్సీ నిర్వర్తించిన అతడిని ఆ జట్టు వదులుకుంటుందనీ.. చెన్నై సూపర్ కింగ్స్‌తో సంప్రదింపులు జరిపిందనే కథనాలూ వచ్చాయి. శివమ్ దూబేతో పాటు మరొకరిని తాము తీసుకుని.. పాండ్యను ట్రేడ్ చేస్తామని ముంబయి ఆఫర్ ఇచ్చినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో ముంబయి ఇండియన్స్ నుంచి ఓ కీలక ప్రకటన హాట్ టాపిక్‌గా మారింది.

'మేం ఇప్పుడు పోస్ట్ సీజన్ రివ్యూ నిర్వహిస్తున్నాం. అన్ని కోణాల్లో సమీక్షించి నివేదికను సిద్ధం చేసుకుంటాం. ఇప్పటి వరకైతే ఆటగాళ్ల ట్రేడ్‌కు సంబంధించి ఎలాంటి చర్చలు జరగలేదు. ఎవరితోనూ సంప్రదింపులు చేయలేదు. రివ్యూ పూర్తైన తర్వాతనే ట్రేడింగ్ గురించి ఆలోచిస్తాం. అందుకు ఇంకా సమయం పడుతుంది. తొందరపడి ఎలాంటి నిర్ణయాలు తీసుకోలేం'' అని ముంబయి ఇండియన్స్ ప్రతినిధి స్పష్టం చేశారు.

గత రెండు సీజన్లలో ముంబయి ఇండియన్స్‌ను నడిపించిన హార్దిక్ పాండ్యకు ఆ జట్టులోని సీనియర్లతో సంబంధాలు తెగిపోయాయనే ప్రచారం జరిగింది. దీంతో హార్దిక్‌ను సారథ్యం నుంచి తప్పించాలనే డిమాండ్‌ను మేనేజ్‌మెంట్ ముందు ఉంచినట్లు తెలుస్తోంది.

దీంతో 2027 సీజన్ మెగా వేలానికి ముందే హార్దిక్ విషయంలో ఏదొక నిర్ణయం తీసుకోవాలనే ఆలోచనలో ముంబయి ఇండియన్స్ ఉంది. జట్టులోనూ చాలా మార్పులు చేసే అవకాశం లేకపోలేదు.




## జెర్సీ వివాదం పక్కనపెట్టి.. 50 ఏళ్ల పతకం కరవు తీర్చండి: దిగ్గజ గోల్‌కీపర్

పురుషుల హాకీ ప్రపంచ కప్ ఆగస్టు 15 నుంచి 30 వరకు జరగనుంది. ఈ టోర్నీకి బెల్జియం, నెదర్లాండ్స్ సంయుక్తంగా ఆతిథ్యమివ్వనున్నాయి. ఈ క్రమంలోనే వరల్డ్ కప్‌నకు ముందు భారత పురుషుల, మహిళల జాతీయ జట్ల జెర్సీని నీలం నుంచి కాషాయం రంగులోకి మార్చడం వివాదాస్పదమైంది. ఈ నేపథ్యంలో భారత జట్టుకు దిగ్గజ గోల్‌కీపర్ పీ ఆర్ శ్రీజేశ్ కీలక సూచన చేశాడు. అనవసరమైన జెర్సీ వివాదాన్ని పక్కనపెట్టి ప్రపంచ కప్ పతకం కోసం భారత్ 50 ఏళ్ల నిరీక్షణకు తెరదించేలా ప్రదర్శన చేయడంపై దృష్టిసారించాలన్నాడు. ఈ టోర్నీలో భారత జట్టు ఒక్కసారి మాత్రమే ఛాంపియన్‌గా నిలిచింది. 1975లో పాక్‌ను ఓడించి విజేతగా అవతరించింది. తర్వాత ఒక్క పతకం కూడా సాధించలేదు. ''నిజం చెప్పాలంటే, అసలు సమస్య ఏమిటో నాకు మొదట్లో అర్థం కాలేదు. ఎందుకంటే 2014, 2018 ప్రపంచ కప్‌ల సమయంలో కూడా జెర్సీ రంగు మారింది. మా శిక్షణ జెర్సీ నారింజ రంగులోనే ఉండేది. మరి ఈసారి ప్రపంచ కప్‌నకు ముందు దీనిపై ఇంత చర్చ ఎందుకు జరుగుతోంది? అది కాషాయ రంగు అయినందుకా? లేక కేవలం రంగు మారినందువల్లా? సమస్య జెర్సీ రంగుతోనే అయితే గతంలోనూ దీని గురించి చర్చ జరగాల్సింది. జెర్సీ రంగు మార్చడంతో నాకు ఎలాంటి ఇబ్బంది లేదు. కానీ, చెబుతున్న కారణం వింతగా ఉంది. బ్లూ సింథటిక్ మైదానంలో ఆటగాళ్లు బాగా కనిపించేందుకే జెర్సీ రంగును మార్చినట్లయితే మళ్లీ బ్లూ జెర్సీని ఎప్పుడూ ధరించకూడదు. క్రీడలను రాజకీయాలకు దూరంగా ఉంచాలి. భారత జట్టు ఇప్పుడు యూరప్‌లో ఉంది. వారు ఈ విషయాలన్నింటిని పక్కనపెట్టి టోర్నమెంట్‌పై దృష్టిపెట్టాలి. పతకం కోసం 50 ఏళ్లుగా ఎదురుచూస్తున్నాం. ఇప్పుడు సువర్ణావకాశం వచ్చింది. మన పూల్‌లో ఇంగ్లాండ్ మాత్రమే బలమైన జట్టు. సునాయసంగా సెమీ ఫైనల్స్‌కు వెళ్లే అవకాశముంది. ఇలాంటి ఛాన్స్ మళ్లీ రాదు. ఆటగాళ్లు అత్యుత్తమ ప్రదర్శన చేసి 50 ఏళ్ల పతక నిరీక్షణకు ముగింపు పలకాలి'' అని శ్రీజేశ్ పేర్కొన్నాడు. ఈ వరల్డ్ కప్‌లో పూల్ డిలో ఉన్న భారత్ ఆగస్టు 15న వేల్స్‌తో తొలి మ్యాచ్ ఆడనుంది. 17న ఇంగ్లాండ్‌తో, 19న చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌తో తలపడనుంది.



## రహానేకు బీసీసీఐ నుంచి పెన్షన్..



అజింక్య రహానే ఇటీవల క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు. టీమ్ఇండియా తరపున 85 టెస్టులు, 90 వన్డేలు, 20 టీ20లు ఆడాడు. సారథిగా బోర్డర్ – గావస్కర్ ట్రోఫీని అందించిన సంగతి తెలిసిందే. టెస్టుల్లో అతడు ప్రాతినిధ్యం వహించిన ఆరు మ్యాచుల్లో ఒక్క దాంట్లోనూ భారత్ ఓడిపోలేదు. రహానేకు బీసీసీఐ నుంచి పెన్షన్ అందనుంది. ప్రతి నెలా రూ.70 వేల వరకు రానుంది. నాలుగేళ్ల కిందట ఈ పెన్షన్ రూ.50 వేలు ఉండేది. బీసీసీఐ అధ్యక్షుడిగా సౌరభ్ గంగూలీ వచ్చిన తర్వాత రూ. 70వేలకు పెంచారు. రాబోయే కాలంలోనూ ఏదైనా మార్పు చేస్తే ఆ ప్రకారమే రహానేకు అందనుంది. ప్రస్తుతానికైతే అతడు అత్యధిక శ్రేణి జాబితాలో ఉన్నాడు.

మాజీ క్రికెటర్‌గా అజింక్య రహానేకు బీసీసీఐ పెన్షన్ ఇస్తుంది. అయితే, అతడు బోర్డులో అధికారికంగా ఏదైనా పదవి చేపడితే.. పెన్షన్ ఆగిపోతుంది. ఆ సేవలకు జీతభత్యాలు అందుతాయి. గతంలో గంగూలీ మాదిరిగా పాలకమండలి పదవి లేదా గౌతమ్ గంభీర్ మాదిరిగా కోచ్‌గా ఉంటే పెన్షన్ అందదు. మళ్లీ బోర్డు పదవి నుంచి వైదొలిగినప్పుడు పెన్షన్‌ను తీసుకొనేందుకు అవకాశం ఉంటుంది. జీవితాంతం బీసీసీఐ చెల్లిస్తుంది.

## కొత్తగా సాధించాల్సిందేమీ లేదు: భువీ

సీనియర్ పేసర్ భువనేశ్వర్ కుమార్‌కు మళ్లీ జాతీయ జట్టులో అవకాశం ఇవ్వాలనే చర్చ నడుస్తోంది. ఈ వెటరన్ బౌలర్ మాత్రం తనకు అలాంటి ఆలోచనలు ఏమీ లేవని స్పష్టం చేశాడు. ప్రస్తుతం తన జీవితం సాఫీగానే ఉందని వెల్లడించాడు. భువనేశ్వర్ చివరిసారిగా 2022లో భారత్ తరపున ఆడాడు. ప్రస్తుతం ఐపీఎల్‌తోపాటు దేశవాళీలోనే ఆడుతున్నాడు. ఇటీవల ముగిసిన సీజన్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు వరుసగా రెండోసారి విజేతగా నిలవడంలో భువీ కీలక పాత్రే పోషించాడు. ''నేను ఇప్పటికే భారత్ జట్టుకు ఆడాను. ఇంక ప్రత్యేకంగా సాధించాల్సిందేమీ లేదు. మళ్లీ అవకాశం వస్తే గొప్పగా భావిస్తా. కానీ, ఆ అనుభవం ఇప్పటికే ఉంది. ఆటపై ఉన్న ప్రేమే నన్ను నడిపిస్తుంది. క్రమశిక్షణతో ఎలా ఉండాలో నాకు తెలుసు. ఐపీఎల్‌లో ఆడుతున్నా. అలాగే దేశవాళీలోనూ బరిలోకి దిగుతున్నా. గతంలో యూపీ టీ20 లీగ్ ఆడా. ఇప్పుడు నేను చాలా ప్రశాంతంగా ఉన్నా. అందుకు నా ఫ్యామిలీకి క్రెడిట్ ఇవ్వాలి. ఇంట్లో క్రికెట్ గురించి మాట్లాడుకోం. మళ్లీ జాతీయ జట్టుకు వెళ్తే పరిస్థితి ఏంటని ఇప్పటి వరకు చర్చించుకోలేదు. ఎందుకు సెలక్ట్ కాలేదు. నేనేం పొరపాటు చేశాననే విషయాలపై మాట్లాడుకోలేదు. నాకెలాంటి విచారమూ లేదు'' అని భువీ తెలిపాడు. 'దేశంలోని యువ బౌలర్లు, బ్యాటర్లకు ఐపీఎల్ (IPL) మంచి అవకాశాలను కల్పిస్తోంది. వారిని గుర్తించి.. పరిణతి సాధించే వరకూ అండగా నిలుస్తోంది. చాలా మంది నైపుణ్యం ఉన్న పేసర్లను వెలుగులోకి తీసుకొచ్చింది. భారత్‌లోని పిచ్‌లు స్పిన్‌కు సహకరిస్తుండటం ఎప్పట్నుంచో వస్తోంది. ఓవర్సీస్ పిచ్‌లు పేస్‌కు అనుకూలం. విదేశాల్లో భారత్ మెరుగైన ప్రదర్శన చేయడం వెనుక విరాట్ కోహ్లీ, రవిశాస్త్రి పాత్ర కీలకం.



# వృదయం సినిమా MOVIE TIME!

## 'అమీర్ లోగ్' నుంచి సోల్ ఫుల్‌గా సాగే 'కాసుల కళ' సాంగ్

**వృదయం సినిమా** 'అవ్వల్ నంబర్ ప్రొడక్షన్స్' బ్యానర్‌పై మాధవి రెడ్డి సోమ నిర్మించిన తొలి చిత్రం 'అమీర్ లోగ్'. ఈ మూవీకి రమణా రెడ్డి సోమ దర్శకత్వం వహించారు. ఈ సినిమాకి మనోహర్ రెడ్డి మంచురి సహ నిర్మాతగా వ్యవహరించారు. ఈ చిత్రంలో MC హరి, మనోజ్, శశిధర్ ప్రధాన పాత్రల్లో నటించగా.. వేధా జలంధర్, రావణ్ నిట్టూరు, విశ్వేందర్ రెడ్డి, సాయోగి కీలక పాత్రలు పోషించారు. రానా దగ్గుబాటి సంస్థ 'స్పిరిట్ మీడియా' ఈ మూవీని తెలుగులో ఆగస్ట్ 21న గ్రాండ్‌గా రిలీజ్ చేయబోతోంది. ఈ క్రమంలో ప్రమోషన్ కార్యక్రమాల్లో స్పీడు పెంచారు. మ్యూజికల్ ప్రమోషన్స్‌లో భాగంగా ఇప్పటి వరకు రిలీజ్ చేసిన పాటలన్నీ కూడా చార్ట్ బస్టర్‌లుగా నిలిచాయి. తాజాగా ఈ మూవీ సోల్‌ని చెప్పే ఓ అందమైన గీతాన్ని వదిలారు. మిడిల్ క్లాస్ బతుకుల్ని అద్దం పట్టేలా 'కాసుల కళ' అంటూ సాగే ఈ పాటను తాజాగా విడుదల చేశారు. ఈ పాటకు నిఖేష్ సుంకోజి సాహిత్యం ఎంతో అర్థవంతంగా ఉంది. ఇక స్మరణ్ సాయి ఇచ్చిన బాణీ అయితే గుండెల్ని తాకేలా ఉంది.



# అల్లు అర్జున్ ఫ్రెండ్‌షిప్ డే సందేశం

**వృదయం సినిమా:** సినిమా రంగంలో విజయం మన చుట్టూ ఉన్న చాలా విషయాలను మార్చేస్తుంది. ఈ క్రమంలో మన కెరీర్‌లు మారుతాయి. మన బంధాలు, సంబంధాల సమీకరణాలు మారిపోతాయి. స్నేహాలు జ్ఞాపకాలుగా మిగిలిపోతాయి. అయితే నిజమైన విజయం అంటే కేవలం అత్యుతన్న స్థానాన్ని చేరుకోవడం మాత్రమే కాదని..మనవాళ్లను కూడా మనతో పాటు తీసుకెళ్లడమే అని గుర్తు చేసే వారుంటారు. అలాంటి అరుదైన వ్యక్తే అల్లు అర్జున్. ఆయన ఎలాంటి హంగామా లేకుండా నిశ్శబ్దంగా అదే చేసి చూపించారు.కొన్ని నెలల క్రితం అల్లు అర్జున్ హీరోగా లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో AA23 చిత్రాన్ని ప్రకటించినప్పుడు, సహజంగానే అందరి దృష్టి ఆ ప్రాజెక్ట్ భారీ స్థాయిపై పడింది. అయితే అందులో ఒక చిన్న విషయం బన్నీ వ్యక్తిగతమైన భావాన్ని తెలియజేసింది. అదేంటంటే AA23 చిత్రానికి మైత్రీ మూవీ మేకర్స్‌తో పాటు, అల్లు అర్జున్‌కు అత్యంత సన్నిహితమైన నలుగురు స్నేహితులు ఈ సినిమాకు సహ నిర్మాతలుగా మారారు. ఇది కేవలం ఒక ప్రొడక్షన్ క్రెడిట్ మాత్రమే కాదు. ఇది స్నేహానికి ఇచ్చిన ఒక బలమైన సందేశం.



# 'కింగ్ 100'సినిమాకు రాక్‌స్టార్ దేవి శ్రీ ప్రసాద్ మ్యూజిక్

**వృదయం సినిమా:** కింగ్ నాగార్జున అక్కినేని మైల్ స్టోన్ 100వ పై చిత్రంపై అంచనాలు రోజురోజుకీ పెరుగుతున్నాయి. ఈ చిత్రానికి సంబంధించిన మరో క్రేజీ అప్‌డేట్‌ను అన్నపూర్ణ స్టూడియోస్ ప్రకటించింది. భారతీయ సినిమా రంగంలో అత్యంత ప్రసిద్ధి చెందిన సంగీత దర్శకులలో ఒకరైన రాక్‌స్టార్ దేవి శ్రీ ప్రసాద్ (డీఎస్పీ) ఈ ప్రాజెక్ట్‌కు సంగీత దర్శకుడిగా అధికారికంగా చేరారు.ఆదివారం డీఎస్పీ 47వ పుట్టినరోజు సందర్భంగా మేకర్స్ ప్రత్యేక బర్త్‌డే పోస్టర్‌ను విడుదల చేసి ఆయనకు 'కింగ్ 100' టీమ్‌లో ఘన స్వాగతం పలికారు. నాగార్జున – దేవిశ్రీ ప్రసాద్ లది సక్సెస్‌ఫుల్ కాంబినేషన్. నాగార్జున 'మన్మథుడు', 'మాస్', 'కింగ్', 'కుబేర' చిత్రాలకు డీఎస్పీ అందించిన సంగీతం చార్ట్‌బస్టర్‌గా నిలిచింది. ఇప్పుడు ఈ మైలురాయి చిత్రానికి అదే స్థాయి మ్యాజిక్‌ను రిపీట్ చేస్తారనే అంచనాలు నెలకొన్నాయి.




# 'శ్రీ శ్రీ' ఫారిన్ షూటింగ్ షెడ్యూల్ పూర్తి



**వృదయం సినిమా:** వెర్సటైల్ హీరో దుల్కర్ సల్మాన్ ప్రస్తుతం నూతన దర్శకుడు రవి నెలకుదిటి దర్శకత్వంలో రూపొందుతున్న క్రేజీ ఎంటర్‌టైనర్ శ్రీ శ్రీ బిజీగా ఉన్నారు. ప్రతిష్టాత్మక ఎస్ఎల్వి సినిమాస్ బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్న ఈ ప్రాజెక్ట్, నిర్మాణ సంస్థకు 10వ (#SLV10) మైల్ స్టోన్ చిత్రంగా నిలుస్తోంది. ఇషాన్ సక్సేనా ఈ చిత్రానికి సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు.దుల్కర్ సల్మాన్, పూజా హెగ్డే తొలిసారి జంటగా నటిస్తున్న ఈ సినిమా ప్రేమ, వినోదం, భావోద్వేగాలతో కూడిన రొమాంటిక్ ఎంటర్‌టైనర్‌గా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇప్పటికే విడుదలైన వర్కింగ్ స్టిల్స్, ఫస్ట్ లుక్ పోస్టర్, తొలి పాట 'బొమ్మ బొమ్మ'కు అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది.తాజాగా మేకర్స్ ఫారిన్ షూటింగ్ షెడ్యూల్‌ను విజయవంతంగా పూర్తి చేశారు. ఈ షెడ్యూల్‌లో సినిమాకు అత్యంత కీలకమైన సన్నివేశాలను చిత్రీకరించారు. ముఖ్యంగా ఈ ఫారిన్ షెడ్యూల్‌లో తెరకెక్కించిన ఎపిసోడ్స్ సినిమాకు మేజర్ హైలైట్స్‌గా నిలవనున్నాయి.మేకర్స్ త్వరలోనే రిలీజ్ డేట్ అనౌన్స్‌మెంట్ చేయనున్నారు.

# 'ఎల్లమ్మ' నుంచి పర్షిగా ఫస్ట్ లుక్ రిలీజ్



**వృదయం సినిమా:** విమర్శకుల ప్రశంసలతో పాటు కమర్షియల్ విజయాన్ని అందుకున్న 'బలగం' చిత్రం తర్వాత, జాతీయ అవార్డు గ్రహీత వేణు యెల్దండి అత్యంత ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ 'ఎల్లమ్మ' సినిమా చేస్తున్నారు. ప్రముఖ నిర్మాత దిల్ రాజు సమర్పణలో, శిరీష్ నిర్మాణంలో రూపొందుతున్న ఈ చిత్రం, బలమైన భావోద్వేగాలను, సాంస్కృతిక నేపథ్యాన్ని మిళితం చేస్తూ సాగుతుంది. 'రాక్‌స్టార్' దేవి శ్రీ ప్రసాద్ ఈ చిత్రానికి సంగీతం అందించడంతో పాటు హీరోగా పరిచయమౌతున్నారు. ఇది DSP కెరీర్‌లో ఒక మైలురాయిగా నిలవనుంది.అందరినీ సర్ప్రైజ్ చేస్తూ 'ఎల్లమ్మ' చిత్ర బృందం ఈ రోజు 'పర్షి'గా దేవి శ్రీ ప్రసాద్ ఫస్ట్ లుక్‌ను విడుదల చేసింది. DSP పుట్టినరోజు సందర్భంగా విడుదలైన ఈ పోస్టర్, ఇంటర్నెట్‌లో వైరల్ అవుతోంది.ఈ ఫస్ట్ లుక్ ప్రత్యేకత సింప్లిసిటీ. ఈ మధ్యకాలంలో భారీ మాస్ పోస్టర్లు, ఓవర్ ది టాప్ ప్రెజెంటేషన్లు ఎక్కువగా కనిపిస్తున్న సమయంలో... 'ఎల్లమ్మ' టీమ్ మాత్రం పూర్తిగా భిన్నంగా ప్రజెంట్ చేసింది. సింపుల్ డ్రెస్ లో, చేతిలో కిరీటాన్ని పట్టుకుని ఎంతో సహజంగా నిలబడ్డ డీఎస్పీ లుక్‌లో అమాయకత్వం, నిజాయితీ స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఇదే ఈ పోస్టర్‌ను మరింత ప్రత్యేకంగా నిలబెట్టింది.డీఎస్పీ కళ్లలో కనిపించే అమాయకత్వం 'పర్షి' పాత్రను ప్రేక్షకులకు వెంటనే దగ్గర చేస్తోంది. అన్ని భాషల ప్రేక్షకులు ఈ పాత్రతో కనెక్ట్ అయ్యేలా ఉండబోతోందనే సంకేతాలు ఫస్ట్ లుక్‌లో కనిపిస్తున్నాయి. తొలి సినిమానే అయినప్పటికీ, డీఎస్పీ ఈ పాత్రలో పూర్తిగా ఒదిగిపోయిన తీరు దర్శకుడు వేణు ఎల్దండి విజన్‌కు నిదర్శనంగా నిలుస్తోంది.ఈ చిత్రంలో డీఎస్పీ కేవలం హీరోగానే కాకుండా సంగీత దర్శకుడిగానూ తనదైన ముద్ర వేయనున్నారు. ఎన్నో సంవత్సరాలుగా తన డ్రీమ్ ప్రాజెక్ట్‌గా 'ఎల్లమ్మ'ను మలిచిన వేణు, 'బలగం' తర్వాత మరోసారి ప్రేక్షకులను మనసులని తాకే కథతో అలరించేందుకు సిద్ధమవుతున్నారు.

# "సమ్మర్ హాలిడేస్" ఫ్రెండ్షిప్ డే స్పెషల్ పోస్టర్ రిలీజ్



**వృదయం సినిమా:** కథా బలమున్న చిత్రాలను ప్రేక్షకులకు అందిస్తూ సక్సెస్ ఫుల్ ప్రొడ్యూసర్ గా, డిస్ట్రిబ్యూటర్ గా పేరు తెచ్చుకున్నారు ధీరజ్ మొగిలినేని. ఆయన తన ధీరజ్ మొగిలినేని ఎంటర్ టైన్‌మెంట్స్ బ్యానర్ పై "సమ్మర్ హాలిడేస్" అనే చిల్డ్రన్ మూవీని నిర్మిస్తున్నారు. "సమ్మర్ హాలిడేస్" సినిమాను మన చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసే ఒక అందమైన కథతో దర్శకుడు శ్రీకర్ రూపొందిస్తున్నారు. ఈ చిత్రంలో మాస్టర్ రోహన్, మాస్టర్ అరుణ్, బేబి ఖుషి కీలక పాత్రల్లో నటిస్తున్నారు. త్వరలోనే "సమ్మర్ హాలిడేస్" సినిమా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ రోజు స్నేహితుల దినోత్సవం సందర్భంగా ప్రతి స్నేహితుడికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ "సమ్మర్ హాలిడేస్" సినిమా నుంచి మేకర్స్ స్పెషల్ పోస్టర్ రిలీజ్ చేశారు. ఈ పోస్టర్ లో కీ రోల్స్ చేస్తున్న రోహన్ రాయ్, అరుణ్ ఊరి కాలువలో సరదాగా ఆడుకుంటున్న స్టిల్ ఆకట్టుకుంటోంది. వీళ్లిద్దరి పాత్రలు ప్రతి ప్రేక్షకుడు తన ప్రాణ మిత్రుడిని గుర్తుచేసుకునేలా ఉండబోతున్నాయి.

# "చెన్నై లవ్ స్టోరీ" రూ.50 కోట్ల బ్లాక్ బస్టర్ సెలబ్రేషన్స్ ఈవెంట్



**వృదయం సినిమా:** హీరో కిరణ్ అబ్బవరం, శ్రీ గౌరి ప్రియ జంటగా నటించిన "చెన్నై లవ్ స్టోరీ" సినిమా అన్ని వర్గాల ప్రేక్షకుల ఆదరణతో బాక్సాఫీస్ వద్ద 50 కోట్ల రూపాయల భారీ వసూళ్లు సాధించింది. హార్ట్ టచింగ్ ఎమోషనల్ లవ్ స్టోరీగా ఈ సినిమాకు ప్రతి ఒక్కరి ప్రశంసలు దక్కుతున్నాయి. టాలీవుడ్ లో మరోసారి ప్రేమ కథా చిత్రాల స్టామినా తెలియజేసింది "చెన్నై లవ్ స్టోరీ". ఈ సక్సెస్ నేపథ్యంలో 50 కోట్ల రూపాయల బ్లాక్ బస్టర్ సెలబ్రేషన్స్ ఈవెంట్‌ను హైదరాబాద్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కో ప్రొడ్యూసర్ ధీరజ్ మొగిలినేని మాట్లాడుతూ – మా "చెన్నై లవ్ స్టోరీ" సినిమాకు ఇంత ఘన విజయాన్ని అందించిన తెలుగు ప్రేక్షకులకు థ్యాంక్స్. మీరు థియేటర్స్ కు వెళ్లి టికెట్స్ కొని సినిమా చూడబట్టే ఈ విజయం సాధ్యమైంది. ఇలాంటి మంచి చిత్రాలను ఆదరించడం ద్వారా ఇంకా మరికొన్ని మంచి సినిమాలు వచ్చే అవకాశాన్ని కల్పించారు. మేము ముందు నుంచీ చెబుతున్నట్లే కిరణ్ అబ్బవరం గారు ఈ సినిమాకు అన్నీ తానై ముందుండి నడిపించారు. ఆయన నిజంగా బంగారం. కిరణ్ గారితో రాయలసీమ బ్యాక్ డ్రాప్ లో సినిమా నిర్మించాలని ఉంది. గౌరి ప్రియ నివి పాత్రలో జీవించింది. కలర్ ఫోటో, బేబి, చెన్నై లవ్ స్టోరీ వంటి హార్ట్ టచింగ్ ఎమోషనల్ ప్రేమకథల్ని సాయి రాజేష్ గారు మాత్రమే రాయగలరు. సినిమా నిర్మించడమే కాదు దాన్ని ఎలా ప్రేక్షకుల్లోకి తీసుకెళ్లాలో ఎస్ కేన్ కు బాగా తెలుసు. డైరెక్టర్ రవి నంబూరి రెండేళ్లు ఈ సినిమా కోసం ప్రాణం పెట్టారు. మా "చెన్నై లవ్ స్టోరీ" కి విజయాన్ని అందించిన ప్రేక్షకులకు మరోసారి థ్యాంక్స్ చెబుతున్నాం. అన్నారు.డైరెక్టర్ రవి నంబూరి మాట్లాడుతూ – ప్రతి సినిమాకు అన్ని క్రాఫ్టుల నుంచి ఎంతో కొంత నేర్చుకుంటాం. ఈ సారి మాత్రం మా ప్రొడ్యూసర్స్ నుంచి చాలా నేర్చుకున్నాను. ఒక సినిమాను ఇంతలా ప్రమోట్ చేయడం ఇటీవల కాలంలో మా సినిమాకే జరిగింది. నా తొలి చిత్రానికి ఇంత మంచి ప్రచారం కల్పించిన మా ప్రొడ్యూసర్స్ కు థ్యాంక్స్ చెబుతున్నా.

# #KJQ (కింగ్ - జాకీ - క్వీన్) నుంచి సాంగ్

**వృదయం సినిమా:** సక్సెస్ ఫుల్ నిర్మాత సుధాకర్ చెరుకూరి SLV సినిమాస్ బ్యానర్ పై నిర్మించిన పీరియడ్ క్రైమ్ డ్రామా #KJQ (కింగ్ – జాకీ – క్వీన్). 1990ల నాటి నేపథ్యంలో సాగే ఈ చిత్రంలో 'దసరా', 'ది గర్ల్‌ఫ్రెండ్' చిత్రాలతో గుర్తింపు పొందిన దీక్షిత్ శెట్టి హీరోగా నటిస్తున్నారు. వీరితో పాటు నూతన నటుడు శశి ఓదెల, యుక్తి తరేజా కీలక పాత్రల్లో నటిస్తున్నారు. గత ఏడాది కన్నుమూసిన దర్శకుడు KKకి ఇది చివరి చిత్రం. ఆయన క్రియేటివిటీ, సినిమా పట్ల ఆయనకున్న అంకితభావానికి ఇది ఒక నివాళిగా నిలుస్తుంది. ఇప్పటికే విడుదలైన థియేట్రికల్ ట్రైలర్ సినిమాపై అంచనాలు పెంచింది. తాజాగా మేకర్స్ నువ్వే తోపు సాంగ్ రిలీజ్ రిలీజ్ చేశారు.



# 'డర్టీ గ్యాంగ్‌స్టర్స్' లిరికల్ వీడియో సాంగ్ రిలీజ్

**వృదయం సినిమా:** విక్రమ్ సహిదేవ్, సంధ్యా వశిష్ట, తారక్ పొన్నప్ప ప్రధాన పాత్రల్లో భవ్య శ్రీ మూవీ మేకర్స్, నక్కిన నెరేటివ్స్ బ్యానర్ల మీద కాండ్రేగుల నాయుడు, త్రినాథరావు నక్కిన నిర్మిస్తున్న రా అండ్ రస్టిక్ చిత్రం 'అనకాపల్లి'. ఈ సినిమాకి ఖగేష్ తమ్మినేని దర్శకత్వం వహిస్తున్నారు. కాండ్రేగుల కుమార్ రాజా కో ప్రొడ్యూసర్‌గా చేసిన ఈ మూవీకి కథ, స్క్రీన్ ప్లేని అందించడమే కాకుండా త్రినాథరావు నక్కిన ఓ ముఖ్య పాత్రను కూడా పోషించారు. ఆగస్ట్ 7న చిత్రాన్ని గ్రాండ్‌గా రిలీజ్ చేయబోతోన్నారు. ఇప్పటికే సినిమాకు సంబంధించిన పాటలు, టీజర్, ట్రైలర్ సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతున్నాయి. ఇక తాజాగా ఓ మాసీ సాంగ్‌ను మేకర్స్ రిలీజ్ చేశారు. ఈ పాటను రియల్ హీరో సోనూ సూద్ విడుదల చేశారు. 'డర్టీ గ్యాంగ్ స్టర్స్' అంటూ సాగే ఈ లిరికల్ వీడియోని చూస్తుంటే సినిమా ఎంత రా అండ్ రస్టిక్‌గా ఉంటుందో అర్థం అవుతోంది.



Printed, Published & Owned by Sirikonda Maria, Ashish Publications H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 4-1-47, Kothur Janda, Hanmakonda, Warangal Urban - 506001, Telangana.
Editor : Sirikonda Maria, RNI No. TELTEL/2015/65064, E-mail : voodayam2007@gmail.com, Cell : 9247698676.